| 29 | 49/2 | AWD | 4.51 | 4.51 | -- | పూనెం ఇందు ప్రియ (భర్త) వెంకట పాపారావు | మడి లక్ష్మయ్య (తండ్రి) ముత్తయ్య<br>మడి వెంకటేశ్వర్లు (తండ్రి) లక్ష్మయ్య<br>రాతి బుల్లబ్బాయి (తండ్రి) చిన్నయ్య<br>రాతి బుచ్చిరాజు (తండ్రి)చిన్నయ్య<br>వనజం లక్ష్మయ్య (తండ్రి)ముత్తయ్య<br>సున్నం లక్ష్మయ్య (తండ్రి) సూరయ్య<br>మడకం సింగరాజు (తండ్రి) చినయ్య<br>చిలకం బాపిరాజు (తండ్రి)చిన గంగరాజు<br>కొవ్వాసి చిట్టి బాబు (తండ్రి) పెంటయ్య | కొండ | కొండ | 50 | కొండ | తాడి-296<br>మామిడి-2<br>చింత -4<br>కుంకుడు-2 |
| 30 | 49/3A | AWD | 8.92 | 2.97 | -- | పూనెం రవి చంద్ర ప్రసాద్ దొర (తండ్రి) బుచ్చన్న దొర | మడి లక్ష్మయ్య (తండ్రి) ముత్తయ్య<br>మడి వెంకటేశ్వర్లు (తండ్రి) లక్ష్మయ్య<br>రాతి బుల్లబ్బాయి (తండ్రి) చిన్నయ్య<br>రాతి బుచ్చిరాజు (తండ్రి)చిన్నయ్య<br>వనజం లక్ష్మయ్య (తండ్రి)ముత్తయ్య<br>సున్నం లక్ష్మయ్య (తండ్రి) సూరయ్య<br>మడకం సింగరాజు (తండ్రి) చినయ్య<br>చిలకం బాపిరాజు (తండ్రి)చిన గంగరాజు<br>కొవ్వాసి చిట్టి బాబు (తండ్రి) పెంటయ్య | కొండ | కొండ | 50 | కొండ | |
| 31 | 49/3B | | | 5.95 | | పూనెం వెంకట పాపారావు (తండ్రి) బుచ్చన్న దొర<br>పూనెం ఇందుప్రియ | | కొండ | కొండ | 50 | కొండ | |
| 32 | 50/1B | AWW | 2.39 | 1.19 | -- | కారం సింగరమ్మ (భర్త) రామన్న దొర | సున్నం లక్ష్మయ్య | 49 | 50/2 | 50/5 | కొండ | తాడి-30 |
| 33 | 52/2 | AWW | 6.00 | 6.00 | -- | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | సున్నం లక్ష్మయ్య<br>సున్నం ఎర్రయ్య<br>మడకం సింగరాజు | 52/3 | 53 | 52/3 | 52/1 | చింత -14<br>మామిడి-6<br>తాడి-365 |
| 34 | 53/1 | AWW | 1.78 | 1.78 | -- | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | | కొండ | 47 | 54 | 52 | |
| 35 | 57/1 | రైతు పుంజ | 1.78 | 1.78 | నడిపూడి లచ్చిరెడ్డి (తండ్రి) స్వామి | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | | 56 | 57/4 | 57/2 | 25 | |
| 36 | 60/1 | రైతు పుంజ | 0.62 | 0.62 | నడిపూడి జయ్యమ్మ (భర్త) బుల్లిఅబ్బాయి | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి)బులిరెడ్డి | | 58 | 60/4 | 60/2 | 59 | తాడి-137<br>సీతాఫలం-77<br>కుంకుడు-12<br>మామిడి-6<br>జీడిమామిడి-9<br>టేకు-3,<br>వెదురు-2<br>గానుగ-1 |
| 37 | 60/2A | రైతు పుంజ | 0.57 | 0.30 | నడిపూడి లింగారెడ్డి (తండ్రి) పరిమిరెడ్డి | నడిపూడి లక్షమ్మ (భర్త) లింగారెడ్డి | | 58 | 60/4 | 60/3 | 60/1 | తాడి-40 |
| 38 | 60/3A | రైతు పుంజ | 1.11 | 0.57 | నడిపూడి పాపారావు (తండ్రి) పెద గంగిరెడ్డి<br>నడిపూడి వీరమ్మ (భర్త)చిన్నా రెడ్డి | నడిపూడి పెద్ద అబ్బాయిరెడ్డి (తండ్రి)పాపారావు | | 58 | 60/4 | 60/4 | 60/2 | తాడి-98<br>(చిన్నవి & పెద్ద చెట్లు)<br>చింత -1<br>కుంకుడు-3 |
| 39 | 60/3B | | | 0.54 | | కిచ్చెల వెంకయ్యమ్మ (భర్త ) రామిరెడ్డి | | 58 | 60/4 | 60/4 | 60/2 | తాడి-92<br>(చిన్నవి & పెద్ద చెట్లు)<br>కుంకుడు-3 |
| | మొత్తం: | | 77.54 | 62.58 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

Ref: D1/225/2022, date: 14-02-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

## ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125 సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.92.45 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం, అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవిపటం మండలం, **కొండమొదలు(బిట్-1)** గ్రామం నకు సంబంధించిన భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.92.45 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

**జిల్లా: అల్లూరి సీతారామరాజు** | **మండలం: దేవీపట్నం** | **గ్రామం : కొండమొదలు(బిట్-1)**

| క్రమ సంఖ్య | సర్వే నెం. స.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | | | సరిహద్దులు | | | | చెట్లు / కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | య.సెంట్లు | య.సెంట్లు | ఎ-రిజిష్టర్ ప్రకారం | వెబ్ అడంగల్ ప్రకారం | సంబంధిత ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 1/2 | రైతు పుంజ | 1.09 | 1.09 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | వెల్ల చిన్నమ్మి (భర్త) కన్నం రెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | 4 | కొండ | 2 | కొండ | తాడి-5 |
| 2 | 1/3 | రైతు పుంజ | 2.75 | 2.75 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | నడిపూడి దేవమ్మ (భర్త) లచ్చిరెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వించల విజయ (భర్త)కామిరెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | 4 | కొండ | 2 | కొండ | |
| 3 | 2/8 | రైతు పుంజ | 3.25 | 3.25 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ రామలక్ష్మి | కొండ | 3/2 | 4 | 2 | |
| 4 | 3/1 | రైతు పుంజ | 4.20 | 4.20 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | నడిపూడి దేవమ్మ (భర్త) లచ్చిరెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయిరెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | కొండ | 3/2 | 4 | 2 | మామిడి-1<br>కుంకుడు-1<br>తాడి-95 |
| 5 | 5/2 | రైతు పుంజ | 5.38 | 5.38 | బిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి | బిజవాడ రామారావు | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>వించిలచెల్లాయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కొట్నేటి కాంతమ్మ (భర్త)చంద్రారెడ్డి<br>ఇళ్లా గణపతి రెడ్డి (తండ్రి) మల్లిరెడ్డి<br>వించల విజయ (భర్త) కామిరెడ్డి<br>కొట్నేటి భూపతి రెడ్డి (భర్త) రామిరెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | 5/1 | గోదావరి నది | 6 | 4 | |
| 6 | 8/1 | రైతు పుంజ | 14.82 | 14.82 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కొండ్ల రామదాసు రెడ్డి (తండ్రి) దేవిరెడ్డి<br>కనటాల బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) స్వామిరెడ్డి<br>వెల్ల కాంతమ్మ (భర్త) సాంబశివరెడ్డి<br>కొట్నేటి సూర్య రెడ్డి (తండ్రి) గంగిరెడ్డి<br>ముర్ల సావిత్రి (భర్త) వెంకటరెడ్డి<br>కొట్నేటి వెంకట లక్ష్మి (భర్త) ఎర్రపు రెడ్డి<br>కనటాల శ్రీరాములు రెడ్డి (తండ్రి) స్వామి రెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వెల్ల చిన్నమ్మి (భర్త) కన్నం రెడ్డి<br>వెల్ల చంటి రెడ్డి (తండ్రి) మంగిరెడ్డి<br>కొట్నేటి రమణ రెడ్డి (తండ్రి) సూర్యారావు రెడ్డి<br>ములుగులరామిరెడ్డి (తండ్రి) మంగిరెడ్డి<br>వించల దుర్గారెడ్డి (తండ్రి)రామిరెడ్డి<br>కొట్నేటి సుబ్బారెడ్డి (తండ్రి)సూర్యారావు<br>కడటాల చిరంజీవి రెడ్డి (తండ్రి)బుల్లబ్బాయి రెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | 5 | 7 | 11 | 4 | మామిడి-3<br>చింత-15<br>తాడి(పెద్దవి)-40<br>తాడి-(చిన్నవి)-28 |
| 7 | 9/3 | రైతు సంజ | 13.64 | 13.64 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ<br>లంకా వెంకటేశ్వర రావు<br>గుడిపూ లక్ష్మి | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కొట్నేటి భూపతి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>కొట్నేటి లచిరెడ్డి (తండ్రి) కన్నం రెడ్డి<br>కనటాల బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) స్వామిరెడ్డి<br>వెల్ల కాంతమ్మ (భర్త) సాంబశివరెడ్డి<br>కనటాల శ్రీరాములు రెడ్డి (తండ్రి) స్వామి రెడ్డి<br>కనటాల శాంభశివారెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి<br>ఇళ్లా నాగమణి (భర్త) రామిరెడ్డి<br>కొట్నేటి కాంతమ్మ (భర్త) చంద్ర రెడ్డి<br>బాడిశ చిన బాపయ్య (తండ్రి) నాగులు<br>మడెం సుబ్బయ్య (తండ్రి) కన్నయ్య<br>మడి పెంటయ్య (తండ్రి) కన్నయ్య<br>మడెం బుచ్చిరాజు (తండ్రి) పెంటయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినోదిని (భర్త) సత్యనారాయణ | కొండ | 4 | 10 | 9/2 | |
| 8 | 10/1 | AWD | 5.83 | 5.83 | -- | పైడా రాజన్న దొర (తండ్రి) శిరమయ్య | | కొండ | 10/3 | కొండ | కొండ | |
| 9 | 14 | రైతు పుంజ | 10.00 | 10.00 | వలవల నారాయణ రావు (తండ్రి) రామస్వామి | వలవల వెంకటేశ్వర రావు (తండ్రి) నారాయణ రావు | బాడిశ లక్ష్మయ్య (తండ్రి) సింగయ్య<br>చిలకం ఎర్రయ్య (తండ్రి) గంగరాజు<br>మడకం సింగరాజు (తండ్రి) చిన్నయ్య<br>కొవ్వాసి శిరమయ్య (తండ్రి) పండయ్య<br>సున్నం పండుదొర (తండ్రి) బుచ్చిరాజు<br>సున్నం బుచ్చి రాజు (తండ్రి)సూర్యారావు<br>రామ దుర్గారావు (తండ్రి) కన్నయ్య<br>సోయం పోశమ్మ (భర్త) బొండు దొర<br>కొవ్వాసి రాంబాబు (తండ్రి) కన్నయ్య<br>నూప లక్ష్మి (భర్త) ముత్యాలు<br>చిలకం దుర్గ (భర్త) పోసిబాబు | 35 | 13 | 34, 33 | 13 | చింత-4<br>తాడి-1<br>కుంకుడు -1 |
| 10 | 17/1 | రైతు పుంజ | 5.26 | 5.26 | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | బిజవాడ బుల్లబ్బాయి అనే రామదాస (తండ్రి) కృష్ణయ్య | ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడి రామయ్య (తండ్రి) చిన్న కన్నయ్య<br>ముచ్చిక కన్నయ్య (తండ్రి)మల్లయ్య<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>బిజవాడ రామలక్ష్మి | 12 | 17/2 | 16, 18 | 7 | మామిడి-1<br>చింత-128 |
| 11 | 17/2 | రైతు పుంజ | 4.54 | 4.54 | బిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి | బిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి అనే రామదాసు | వించల చిన్నారెడ్డి (తండ్రి) పోతురెడ్డి<br>కనటాల శాంభశివారెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వెల్ల శ్రీనువాసరెడ్డి (తండ్రి) పోతు రెడ్డి<br>బిజవాడ రామలక్ష్మి | 17/1 | 6 | 17/3 | 6 | తాడి-25 |
| 12 | 27/1 | రైతు పుంజ | 3.84 | 3.84 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ<br>లంక వెంకటేశ్వర రావు<br>గూడిపూ లక్ష్మి | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | వంజం పోతయ్య (తండ్రి) కన్నయ్య<br>వంజం పండుదొర (తండ్రి) కన్నయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినోదిని (భర్త) సత్యనారాయణ | 29 | 21, 26 భాగం | 27/2 | 32 | తాడి-26 |
| 13 | 28/2 | రైతు సంజ | 3.39 | 3.39 | కర్రి శివయ్య పాత్రుడు (తండ్రి) రామన్న పాత్రుడు | కర్రి శివయ్య పాత్రుడు (తండ్రి) గన్నయ్య పాత్రుడు | వంజం పోతయ్య (తండ్రి) కన్నయ్య<br>ముచ్చిక కన్నయ్య (తండ్రి) మల్లయ్య<br>బాడిస కన్నయ్య (తండ్రి)చిన బాపయ్య<br>ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడెం రాజు (తండ్రి) చిన్నయ్య<br>బాడిస ముత్తయ్య (తండ్రి) నాగులు<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>మడెం శింగయ్య (తండ్రి) గంగులు | 28/1 | 27 | 27 | 31 | మామిడి-1<br>చింత-44 |
| 14 | 31/2 | రైతు సంజ | 4.01 | 4.01 | పెదిరెడ్ల వెంకటేశ్వర రావు<br>లంక వెంకటేశ్వర రావు<br>గూడిపూ లక్ష్మి | లంక వెంకటేశ్వర రావు (తండ్రి) సోమన్న పాత్రుడు | ముచ్చిక కన్నయ్య (తండ్రి)మల్లయ్య<br>బాడిస ముత్తయ్య (తండ్రి) నాగులు<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>బాడిస కన్నయ్య (తండ్రి) చిన బాపయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినోదిని (భర్త) సత్యనారాయణ | 30 | 32 | 28 | 31/1 | తాడి -35 |
| 15 | 32/1 | రైతు సంజ | 2.96 | 2.96 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడి రాజు (తండ్రి) చిన్నయ్య<br>మడెం శింగయ్య (తండ్రి) గంగులు<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినోదిని (భర్త) సత్యనారాయణ | 31 | 32/2 | 27 | 33 | తాడి -45 |
| 16 | 35/1 | AWW | 3.75 | 3.75 | -- | కొవ్వాసి చిన్నమి (భర్త) పండయ్య | కొవ్వాసి శిరమయ్య | 37 | 14 | 35/2, 36 | కొండ | -- |
| 17 | 35/3 | రైతు సంజ | 2.26 | 2.26 | లంక అమ్మాయలమ్మ (భర్త) జగన్న పాత్రుడు | లంక అమ్మాయలమ్మ (భర్త) జగ్గన్న పాత్రుడు | రామ ముత్యాలు (తండ్రి) కన్నయ్య | 36 | 35/5 | 30 | 35/2 | |
| 18 | 35/4 | రైతు సంజ | 1.48 | 1.48 | వలవల నారాయణ రావు (తండ్రి) రామస్వామి | వలవల వెంకటేశ్వర రావు (తండ్రి) నారాయణ రావు | చిలకం సింగరాజు (తండ్రి) లక్ష్మయ్య<br>నూప సూరమ్మ (భర్త) గంగులు<br>వంజం చెల్లాయమ్మ (భర్త) ముత్యాలు | 35/2 | 34 | 35/5 | 14 | -- |
| | మొత్తం | | 92.45 | 92.45 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

- సామ్ లెవన్‌సన్

## హెచ్‌సిఏ ప్రక్షాళన!

అవినీతి, అవకతవకలు, ఆశ్రితపక్షపాతం లాంటి తీవ్ర ఆరోపణలతో మునిగితేలుతున్న హైదరాబాద్ క్రికెట్ సంఘాన్ని (హెచ్‌సిఏ) ప్రక్షాళన చేసే చర్యలకు సుప్రీంకోర్టు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. రోజువారీ కార్యకలాపాలతోపాటు నిర్వహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను మాజీ సుప్రీం న్యాయమూర్తి లావునాగేశ్వర రావుకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. హెచ్‌సిఏపై చార్మినార్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ అరవిందకుమార్‌తో కూడిన ధర్మాసనం ఎన్నికలు పెండింగులో ఉన్నందున ప్రతిష్టంభన తొలగించాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. హెచ్‌సిఏలో ఏర్పడిన గందరగోళానికి తెరపడాలంటే సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎల్ నాగేశ్వరరావు ఏకసభ్య నాయకత్వం తగినదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఏకసభ్య కమిషన్‌కు అన్నివిధాల సహకరించాలని హెచ్‌సిఏను సుప్రీంకోర్టు ఆదేశించింది. హెచ్‌సిఏలోని ఇతర పరిపాలనావ్యవహారాలకు సంబంధించిన అంశాలపై తదుపరి విచారణ మార్చి రెండుకు వాయిదా వేసింది. ఇప్పుడైనా హెచ్‌సిఏలో జరుగుతున్న తతంగాలకు కొంత మేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకోఏమోకానీ కొంతకాలంగా హెచ్‌సిఏలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు శృతిమించిపోయాయి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని కొందరు పెద్దలు పెత్తనం సాగిస్తున్నారని ఆరోపణలున్నాయి. ముఖ్యంగా అంతర్గత విభేదాలు, వివాదాలతో సంఘ ప్రతిష్టకు తీవ్రనష్టం కలిగిందనే మాట కూడా వాస్తవం. అధ్యక్షుడిగా అజహరుద్దీన్ పదవీ కాలం గత యేడాది సెప్టెంబరు 26తోనే పూర్తయిందని హెచ్‌సిఏకు ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాడే ప్రకటించారు. కానీ ఎన్నికలు జరపాలా? వద్దా అని నిర్ణయించాల్సింది ఎవరు? అసలు ఈ గందరగోళ పరిస్థితికి కారణం ఏమిటి? అనే తదితర ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఎంతో ప్రతిష్టాకరంగా దక్షిణభారతదేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హెచ్‌సిఏ ఇటీవల కాలంలో అప్రతిష్టపాలైందనేది వాస్తవం. హెచ్‌సిఏలో తలెత్తిన వివాదాల పరిష్కారానికి గతంలో జస్టిస్ దీపక్‌వర్మను అంబుడ్స్‌మెన్ నైతిక నియమావళి అధికారిగా నియమించుకున్నది. ఆ నియామకాన్ని సవాల్ చేస్తూ కొన్ని క్రికెట్ క్లబ్‌లు దాఖలు చేసిన కేసులు తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో ఈ మొత్తం వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఆతర్వాత కూడా సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. వాటన్నింటిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఎన్నికలు సకాలంలో జరిపించాలని దాఖలైన దరఖాస్తులను పరిశీలించి ఈ తీర్పును వెల్లడించింది. మాజీ అధ్యక్షుడు అజహరుద్దీన్ ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాలు ఏర్పడడంతో హెచ్‌సిఏకు సంబంధించి కోర్టులో అనేక కేసులు నమోదు అయ్యాయి. గత యేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం సుప్రీంకోర్టు జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. చివరకు ఆ కమిటీ సభ్యుల్లో కూడా విభేధాలు తలెత్తాయి. ఆ సభ్యుల్లో ఒకరు పాలనాధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శలు వెల్లుబికాయి. అన్నింటికంటే మించి హెచ్‌సిఏ క్రికెట్ పాలన మీద పర్యవేక్షణ లోపించి అవినీతి తీవ్రమైందనే ఆరోపణలు క్రికెట్ అభిమానుల నుండి పెద్దఎత్తున వచ్చాయి. పర్యవేక్షణ కమిటీ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేదన్న విషయం జస్టిస్ కక్రూ నివేదికలో వెల్లడించారు. ఛైర్మన్‌గా ఉన్న తనకు ఎలాంటిసమాచారం ఇవ్వకుండానే రాష్ట్రంలోని 33 జిల్లా సంఘాలకు హెచ్‌సిఏ సభ్యత్వాన్ని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి వివాదాలు ఎన్నో హెచ్‌సిఏను చుట్టుముట్టాయి. ప్రధానంగా గత యేడాది టి-20 మ్యాచ్ సమయంలో టిక్కెట్ల అమ్మకాలపరంగా పెద్ద గందరగోళం జరిగింది. అన్ని టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే అమ్మాలనే క్రికెట్ అభిమానుల డిమాండ్లను అప్పటి కార్యవర్గం పట్టించుకోలేదు. ముందుగానే టిక్కెట్లు అయిపోయాయని బోర్డు పెట్టడంతో టిక్కెట్ల కోసంఅర్ధరాత్రి నుండే క్యూలో నిలబడిన అభిమానులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. తొక్కిసలాట కూడా జరిగింది. టిక్కెట్లు పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని తమకు ఇష్టమైనవారికి అప్పనంగా ఇచ్చారని ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. ఇది ప్రభుత్వ దృష్టికి కూడా రావడంతో అప్పటి క్రీడామంత్రి దీనిపై సీరియస్ అయ్యారు. టిక్కెట్ల అమ్మకాల్లో లోపాలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తాజాగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో పాతకమిటీ పూర్తిగా రద్దయిపోయింది. ఎన్నికలు జరిగి కొత్త కార్యవర్గం ఏర్పాటు అయ్యేవరకు అన్ని నిర్ణయాలు తీసుకొని సంతకాలు చేసే అధికారాలు జస్టిస్ నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టు ఇవ్వడంతో ప్రస్తుతం నడుస్తున్న పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లు అయింది. ప్రస్తుతం ఏకైక సభ్యుడిగా నియమితుడైన జస్టిస్ లావునాగేశ్వరరావు క్రికెట్‌కు సంబంధించిన వ్యవహారాల్లో కొంతమేరకు అనుభవం ఉన్నది. ఇటీవల జరిగిన భారత్ ఒలింపిక్ సంఘం ఎన్నికల నిర్వహణలో జస్టిస్ నాగేశ్వరరావు కీలకంగా వ్యవహరించారు. ఎలక్టోరల్ కాలేజీకి తుదిరూపం ఇచ్చి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన తనకు ఉన్న అనుభవంతో హెచ్‌సిఏను గాడిలో పెట్టగలరని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు.

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

## ప్రజావాక్కు



### పౌరసత్వాన్ని వదులుకోవడమా!

ఈదశాబ్దకాలంలో తమపౌరసత్వాన్ని వదులుకుంటున్న భారతీయులసంఖ్య గణనీయంగా పెరుగుతోందని, గతఒక్క యేడాది లోనేదాదాపు 2.25లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారంటూ విదేశాంగ మంత్రి ప్రకటన దేశంలో ఉన్నత విద్య అభ్యసించి కూడా మంచిభవిష్యత్తు వలస వెళ్తున్న వైనం స్పష్టం చేస్తోంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించి, మంచి ఉద్యోగాలుచేయాలి. మరింత మెరుగైన భవిష్యత్తు వెతుక్కోవాలి అనే భారతీయ యువత సంఖ్య పెరుగుతోంది. వర్క్‌వీసాలు, వర్క్ పర్మిట్లు అంటూ పలు కఠినతర నిబంధనలున్నా విదేశీ కొలువులు చేజిక్కించుకోవడంలో మనవాళ్లుశరవేగంగా ముందుకు దూసుకుపోతున్నారు. మహిళలు సైతం పెద్దఎత్తున విదేశీ ఉద్యోగాల్లో కొలువుదీరుతుండడం విశేషం. ఏదేశ నిర్మాణానికైనా యువతరమే కీలకం. అందునా భారతదేశంలో యువత జనాభాక్రమక్రమంగా పెరుగుతూ2028నాటికిప్రపంచ నెంబర్ వన్‌కాగలదని అంచనాలు వెలువడుతున్నాయి. కానీ మన దేశంలోయువత పరిస్థితేమిటి? అభివృద్ధిలో వారిపాత్రఏమిటి అంటే సంతృప్తికరమైన జవాబులురావు.

-సి.హెచ్. సాయిరుత్విక్, హైదరాబాద్

### పరిశోధక గ్రంథాలయం

తెలంగాణరాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో ఒకపరిశోధక గ్రంథాలయం రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ శాఖల సమాచారం నిధులు సంక్షేమ పథకాలు గురించిఉండాలి. యూనివర్సిటీ పరిశోధకులు పరిశోధన గ్రంథాలను పరిశీలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. రచయితలకు, కవులకు, కళాకారులకు సంబంధించిన అంశాలు ఉండాలి. జర్నలిస్టులకు సంబంధించిన ప్రత్యేకమైన దినపత్రికలు ఉండాలి. పరిశోధనలకు ప్రాధాన్యం కల్పించాలి. పరిశోధకులు సందర్శించడానికి తగిన సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### హింసావాదం వద్దు

ఇటీవలకాలంలో మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో పట్టపగలు హత్యలుజరుగుతున్నాయి. కారణాలుఏవైనా, కారకులు ఎవరైనా హింసావాదం తగదు. బుద్ధుడు, మహాత్మాగాంధీ అహింసయే పరమధర్మంఅన్నారు. హింసావాదం మంచిది కాదు. జాతస్యమరణం ధృవంప్రతిజీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించాలి. కానీ అదిప్రశాంతంగా వెళ్లిపోవాలి. చేతనైతే ప్రాణం పోయాలి. ప్రాణం తీయరాదు. మంచి చేయకున్నా పర్వాలేదు. చెడు చేయరాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులు

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగా నిధులుకేటాయించకపోవడం వలనఏ ఒక్క ప్రాజెక్టు పనులుపూర్తికావడం లేదు. కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందేగాని సత్వరం పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించకుండా జాప్యం చేయడం వలన ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నిర్వాసితులకు సైతం పరిహారం అందడం లేదు. ఇక గోరు చుట్టు మీద రోకలిపోటులా కేంద్రప్రభుత్వం అప్పర్ భద్రాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5,300 కోట్లరూపాయల నిధులుకేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా నిర్ణయం తీసుకోవడం బాధాకరం. అప్పర్ భద్రానిర్మాణం జరిగితే ఏపిలోతాగునీరే కాకుండా లక్షల ఎకరాలకుసాగునీరు అందకుండా ఎడారిగామారే ప్రమాదం ఉందనిప్పటికే పర్యావరణశాస్త్రవేత్తలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యాటకులకు పూర్తి భద్రత

ఏపిలో పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం పోలీసు శాఖలో విప్లవాత్మకమైన మార్పు. రాష్ట్రంలో గుర్తించిన 20 పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ఈ స్టేషన్లు ఏర్పాటుచేశారు. ఈస్టేషన్లలో నిత్యం ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. వీరిలో సగం మంది మహిళా సిబ్బంది ఉంటారు. వీరు24గంటలపాటు అందుబాటులోఉంటూ పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు. అవసరమైన సమాచారం అందచేస్తారు. ముఖ్యంగా మహిళల రక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. పర్యాటక ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో యువత ఆపదలో చిక్కుకుంటున్నారు. అలాగే కుటుంబ సభ్యులతో యాత్రా స్థలాలకు వెళ్లినప్పుడు ప్రైవేట్ వాహనాలు అధిక ధరలతో నిలువు దోపిడీ చేస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపాతన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాలడైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షోభంలో చెరకు సేద్యం!

**బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది.**

బొల్లిముంత సాంబశివరావు

చెరకు సేద్యం నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. చెరకు పంట విస్తీర్ణత తగ్గుతూ వస్తున్నది. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణంగా ఉంది. దేశంలో ఐదుకోట్ల కుటుంబాలు చక్కెర రంగంపై ఆధారపడి ఉన్నాయి. బ్రెజిల్ తర్వాత ప్రపంచంలో అత్యధికంగా పంచదార ఉత్పత్తి చేస్తున్నది భారతదేశమే. ప్రపంచ ఉత్పత్తిలో భారత్ వాటా 17 శాతంగా ఉంది. చెరకు సాగు రికవరీ, పంచదార ఉత్పత్తిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. చెరకు ఉత్పత్తిలో 80శాతం ఈ మూడు రాష్ట్రాలే కలిగి ఉన్నాయి. 2015-16లో దేశంలో 2.72 కోట్ల టన్నులున్న పంచదార 2017-18 నాటికి 3.23 కోట్లకు పెరిగి 2019-20 నాటికి 2.72 కోట్లకు తగ్గింది. ప్రారంభంలో ఎంతో అనుకూలంగా ఉన్న చెరకు సాగు నేడు తీవ్ర సంక్షోభంలో కొనసాగుతున్నది. ప్రస్తుతం దేశంలో మనుగడలో ఉన్న చక్కెర కర్మాగారాలు 500పైగా ఉన్నాయి. వీటిల్లో 2015 కర్మాగారాలకు డిస్టిలేషన్ సామర్థ్యం ఉంది. 121 చక్కెర మిల్లులు ఇథనాల్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 29 చక్కెర మిల్లులు ఉండగా 17 మిల్లులు మూతపడ్డాయి. తెలంగాణలో ఏడు మిల్లులు మాత్రమే పనిచేస్తున్నాయి. దేశంలో చక్కెర మిల్లులు ప్రధాన ఉత్పత్తి పంచదార. ముడి పంచదారను తెచ్చి ప్రాసెస్ చేసి తిరిగి పంపించడం. చెరకు గానుగ ఆడగా వచ్చే మెలాసిస్, చెరకు పిప్పి తదితరాల ద్వారా మిల్లులకు ఆదాయం వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 49వేల హెక్టార్లలో నేడు చెరకు సేద్యం జరుగుతున్నది. చెరకు సేద్యం ప్రారంభంలో రైతుకు ఉచితంగా విత్తనం, రెండుబస్తాల ఎరువులు, నాలుగువేల ఆర్థిక సహాయం ఫ్యాక్టరీ యజమానుల నుంచి లభించేది. ఇప్పుడు అటువంటి ప్రోత్సాహకం రైతుకు లభించడం లేదు. పాలకుల విధానాల ఫలితంగా విత్తనం, ఎరువుల పురుగుమందుల, డీజిల్ ధర విపరీతంగా పెరగడంతో నేడు ఉత్పత్తి ఖర్చు కౌలుతో కలిపి లక్షా 25వేలకు చేరుకున్నది. సగటు దిగుబడి ఎకరాకు 32 టన్నులు. చాలా మంది రైతులకు సగటు దిగుబడి కూడా రావడం లేదు. చెరకు మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ప్రకటించడంలేదు. చెరకు మద్దతు ధర అందుకు మినహాయింపు కాదు. రైతు అన్ని రకాల పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం చెరకు మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. చెరకు మిల్లుల యజమానుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ధర నిర్ణయిస్తున్నది. పది లేక పదిహేను రూపాయలకు మించి మద్దతు ధర ఏ సంవత్సరం పెరగడం లేదు. పంట ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి. 2022-23 సంవత్సరాన్ని మోడీ ప్రభుత్వం క్వింటాల్‌కు 290 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించి ఆ తర్వాత ప్రోత్సాహక ధరగా క్వింటా చెరకుకు 306 రూపాయలు ప్రకటించి రైతాంగానికి ఎంతో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నది. ఈ ధర రావాలంటే పంచదార రికవరీ రేటు 10.25 శాతం ఉండాలి. దీనిపై ప్రతి 0.05 ఎక్కువ రికవరీ రేటుకి రూ. 3.05 క్వింటాల్‌కు ప్రీమియం అందిస్తోంది. రికవరీలో 0.1 శాతం తగ్గుదల ఉంటే ప్రాథమిక ధరలో రూ.3.05 తగ్గుతుంది. ఈ ధరతో రైతాంగానికి పెట్టుబడి కూడా రాదు. ఆంధ్రప్రదేశ్‌లో సగటు దిగుబడి 32 టన్నుల ప్రకారం ఎకరాకు వచ్చేది 96 వేల 160 రూపాయలు మాత్రమే. సొంత భూమి రైతుకు పెట్టుబడి మాత్రమే రాగా, కౌలురైతుకు 30వేల నష్టం వస్తుంది. ఆంధ్రప్రదేశ్ క్వింటాచెరకు మద్దతు ధర 280 రూపా



యలు. వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కూడా రాష్ట్రంలో లభించడం లేదు. ఇదేనా వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతమంటే. ఈ ధర ప్రకారం రైతుకుతీవ్ర నష్టం జరుగుతుంది. నష్టపోతున్న రైతాంగం సేద్యం నుంచి క్రమంగా వైదొలుగుతున్న ఫలితంగా లక్ష హెక్టార్ల సేద్యం 60వేల హెక్టార్లకు పడిపోయింది. అనేక సమస్యల మధ్య చెరకును ఉత్పత్తి చేస్తున్న రైతాంగానికి చెరకు విక్రయం, న్యాయమైన ధర సమస్యగా ఉంది. ఈ సమస్యలే కాకుండా విక్రయించిన చెరకుకు డబ్బులు పొందడం మరొక సమస్యగా మారింది. చెరకు కొనుగోలు చేసిన 14రోజుల్లో మిల్లుల రైతుకు డబ్బులు చెల్లించాలి. అలా చెల్లించిన పక్షంలో వడ్డీతోసహా రైతుకు ఇవ్వాలి. కాని మిల్లు యజమానులు దీన్ని అమలు జరపడం లేదు. ప్రభుత్వాలు అమలయ్యే చర్యలు తీసుకోవడం లేదు. అనేక మంది మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో వారు తీవ్రమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2020-21 క్రషింగ్ సీజన్ ముగిసే నాటికి ఉత్తరప్రదేశ్‌కి చెందిన అతిపెద్ద చక్కెర మిల్లు రైతులకు 12,733.61, మహారాష్ట్రలో అతిపెద్ద చక్కెర మిల్లు 4,190.20 కోట్లు రైతులకు బకాయిలు పడ్డాయి. కర్ణాటక, పంజాబ్, హర్యానా, తెలంగాణలోకూడా వందల కోట్లు మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మిల్లులు చెల్లించాల్సిన బకాయిలు 150 కోట్లదాకా ఉన్నాయి. సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో ఉన్న రైతులకు ఎటువంటి ఆర్థిక ప్యాకేజి ప్రకటించని మోడీ ప్రభుత్వం నష్టాల పేరుతో మిల్లు యజమానులకు వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. పంచదార కేజీ ఉత్పత్తి ధర 37 ఉంటే విక్రయ ధర 31 రూపాయలుగా ఉండడం వలన నష్టపోయి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించలేకపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో బహిరంగ మార్కెట్లో కేజి 52 రూపాయలు ఇచ్చినా ఖర్చులన్నీపోనూ ఎకరా చెరకుపైన మిల్లు యజమానులకు 10వేలకుపైగా మిగులుతుంది. ఈ మిగులు కాకుండా మొలాసిస్, పిప్పి తదితర ఉప ఉత్పత్తుల ద్వారా వేలల్లో మిల్లులకు ఆదాయం వస్తున్నది. ఈ వాస్తవాన్ని గమనిస్తే మిల్లులకు నష్టమనేది వాస్తవం కాదు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి పంచదార చౌకగా లభించడంతో దిగుమతి చేసుకోవడానికి నష్టమనే కారణాలు ముందుకు తెస్తున్నారు. పంచదార ఉత్పత్తి కన్నా ఇథనాల్ ఉత్పత్తి మిల్లులకు ఎక్కువ లాభసాటిగా ఉండటంతో పంచదార ఉత్పత్తి నుంచి వైదొలగేందుకు సిద్ధమవుతున్నారు. దేశం నుంచి పంచదార ఎగుమతులు తగ్గిన ఫలితంగా నష్టపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. 2019-20లో 1965 డాలర్ల విలువగల పంచదార ఎగుమతి చేయగా, 2020-21లో 2,790 డాలర్ల, 2021-22లో 4,600 డాలర్ల విలువ గల పంచదార ఎగుమతి జరిగింది. పంచదార ఎగుమతి పెరుగుతుందే కానీ తగ్గలేదు. బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది. సోలాపూర్ జిల్లాలో హైవే ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ సమక్షంలో మంత్రి నితిన్ గడ్కరీ చెరకు సంక్షోభం మనం సృష్టించింది కాదని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వల్ల ఏర్పడిందని, బ్రెజిల్ పంచదార రేటుచౌకవలన మన చెరకు రైతుల, కర్మాగారాల సంక్షోభానికి కారణమని, చెరకు సేద్యం పంచదార ఉత్పత్తికి కాకుండా ఇథనాల్ ఉత్పత్తికోసం చేయాలని, ఇథనాల్ ఉత్పత్తి కోసం 4,400 కోట్ల పథకం ప్రకటించామని చెప్పారు. దీన్ని గమనిస్తే పంచదార కాకుండా ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నదని, పంచదారను దిగుమతి చేసుకోనున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, టన్ను చెరకుకు మద్దతు ధర ఐదువేలు ప్రకటించాలని, నాణ్యమైన విత్తనం అందించాలని పంచదార కొనుగోలు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని చెరకు రైతులు ఉద్యమించాలి. ●

# టర్కీ విపత్తుకు భారత్ భారీ సహాయం

కనుమ ఎల్లారెడ్డి

టర్కీలో మునుపెన్నడూ లేని ప్రకృతి విపత్తు సంభవించి వేలాది మంది నిరాశ్రయులయ్యారు. తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మరణాలు చెప్పశక్యం కావడం లేదు. క్షతగాత్రుల హాహాకారాలతో చూసే వారికి హృదయం ద్రవిస్తుంది. టర్కీలో కనీసం 130 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. తుర్కియేలోని మలట్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. శిథిలాలకింద ఉన్న వారి ఆచూకీ ఇంకా కనిపించడం లేదు. రెస్క్యూ టీం సభ్యులు అహర్నిశలు కష్టపడుతున్నారు. ప్రతి శిథిలం వెలికితీయాలంటే ఎంతో ప్రయాసపడుతున్నారు. అటువంటి శిథిలాల కిందనే కొన ఊపిరితో ఉన్నవాళ్లు ఉండటం గమనార్హం. శిథిలాలలో ఓ చిన్నారి కొనఊపిరితో ఉన్న చిత్రాలు చూస్తుంటే పాపం అనిపించక మానదు. ప్రస్తుతం టర్కీ పరిస్థితి చూసి దాదాపు 94 దేశాలు సహాయ కార్యక్రమంలో ఉన్నాయి. అందులో భారత్ ఒకటి. భారత్ ముందడుగు వేసి టర్కీ ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తోంది. ఓ తాత్కాలిక ఆస్పత్రి నిర్మించి క్షతగాత్రులకు సేవలు అందిస్తోంది. టర్కీలో పది ప్రావిన్సులలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయి. చలి ఒకపక్క, మంచు కురవడం ఓపక్క, విద్యుత్ లేక ఎందరో చీకటిలో మగ్గి ఉన్నారు. సహాయక చర్యలకు ఈ పరిస్థితులే ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా విమర్శలు తప్పడం లేదు. ఎర్డోగన్ ప్రభుత్వం సరైన విధంగా స్పందించడం లేదని అక్కడ ఆగ్రహం వ్యక్తమవుతోంది. భూకంపం వచ్చినప్పుడు కీలక సమయాలలో స్పందించాల్సిన అత్యవసర సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం



తోనే అనేక ప్రాణాలు పోయాయని టర్కీ వాసుల వాదన. దీనికి ఎర్డోగన్ స్పందించి సహాయక చర్యలలో భాగంగా సమయం ఆలస్యమైందని ఒప్పుకున్నారు. అయినా చాలా వేగంగా పనులు చేస్తున్నామని, ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి పౌరులకు సరైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, విశ్వంలోనే అతిపెద్ద సెర్చ్ రెస్క్యూ టర్కీలోనే ఉందని సహాయ చర్యలు వేగవంతం చేస్తాం అని ప్రకటించడం గమనార్హం. భూకంపం ద్వారా టర్కీ అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఆయా ప్రాంతాలలో చీకటి అలుముకుంది. ఆ స్థితిలో భారత్ సహాయ సహకారాలు మరువలేనివని ఎర్డోగన్ చెప్పారు. భారత్ కూడా భూకంప బాధితులకు సకాలంలో వైద్యం అందిస్తూ ఎందరినో కాపాడిన పరిస్థితి. అక్కడ ఎక్కువ సహాయ సహకారాలు అందిస్తున్న దేశం భారతే. మిగతా దేశాలు అందిస్తున్నా, భారత్ కృషి అనన్య సామాన్యం. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ శిథిలాల కింద లేవలేని పరిస్థితుల్లో రక్తమొడ్డుతున్న ఎందరికో ప్రాణంపోస్తోంది. హాహాకారాలతో కటిక చీకటిలో ఉన్న ప్రాంతాలలో భారత్ రెస్క్యూ బృందం చేస్తున్న కృషి అభినందనీయం. ఆహారపదార్థాలు కూడా భారత్ నుంచి పెద్ద ఎత్తున అందుతున్నాయి. దీనికి ఎర్డోగన్ భారత్‌ను ప్రశంసించడం గమనార్హం. ప్రకృతి విపత్తు అనేది ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఈసారి టర్కీలో వచ్చిన ఈ తీవ్ర భూకంపానికి కొన్నిబహుళ అంతస్తుల పేకమేడల్లా కూలిపోయాయి. ఆ మేడలలో వృద్ధులు ఉండొచ్చు. అనారోగ్యంతో ఉన్నవారు ఉండొచ్చు. గర్భిణీ స్త్రీలు ఉండొచ్చు. పసికందలు ఉండొచ్చు అని అనుకుంటేనే హృదయం ద్రవిస్తుంది. అందుకే భారత్ రెస్క్యూ బృందాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే శకలాలలో చిక్కుకున్న వారిని కాపాడటం మనధర్మం అని చెప్పడం మన దేశానికి గర్వకారణం. విశ్వంలో ఏ దేశమైన ప్రకృతి విపత్తులు కానీ, ఆకలి చావులలో కానీ, విపత్కర పరిస్థితులలో ఉంటే ముందుగా స్పందించేది భారతే. అందుకే భారత్‌ను రెండవ ఐక్యరాజ్యసమితి అని అంటారు. ప్రస్తుతం టర్కీకి భారత్ భారీ సహాయం అందిస్తోంది. ●

# బాల్య వివాహాల నిర్మూలనకు చదువే ఆయుధం

పసుపులేటి వెంకటేశ్వరరావు

బాల్య వివాహాలు అనే సాంఘిక దురాచారం మన సమాజంలో చాలా కాలంగా ఉంది. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కూడా ఈ జాడ్యాన్ని తొలగించడానికి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ దుర్మార్గం నేటికీ మన సమాజంలో నిరాటంకంగా కొనసాగుతోంది. దీని పూర్తి నిర్మూలన కోసం, పిల్లలను, ముఖ్యంగా బాలికలను విద్యావంతులను చేయడం, వారి నైపుణ్యాలను పెంపొందించడం ఎంతైనా అవసరం. బాల్యవివాహాల దుర్మార్గాన్ని విద్య ద్వారా మాత్రమే నిర్మూలించవచ్చు. బాల్య వివాహాల కారణంగా శారీరక, మానసిక సమస్యలు తలెత్తి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి విద్య ద్వారా మాత్రమే బాలికలను రక్షించి బాల్య వివాహాలను అడ్డుకోవచ్చు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టం కింద బాల్య వివాహాల నిర్మూలనకు 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్య అవసరం. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు 14 ఏళ్లు రాగానే బాల్య వివాహాలు చేయడంతో చదువుకోలేకపోతున్నారు. తాజాగా బాల్య వివాహాలపై అసోం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్న తర్వాత ఈ అంశం మరోసారి వెలుగులోకి వచ్చింది. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం చట్టపరమైన కార్యాచరణ చేపట్టం అభినందించాల్సిన విషయం. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ, కేంద్రపాలిత ప్రాంతంలోనూ బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయి. బాల్యవివాహాల వంటి సామాజిక దురాచారాన్ని తొలగించేందుకు విద్య అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేయడానికి దేశం మొత్తంలో 18 ఏళ్ల వరకు విద్యను ఉచితంగా, నిర్బంధంగా చేయడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చు. సామాజిక అసమానతలు, సంప్రదాయాలు, ఇంట్లో మహిళల నిర్ణయాత్మక పాత్ర లేకపోవడం కూడా ఈ దురాచారానికి కారణంగా భావించవచ్చు. మహానగరాలు మినహా చాలా చోట్ల మహిళల పాత్ర ఇంటి సంరక్షణకే పరిమితమైంది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే తాజా గణాంకాలు కూడా దీనిని ధృవీకరించాయి. దీనిప్రకారం దేశంలో 20 నుంచి24 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో 23.3 శాతం మంది బాల్య వివాహాలు చేసుకున్నవారే. అసోంలో ఈ శాతం 31.8గా ఉంది. బాల్య వివాహాల వంటి భయంకరమైన సమస్య తీవ్రతను ఈ గణాంకాలు తెలియచేస్తున్నాయి. నేటికీ మన సమాజంలో అబ్బాయిలతో పోలిస్తే ఆడపిల్లల చదువు, ఆరోగ్యంపై తక్కువ శ్రద్ధ చూపుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పిల్లలకు విద్యనందించడం ప్రాథమిక హక్కు అని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని నిర్ధారించాలి. దీనితో పాటు, అటువంటి పరిపాలనా వ్యవస్థను కూడా ఏర్పాటు కావాలి.



పిల్లల నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల సులువుగా ఉపాధి పొందవచ్చు. తద్వారా దేశంలోని శ్రామికశక్తిని కూడా పెంచడమే కాకుండా, దేశ ఆర్థికపురోగతి వేగవంతం అవుతుంది. విద్య అనేది పిల్లలను శక్తివంతం చేసేసాధనం, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి తోడ్పడుతుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో అత్యధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. తక్కువగా చదువుకోవడం, అసలు విద్యలేకపోవడం వల్ల వారు చిన్న వయసులోనే గర్భవతులై పిల్లలకు తల్లులవుతున్నారు. 18 ఏళ్ల వరకు ఉచిత నిర్బంధ విద్య అందిస్తే బాల్య వివాహాల బారి నుంచి బయటపడతారు. బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. బాల్య వివాహాల నిర్మూలన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కూడా సహాయపడుతుంది. బాల్యవివాహాల వంటి సాంఘిక దురాచారాన్ని రూపుమాపేందుకు అనేక స్థాయిల్లో కలిసికట్టుగా చర్యలు చేపట్టాలి. జాతీయ నివేదిక ప్రకారం బాల్య వివాహాల రేటు నిరక్షరాస్యులలో 30.8 శాతం, ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారిలో 21.9 శాతం, అయితే సెకండరీ విద్యను పూర్తి చేసిన వారిలో 10.2 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయి. విద్యావంతుల సంఖ్య 2.4 శాతం మాత్రమే ఉంది. గతేడాది అక్టోబర్ 16న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి 'బాల్య వివాహరహిత భారత్' ఉద్యమాన్ని ప్రారంభించారు. దేశంలోని దాదాపు 500 జిల్లాల్లో 75వేల మందికిపైగా మహిళలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల మహిళలు బాల్యవివాహాల వల్ల ఎంతగా బాధపడుతున్నారో, పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు దాని పర్యవసానాలను ఎంతగా భరించాలో చూపించారు. దేశవ్యాప్తంగా రెండు కోట్ల మందికిపైగా ప్రజలు ఈ ఉద్యమంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వం విద్యాహక్కు కింద 14ఏళ్ల వరకు పిల్లలకు ఉచితంగా విద్యను అందించింది. కానీ ఆ తర్వాత పేద కుటుంబాల పిల్లలు, ముఖ్యంగా కుమార్తెలు పైచదువులు కొనసాగించలేకపోతున్నారు. ఆడపిల్లలకు 14ఏళ్లు నిండిన తర్వాత పేద కుటుంబానికి భారంగా పరిగణిస్తున్నారు. ఫలితంగా ఆడపిల్లకు పెళ్లి అయిన తర్వాత 18ఏళ్ల వరకు బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాప్రతినిధులు సైతం ముఖ్యంగా బాలికలు, వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా చూసుకోవాలి. వారికి నాణ్యమైన విద్య అందించాలి. అలాగే పాఠశాలలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా పాఠశాలల్లో మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలి. బాలికలకు సంబంధించిన ఆరోగ్యసదుపాయాలకు సరైన ఏర్పాట్లు చేయాలి. బాల్య వివాహాల వంటి దురాచారాన్ని రూపుమాపేందుకు సామాజిక సంస్థలు కూడా ప్రభుత్వాలో కలిసి పనిచేయాలి. విద్యావంతులైన, ఆరోగ్యకరమైన బాలికలు మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగలుగుతారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. బాలికల చదువులకు అందరూ సహకరించాలి. ●

# బాల్య వివాహాల కేసుల్లో పోక్సో ఎందుకు?



## గువాహటి హైకోర్టు ప్రశ్న

**గువాహటి, ఫిబ్రవరి 15:** బాల్య వివాహాలను అరికట్టేందుకు ఇటీవల అస్సాం ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. చట్ట వ్యతిరేకంగా మైనర్లను పెళ్లాడిన వారిపై కొరడా ఝుళిపించిన ప్రభుత్వం, 3వేల మందికిపైగా అరెస్టు చేసింది. అయితే ఈ అరెస్టుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన గువాహటి హైకోర్టు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించింది. బాల్య వివాహాలు చేసుకున్న వారిపై పోక్సో చట్టం కింద అభియోగాలు మోపడాన్ని న్యాయస్తానం తప్పుబట్టింది. అస్సాం బాల్య వివాహాలు, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న వారిని బాల్య వివాహాల నిరోధక చట్టం కింద, 14 యేళ్లలోపు వారిని పెళ్లి చేసుకుంటే పోక్సో చట్టం కింద అరెస్టు చేయాలని కొద్ది రోజుల క్రితం అస్సాం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఇటీవల 3వేల మందిని అరెస్టు చేసి వారిని తాత్కాలిక జైళ్లలో నిర్బంధించింది. అయితే దీనిపై రాష్ట్రంలో ఆందోళనలు మొదలయ్యాయి. తమ కుటుంబానికి ఆధారమైన వారిని జైళ్లలో పెట్టడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బాల్య వివాహాలకు సంబంధించిన కేసుల్లో పోక్సో చట్టాన్ని అమలు చేయడం చట్టబద్ధమేనా అని నిపుణుల నుంచి ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలోనే ఈ అరెస్టుల వ్యవహారం గువాహటి హైకోర్టుకు చేరగా, దానిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ఏ చట్టం పడితే ఆ చట్టం కింద కేసులు నమోదు చేస్తారా? ఇక్క పోక్సో చట్టం కింద అభియోగాలు మోపాల్సిన అవసరమేముంది? ఈ చట్టాన్ని అమలు చేయడం వెనుక అర్థం ఏమిటీ? న్యాయమూర్తులు ఏమీ చూడరు అనుకుంటున్నారా? ఇక్కడ మేం ఎవరినీ ఊరికే నిర్దోషులుగా ప్రకటించట్లేదు. ఈ కేసుల్లో దర్యాప్తు చేయకుండా మిమ్మల్ని ఎవరూ అడ్డుకోవట్లేదు. బాల్యవివాహాల కేసుల్లో అత్యాచార ఆరోపణలు ఏమైనా ఉన్నాయా? మరి ఎందుకు పోక్సోను తీసుకొచ్చారు అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక బాల్య వివాహాలకు పాల్పడిన వారిని అరెస్టు చేసిన కేసుల్లో నిందితులకు కస్టడీ కోరడంపైనా న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవి కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరమున్న కేసులు కాదని మా అభిప్రాయం. ముందు చట్టప్రకారం దర్యాపు చేపట్టండి. ఎవరైనా నేరానికి పాల్పడ్డారని తేలితే అప్పుడు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన కస్టడీ అడగండి. అంతేగానీ ఓ వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని గందరగోలంలో పడేయకూడదు. వారికి పిల్లలు, కుటుంబం, పెద్దవాళ్ల బాధ్యత లుంటాయి. కచ్చితంగా బాల్య వివాహాలు అనేది చాలా చెత్త ఆలోచనే. అయితే ఇక్కడ ఇంతమందిని అరెస్టు చేసి జైళ్లో పెట్టడం అనే అంశంపైనే మేవ విచారిస్తున్నాం అని కోర్టు వ్యాఖ్యానించింది.

# ఐదేళ్లలో రెండులక్షల కొత్త సహకార సొసైటీలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** సహకార రంగాన్ని మరింత పటిష్టంచేయడంకోసం కేంద్ర కేబినెట్ బుధవారం దేశంలో కొత్త ప్రాథమిక వ్యవసాయ సొసైటీలతోపాటు డైయిరీ, మత్స్యశాఖ సహకార సొసైటీలను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకూ కవర్‌చేయని పంచాయితీల్లో వీటిని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలతోపాటు మత్స్యకార సహకార సొసైటీలను వచ్చే ఐదేళ్లలోనే ఏర్పాటుచేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ప్రస్తుతం సొసైటీల్లో 25 విభిన్నరకాల సేవలు అందుతున్నాయి. ఇపుడు డైరీ, మత్స్యశాఖలను కూడా సహకార సొసైటీలకు అనుసంధానంచేసారు. ప్రస్తుతం దేశంలో 63వేలకుపైగా సొసైటీలు కొనసాగుతున్నాయి. మిగిలినవి నిస్తేజంగానే ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. క్షేత్రస్థాయికి సహకార సొసైటీలను తీసుకెళ్లాలని నిర్ణయించిన కేంద్రం ఇప్పటివరకూ సొసైటీలు లేని గ్రామాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుగా వాటిలోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ప్రతిగ్రామంలోను పిఎసిఎస్‌తోపాటు డైరీ సొసైటీలు ఉంటాయి. అలాగే ప్రతి కోస్తా పంచాయితీలోను మత్స్యకార సహకార సొసైటీలు ఉండాలని కేంద్రం మార్గదర్శకాలు జారీచేయాలనినిర్ణయించింది. అలాగే గ్రామస్థాయాలో పెద్ద నీటిసంఘాలున్న ప్రాంతాల్లోను ఈ సహకారసొసైటీలు ఉండాలని నిర్ణయించింది. ప్రాథమికంగా రెండులక్షలవరకూ బహుళప్రయోజన పిఎసిఎస్‌లు ఏర్పాటుచేయాలని ఐదేళ్లలోనే ఈ లక్ష్యం పూర్తిచేయాలని నిర్ణయించినట్లు కేబినెట్‌సమావేశాల తర్వాత సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం సొసైటీలకు అవసరమైన మౌలిక వనరులన్నింటినీ సమకూర్చేందుకు నిర్ణయించింది. గత ఏడాది జూన్‌లోనే ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ వ్యవసాయ సహకారసొసైటీలను మరింతగా పటిష్టంచేయాలనినిర్ణయించింది. వాటి లావాదేవీల్లో పారదర్శకత, మరింత అంకితభావం వెల్లడించేలా నిర్ణయించింది. ఇందులోభాగంగానే ముందు అన్ని సొసైటీల్లోను కంప్యూటరీకరణపూర్తిచేయాలనినిర్ణయించింది. అలాగే ఈ సొసైటీలు మరింతగా ఇతర వాణిజ్యలావాదేవీలునిర్వహించి రైతులకు మరింతగా సేవలందించేందుకునిర్ణయించారు. ఇప్పటివరకూ 63 సొసైటీలను కంప్యూటరీకరించారు. ఇందుకోసం 2516 కోట్లరూపాయలు బడ్జెట్‌లోకేటాయింపులు జరిపితే ఈ మొత్తంలోకేంద్రం వాటా 1528 కోట్లుగా ఉంది. అంతేకాకుండా సరిహద్దు గ్రామాల్లో అభివృద్ధికిగాను కేంద్ర ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో పూర్తిస్థాయి అభివృద్ధికి 4800 కోట్లు కేటాయించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాలు ఉత్తరాది సరిహద్దుల్లో ఉన్నాయి.

## వ్యవసాయం, డైరీ, మత్స్యశాఖల్లో ఏర్పాటు

## సరిహద్దుల్లో వైబ్రంట్ విలేజెస్ పథకానికి రూ.4800 కోట్లు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

ఈ పథకం ద్వారా స్థానిక ప్రజలను వారి సొంత ప్రాంతాల్లోనే ఉండేందుకు ప్రోత్సహిస్తుంది. సరిహద్దుప్రాంతాల్లో వలసలను కట్టడిచేసి వారిగ్రామాలను అభివృద్ధిచేయడంద్వారా సరిహద్దుల్లో మరింతభద్రతను పెంచేందుకు దోహదంచేసేందుకు కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. యువత, మహిళల్లో సాధికారత, నైపుణ్యాభివృద్ధితో వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడం వంటివి ఉన్నాయి.

# అధ్యక్ష ఎన్నికలకు పోటీలో ఉన్నా

## దక్షిణకరోలినా మాజీ గవర్నర్ నిక్కీహేలి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 15:** భారత సంతతికి చెందిన నిక్కీహేలీ తాను 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. రిపబ్లికన్ నాయకురాలిగా ఉన్న నిక్కీ హేలి సౌత్‌కరోనలినా మాజీ గవర్నర్‌కూడా. ఐక్య రాజ్యసమితిలో భారత రాయభారిగా పనిచేసింది. 2024 రిపబ్లికన్ నామినేసన్‌కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు మొదటి ప్రధాన పోటీదారుగా మారింది. 2024లో వైట్‌హౌస్‌కి తన మాజీ బాస్‌ను సవాలు చేయనని ఆమె రెండేళ్లక్రితమే చెప్పింది.



రెండేళ్లక్రితం ఆమె తాను ట్రంప్‌కు పోటీకాదన్నారు. కానీ ఇపుడు ఆమె మనసు మార్చుకున్నారు. హేలీ తన తదుపరి ప్రణాళికల విడియోను విడుదల చేసింది. నిక్కీహేలీ, నేనే నిక్కీ హేలీ నేనే అధ్యక్షరేసులో ఉన్నాను అని ఆవిడియోల ఆమె పేర్కొన్నారు. భారతీయ సంతతికి చెందిన అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ జోబైడెన్‌పై వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తానని గతనెలలోనే చెప్పారు. ఇది కొత్తతరానికి సమయమని, కొత్త నాయకత్వానికి సమయమని అన్నారు. మనదేశాన్ని తిరిగి తీసుకునే సమయం అంటూ చెప్పుకొచ్చారు. అమెరికా పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు.జోబైడెన్ రెండోసారి పదవికి అర్హులు కాదని రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీహేలీ అన్నారు. నాయకత్వం వహించి ఎన్నికల్లో గెలుపొందే రిపబ్లికన్లను మళ్లీప్రభుత్వంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 2024 నవంబరు ఐదున అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. భారత్‌లోని పంజాబ్‌రాష్ట్రంతో నిక్కీ హేలికి సంబంధా లున్నాయి. పుట్టినపుడు ఆమెపేరు నిమ్రత నిక్కీ రాంధవా, ఆమె దక్షిణ కొరోలినాలోని భారతీయ పంజాబీ సిక్కు తల్లితండ్రులకు జన్మించింది. ఆమె తండ్రి అజిత్‌సింగ్ రాంధవా, తల్లి రాజ్‌కౌర్ రాంధవా. వాళ్లు అమృత్‌సర్ నుంచి అమెరికాకు వసలవచ్చారు. ఆమె తండ్రి గతంలో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోప్రొఫెసర్ తల్లి ఢిల్లీ విశ్వ విద్యాలయం నుంచి న్యాయ పట్టాపొందారు.



# దేశీయ కొనుగోళ్లకు 75శాతం

## రక్షణరంగ బడ్జెట్

## ఏరో ఇండియాలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**బెంగళూరు, ఫిబ్రవరి 15:** దేశ రక్షణరంగాన్ని మరింత బలోపేతంచేసేందుకుగాను సాయుధ దళాలను మరింతశక్తివంతంచేసేందుకు బడ్జెట్‌కేటాయింపుల్లో 75శాతం దేశీయ పరిశ్రమలనుంచే కొనుగోళ్లుచేయాలనినిర్ణయించినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. గత ఏడాది 68శాతం దేశీయ కొనుగోళ్లకు కేటాయిస్తే ఈసారి రక్షణరంగ కేటాయింపుల్లో 75శాతానికి పెంచినట్లు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే భారతీయ సంస్థలు, లేదా భారత సంస్థలతో జాయింట్ వెంచర్‌తో భారత్‌లోనే ఉన్న సంస్థలనుంచి కొనుగోళ్లుచేసేందుకు వీలు కలుగుతుందన్నారు. 75శాతం అంటే సుమారు లక్షకోట్ల రూపాయల విలువైన కొనుగోళ్లు దేశీయ సంస్థలనుంచే జరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ద్వైవార్షిక ఏవియేషన్‌ప్రదర్శన ఏరో ఇండియా సందర్భంగా బెంగళూరులో రక్షణమంత్రి పాల్గొని రక్షణరంగ వివరాలను చెప్పారు. ఈ ఏడాది రక్షణరంగ బడ్జెట్ 5.93 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాది 5.25 లోలకంటే 12.95శాతం అదనంగా కేటాయింపులు ఉన్నాయన్నారు. పింఛన్లు 1.38 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఇక వేతనాలు కూడా 1.54 లక్షలకోట్లు వ్యయం అవుతున్నదని చెప్పారు. సాయుధ దళాల ఆధునీకరణకు సంబంధించి పదివేలకోట్లుపెరిగిందని, 1.62 లక్షలకోట్లుగా ఉందని అదే గత ఏడాది 1.52 లక్షలకోట్లుమాత్రమేనని రాజ్‌నాథ్ తెలిపారు. రక్షణరంగ మూలబడ్జెట్‌లో 75శాతం భారతీయ కంపెనీలకే కేటాయించారని, త్రివిధ దళాల్లో ఈ విధానం అమలవుతుందని ఆయన అన్నారు. వీటికితోడు ఆధునీకరణ ప్రణాళిక కూడా నిరంతరం కొనసాగుతుందన్నారు. దేశీయ కొనుగోళ్లవల్ల దిగుమతులపైనే ఆధారపడటం తగ్గుతుందన్నారు. అలాగే దేశ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టంచేసినట్లవుతుందని, రక్షణరంగంలో స్వయం సమృద్ధిని సాధించగలమని చెప్పారు. ఏరో ఇండియాలో మొత్తం 266 భాగస్వామ్య ఒప్పందాలు, 201 ఒడంబడికలు జరిగాయి. 53 భారీ ప్రకటనలు కూడాజరిగాయి. తొమ్మిది ఉత్పత్తులను ప్రారంభించారు.

# న్యూజిలాండ్‌లో భారీ భూకంపం

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 15:** న్యూజిలాండ్‌లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. పరాపరౌముకు వాయువ్యంగా 50 కిలోమీటర్ల దూరంలో 76 కిలోమీటర్ల లోతులో భూపంక కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం తర్వాత 15 నిమిషాల్లోనే 31 వేల మంది తాము ఉన్న చోట్ల భూమి కంపించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 30 సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే భూకంపం కారణంగా ఏమైనా ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించిందా అనే విషయాలపై స్పష్టత లేదు.

దీనిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదని అధికారులు చెప్పారు. న్యూజిలాండ్‌లో ఇప్పటిఏక సైక్లోన్ గేబ్రిల్లే విధ్వంసం సృష్టిస్తోంది. దేశంలో పలుచోట్ల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించాయి. వివిధ ప్రమాదాల్లో నలుగురు చనిపోయారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 10,500 మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో భూకంపం రూపంలో మరో ఉపద్రవం రావడం న్యూజిలాండ్‌ను కలవరపాటుకు గురిచేస్తోంది.

# వాదనలు వినకుండానే జరిమానాలా?

## సుప్రీం సూటిప్రశ్నలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రెండో పక్షం వాదనలు వినకుండా జరిమానాలు విధించడం సహజన్యాయం మూల సూత్రానికి విరుద్ధమని సుప్రీంకోర్టు జాతీయ హరిత ట్రెబ్యునల్ వైఖరిని తప్పుబట్టింది. ఓ కేసులో తమ వాదన వినకుండానే ఎన్‌జిటి భారీ జరిమానాను విధించిందన్న పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సి.టి.రవికుమార్‌ల ధర్మాసనంపై వ్యాఖ్యలు చేసింది. ఈ ట్రెబ్యునళ్లు ఎలా పనిచేస్తున్నాయో చూడండి. కేవలం కమిటీ నివేదికల ఆధారంగా ఉత్తర్వులు జారీ చేసేస్తున్నాయికనీసం పార్టీలకు నోటీసులు కూడా ఇవ్వడంలేదు. ఇది సహజన్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధం అని పేర్కొంది. ఈ కేసులో బాధిత పక్షం తరపున కోర్టుకు వచ్చిన సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వెలిబుచ్చిన అభ్యంతరాలను ధర్మాసనం నమోదు చేసింది. ఇటువంటి పలు ఉదంతాలు సుప్రీంకోర్టు ముందుకు వస్తున్నట్లు తెలిపింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులకు పౌరులు నిబద్ధులై ఉండేలా సమగ్ర చట్టాలను లేదా నిబంధనల రూపకల్పనను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని కొన్ని రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో వాదనలు ముగించేలా చూడటానికి చాలా కష్టపడాల్సి వస్తోందని జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణ తేదీకి ఒక్కరోజు ముందు అఫిడవిట్లు దాఖలు చేస్తున్నారని ఆక్షేపించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థాన కార్యాలయం అందచేసిన వివరాలను ప్రస్తావించింది. తదుపరి విచారణను మార్చి 28వ తేదీకి వాయిదా వేసింది. సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు చెందిన సంబంధితశాఖ కార్యదర్శులు వర్చువల్ విధానంలో తదుపరి విచారణ రోజు కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు గత ఏడాడి నవంబరులో విచారణ సందర్భంగా చివరిసారిగా అవకాశం కల్పిస్తూ నాలుగు వారాల గడువిచ్చింది. ఆ వ్యవధిలోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోతే రూ.25 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అంతకు నాలుగు నెలల ముందు కూడా ఎనిమిది వారాల పాటు సమయమిచ్చింది.

# 67.99 కోట్లకుపెరిగిన ప్రపంచదేశాల వైరస్‌కేసులు

## 67.84 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న దేశాల్లో అయితే ఈ కొత్తకేసుల పెరుగుదల మరింతగా ఆందోళన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.79కోట్లమందికికరోనాసోకి వారిలో 67.84 లక్షలమంది చనిపోయారు. మరో 40,917 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6456 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.24 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.40 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.05 లక్షలమందిచనిపోయారు. మరో 7999 మందిపరిస్థితి విషమించింది.

# రాష్ట్రాలు అంగీకరిస్తే జీఎస్టీపరిధిలోకి పెట్రోలు, డీజిల్

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాష్ట్రాలు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్ గ్యాస్ ఉత్పత్తులను వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీపరిధిలోకి చేరుస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కేంద్రం జీఎస్టీపరిధిలోకి తెచ్చేందుక సిద్ధమేనని అయితే అందుకు రాష్ట్రాలు విధిగా అంగీకరించాల్సి ఉంటుందని, రాష్ట్రాలు అంగీకరించినవెంటనే పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్‌టిపరిధిలోకి తీసుకొస్తామన్నారు. బడ్జెట్‌ప్రవేశపెట్టిన తర్వాత పారిశ్రామిక సమాఖ్య పిహెచ్‌డి సిసిఐ సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక ఏకీకరణచేసేందుకు అనుగు ణంగానే పనిచేస్తోందన్నారు. గత మూడునాలుగేళ్లుగా నిరంతరం ప్రభుత్వ మూలధన వ్యయానికి ప్రాధాన్యత ఇస్తున్నా మని మేం దానిని బడ్జెట్‌లోనూ స్పష్టంగా చెప్పామని మూలధన వ్యయం పెంచడం అనేది ఈ బడ్జెట్ నిజమైన దృష్టిగా చెప్పవచ్చున్నారు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులనుప్రోత్సహించేందుకు ఆర్థికశాఖ యాంకర్ పాత్రలో ఉందన్నారు. అందుకువీలుగానే ప్రభుత్వ వ్యయం పెంచి వేగంగా కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో 1.3 లక్షలకోట్లను కేటాయించామని, విద్యుత్‌రంగంతోపాటు వివిధ రంగాల్లో సంస్కరణలు చేపట్టాలని, ఒకేదేశం ఒకే రేషన్‌కార్డు అమలుచేయాల్సి ఉందన్నారు. ఇక పెట్రోలియం డీజిల్‌లను జీస్టీపరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని నాలుగు నెలలక్రితమే పెట్రోలియం శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్‌పూరీ అన్నారు. అయితే అందుకు రాష్ట్రప్రభుత్వాలు అంగీకారం తెలపాలని లేకుంటే వీలుకాదన్నారు. రాష్ట్రాలు అందుకు అంగీకరిస్తాయని అనుకోవడంలేదన్నారు. రాష్ట్రాలు ప్రధానంగా లిక్కర్, పెట్రోలియంను ఆదాయ వనరులుగా చూస్తున్నందున వాటిని వదులుకునేందుకు సిద్ధంగా ఉండవని ఆయన అన్నారు. పెట్రోలు,డీజిల్, గ్యాస్ వంటి ఇంధనాలను వస్తుసేవలపన్నుపరిధిలోనికి తీసుకురావాలంటే రాష్ట్రాలు అంగీకరించాల్సి ఉంటుంది. ఒకవేళ రాష్ట్రప్రభుత్వాలు అందుకు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్‌ను జిఎస్టఇ పరిధిలోకి తెస్తామని గతంలో పెట్రోలియం శాఖమంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ పేర్కొనగా తాజాగా ఆర్థికమ ంత్రి నిర్మలా సీతారమన్‌సైతం ప్రకటించారు.

### అదానీ గ్రూప్‌పై సిబిఐ, ఈడీ దర్యాప్తు?

### పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** హిండెన్‌బెర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు మొదలైన కష్టాలు మరింత పెరగబోతున్నాయి. ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌పై దర్యాప్తుకు ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం విచారణకు స్వీకరించింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంటులో జెపిసి కోసం విపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అజమ్‌ఖాన్ తనయుడిపై అనర్హత వేటు

## 2008నాటి కేసులో రెండేళ్ల జైలు ఫలితం

**లక్నో, ఫిబ్రవరి 15:** సమాజ్‌వాదిపార్టీ నాయకుడు అబ్దుల్లా ఆజమ్‌ఖాన్‌పై అసెంబ్లీలో అనర్హత వేటుపడింది. ఎస్‌పి వృద్ధనేత ఆజమ్‌ఖాన్ తనయుడు అయిన అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ 15 ఏళ్ల కేసులో శిక్షపడటంతో ఆతడు ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హుడు కాదనినిర్ణయించారు. ఉత్తరప్రదేశ్‌లోని సువార్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆజమ్‌ఖాన్ తనయుడిపై వరుసగా రెండోసారి అనర్హత వేటుపడింది. ఈ సంఘటన ఇపుడు అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదిపార్టీకి కొంత చిక్కులు తెచ్చిపెడుతుందని పరిశీలకుల అంచనా. మొరాదాబాద్‌లోని కోర్టు సోమవారం అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఆతడి తండ్రి అజమ్‌ఖాన్‌కు రెండేళ్లపాటు జైలుశిక్షను విధించింది. 2008 నాటి ఈకేసులో కోర్టు తీర్పును వెలువరించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగిని విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని, ఇతర అభియోగాలపై ఈకేసు విచారణచేసారు. 2008 జనవరి 29వ తేదీ రాష్ట్ర హైవేపై నిరసన ప్రదర్శన చేస్తున్న సందర్భంగా వారిని అడ్డుకున్నందుకుగాను విధినిర్వహణలో తీవ్రంగా ప్రతిఘటించారని కోర్టులో పిటిషన్ దాఖలయింది. 2007 డిసెంబరు 31వ తేదీ రాంపూర్‌లో సిఆర్‌పిఎఫ్‌స్థావరంపై దాడిజరిగిందన్న ఫిర్యాదులపై తనిఖీలుచేపడుతున్న పోలీసులను తండ్రి తనయులిద్దరూ అడ్డుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లు అంతకుమించి జైలుశిక్ష పడి ఉంటే ఈ శిక్షపడిన తేదీనుంచి ఆతడిపై అనర్హతవేటు పడుతుంది. లేదా జైలుశిక్ష తర్వాత మరో ఆరేళ్లపాటు పోటీచేసేందుకు చట్టం అనుమతించదు. ఇపుడు 15ఏళ్లనాటి ఈకేసులో రెండేళ్ల జైలుశిక్షపడినందున అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా అనర్హుడని, ఈనెల 13వ తేదీనుంచి ఈ స్థానం ఖాళీగానే ఉన్నట్లు పరిగణిస్తామని తెలిపారు. 2020లో కూడా ఒకపర్యాయంఅలహాబాద్‌హైకోర్టు ఆతడి ఎన్నికను పక్కనపెట్టింది. 2019 డిసెంబరు 16నుంచి ఆతడిపై అనర్హతవేటు ఉన్నట్లు తేలింది. నామినేషన్‌పత్రాలు దాఖలుచేసేనాటికి ఆతడికి 25 ఏళ్ల వయసులేదని అందువల్ల ఆతడు ఎన్నికల్లో పోటీని అనర్హుడని తేల్చింది.



సువార్‌నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా ఆతడు నామినేషన్‌పత్రాలు దాఖలుచేసాడు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో అదేనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆతడు ఇపుడు మరోసారి అనర్హత వేటు పొందాడు. గత ఏడాది అజామ్‌ఖాన్ రామ్‌పూర్‌సదర్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. కోర్టు ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష విధించడంతో అనర్హత వేటుపడింది.

# కోహినూర్ వజ్రంపై బ్రిటన్ రాజవంశం కీలక నిర్ణయం

**లండన్, ఫిబ్రవరి 15:** బ్రిటన్ యువరాజుగా చార్లెస్ 3 పట్టాభిషేకం మరో మూడు నెలల్లో జరగబోతోంది. ఈ నేపథ్యంలో బ్రిటిష్ రాజవంశం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. పట్టాభిషేకంలో కోహినూర్ వజ్రాన్ని ధరించకూడదని నిర్ణయించింది. ఈ కిరీటానికి బదులు క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు. పట్టాభిషేకం సమయంలో రాణి కెమిల్లా కిరీటధారణ కార్యక్రమంలో ఈ వజ్రాన్ని ధరించాలని తొలుత భావించినా చివరకు ఆ ఆలోచనను పక్కనపెట్టారు. క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు.



ఈ కిరీటంలో క్వీన్ ఎలిజబెత్ 2కి చెందిన నగలను పొదగనున్నారు. ఇక క్వీన్ ఎలిజబెత్ 2 కిరీటంలో కోహినూర్ వజ్రం ఉండేది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు ఆమె మరనించే దాకా ఆమె కిరీటంలో వజ్రం ఉంది. కోహినూర్ వజ్రం మన దేశానికి చెంది నది అనే విషయం అందరికీ తెలి సిందే. నేపథ్యంలోనే భారత్‌తో దౌత్యపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కోహినూర్‌ను ధరించకూడదని రాణి కెమిల్లా నిర్ణయించినట్లు సమాచారం.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/133/2020 30-01-2023
Canara Bank, Chettivanipalem Branch, Autonagar, Gajuwaka, Visakhapatnam
Versus
M/s. VSNR Parking Tiles & others
To
(CD-1) M/s. VSNR Parking Tiles, Rep. by its Prop: Sri N.Srinivasa Rao, D.No.2-23, Quari Colony, VJ Palem, Anakapalli, Visakhapatnam Dist.
(CD-2) Sri N. Srinivasa Rao, S/o N. Pydithalli, D.No.2-23, Quari Colony, VJ Palem, Anakapalli, Visakhapatnam District.
(CD-3) Smt. P. Aruna Kumari, W/o P. Murali, Arabupalem Village, Munagapaka Mandal, Visakhapatnam.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/765/2017 an amount of Rs.44,56,100.50 ps.(Rupees Forty Four Lakhs Fifty Six Thousand One Hundred and Paisa Fifty Only) along with pendentellite and future interest @ 11.15% p.a. with monthly rests from 11/08/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 15/03/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
Given under my hand and the seal of the Tribunal on this date: 30/01/2023
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచి చిరునామా: సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక ఆలయం రోడ్డు, అలెన్‌సోలీ షోరూం పైన, విశాఖపట్నం- 530003.
తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
మా యొక్క విశాఖపట్నం బ్రాంచి కార్యాలయం సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక ఆలయం రోడ్డు, అలెన్‌సోలీ షోరూం పైన, విశాఖపట్నం- 530003. ద్వారా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇటుపై చట్టంగా రిఫరు చేయబడును) యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. అసలు, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీరు విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసులను స్వీకరించేందుకు నిరాకరించినారు. మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతో పాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNB HFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతో పాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా తగు విధమైన చర్యలు తీసుకొనబడును.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క విభాగం 13 ఉప విభాగం (8) నిర్దేశితాల ప్రకారం మీరు గమనించవలసినది ఏమనగా, ఇట్టి ప్రకటన ప్రచురణ తేదీ నాటికి PNB HFLకి బకాయిపడ్డ మొత్తాన్ని అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటుగా వాపసు/చెల్లించవచ్చును. లేనిచో తనఖా పెట్టబడిన ఆస్తులను బహిరంగ వేలం, కొటేషన్ల ఆహ్వానము, ప్రజానీకం నుండి టెండరు లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా విక్రయించబడును. తదుపరి గమనించవలసినది ఏమనగా, ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా PNB HFL ద్వారా వెచ్చించబడిన ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో కూడిన పూర్తి మొత్తాన్ని తనఖా పెట్టబడిన ఆస్తులను బహిరంగ వేలము, కొటేషన్ల ఆహ్వానము, ప్రజానీకం నుండి టెండర్లు లేదా ప్రైవేటు ఒప్పందానికి మునుపు చెల్లించని పక్షంలో సదరు ఆస్తులను తిరిగి పొందలేరు మరియు తదుపరి మీరు తెలుపబడిన చట్టము యొక్క 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖా ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఏదేని ఇతర రూపంలో బదలాయింపు నుండి నిషేధింపబడతారు.

| క్ర. సం | రుణ అకౌంట్ నంబరు | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు పేరు /చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేదీ నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/VSKP/1217/465956 B.O.: విశాఖపట్నం | Mr./Ms. ప్రదీప్‌కుమార్ శర్మ, 9 13 45/3/9 B స్వింగ్ 2వ అంతస్తు, ప్యాంటలూన్ బిల్డింగ్, వినయ్‌కుమార్ ట్రేడ్ సెంటర్, VIP రోడ్, వార్డు నం.16, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530003, ఇండియా. 18, బృందావన్ కాలనీ, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 531173, ఇండియా. Mr./Ms. పూనమ్ శర్మ, 18, బృందావన్ కాలనీ, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531173. | N.A. | 10, ఓపెన్‌ప్లాట్, పేరం, ఆదిత్యలహరి బ్లాక్-సి, సర్వే నం. 57P, 58P, 59P, 60P, 63P, L.P.No.97 2017 బుద్ధివలస గ్రామము, పద్మనాభం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530035. | 11-10-2022 | రూ. 6,83,873.08 (రూపాయలు ఆరు లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల డెబ్బది మూడు పైసలు ఎనిమిది మాత్రమే) |
| 2. | HOU/VSKP/1117/457131 B.O.: విశాఖపట్నం | Mr./Ms. రబ్బి అనిల్ కుమార్, 5A రిథమ్ II, సన్‌రైజ్ సింఫనీ, యాక్షన్ ఏరియా 2B, జో అర్బన్ విలేజ్, న్యూటౌన్ కోల్‌కతా, వెస్ట్ బెంగాల్- 700156, 0, డోర్ నెం. 49 46 12, పూలవారి వీధి, జగ్గారావ్ బ్రిడ్జి, అక్కయపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530016, DN 24, నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్, మ్యాట్రిక్స్ టవర్, 5వ అంతస్తు, సెక్టార్V, సాల్ట్ లేక్, కోల్‌కతా, వెస్ట్ బెంగాల్- 700091, Mr./Ms. రబ్బి గౌరీ ఈశ్వరి, 0, D.నెం. 49 46 12, పూలవారి వీధి, జగ్గారావ్ బ్రిడ్జి, అక్కయపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530016. | N.A. | GF-2, గ్రౌండ్‌ఫ్లోర్, SS VL హోమ్స్, ఫ్లాట్ నం.69, సర్వే నం.25P, 27P, 28, L.P.No.9 87, బక్కనపాలెం, మధురవాడ, GVMC, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 518533. | 10-02-2022 | రూ. 27,04,526.42 (రూపాయలు ఇరవై ఏడు లక్షల నాలుగు వేల ఐదు వందల ఇరవై ఆరు పైసలు నలభై రెండు మాత్రమే) |

ప్రదేశము: విశాఖపట్నం,తేదీ: 15.02.2023
అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

పీఎం పాలెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల గజపతినగరం, విజయనగరం జిల్లాలో చదువుతున్న విద్యార్థులు కొంత మంది మధ్యాహ్న భోజన సమస్య వలన కళాశాలకు హాజరుకాకపోవడం లేదా మధ్యాహ్నం గైర్హాజరు అవడం వంటి పరిస్థితుల దృష్ట్యా ఇదే కళాశాలలో సిఇటి వొకేషనల్ కోర్సులో జూనియర్ లెక్చరర్గా పని చేస్తూ స్ఫూర్తి ట్రస్ట్కు సీఈఓగా ఉన్న ఎస్.సన్యాసిరావు వారి ట్రస్ట్ తరపున సుమారు 90 మంది ఇంటర్ స్టూడెంట్స్కు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. విజయకుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్.వి.సన్యాసిరావు మాట్లాడుతూ మార్చి 15 నుండి ప్రారంభం అయ్యే పబ్లిక్ పరీక్షల వరకూ ప్రతి రోజూ 100 మంది స్టూడెంట్స్కు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయబోతున్నట్టు తెలియచేశారు. అంతేకాకుండా, వచ్చే విద్యా సంవత్సరంలో ఈ కళాశాలలో జాయిన్ అయ్యే స్టూడెంట్స్కి మధ్యాహ్న భోజన ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియచేశారు. గజపతినగరం పరిసర ప్రాంత 10వ తరగతి చదువుతున్న స్టూడెంట్స్ అందరూ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యి మంచి విద్యతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన సదుపాయాన్ని వినియోగించికోవలసిందిగా కోరారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన స్ఫూర్తి ట్రస్ట్ విజయనగరం వారికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ ఈ సదుపాయం వలన స్టూడెంట్స్ హాజరుశాతం పెరుగుతుందని అశాభావం వ్యక్తం చేస్తూ 10వ తరగతి చదువుతున్న స్టూడెంట్స్ అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యి మంచి విద్యతో పాటు ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

## నేడు రాయపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు రహదారిపైన అడ్డంగా ఉన్న లైన్లను తొలగించడం, నిర్వహణ పనులు గురువారం నిర్వహించబడతాయని భీమిలి ఏ.ఇ. యు.సకరయ్య తెలిపారు. గురువారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రాయపాలెం, రేఖవానిపాలెం, మహాలక్ష్మి పురం, ఏళ్ళంపెట, బ్యాంక్ కాలనీ, రాజలింగంపేట, దక్కట్టిపాలెం, చినబజార్, మూల కుద్దు, మరడపాలెం, కిటిన్పేట, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## యూజి డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు పెంపుకు చర్యలు

పాడేరు, ఫిబ్రవరి15,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాలలో వివిధ యూజి.డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు పెంచడానికి పాడేరులో వున్న వివిధ జూనియర్ కళాశాలలలో ఒరిఎంటేషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా డిగ్రీ కళాశాలలో వున్న వివిధ కోర్సులు, కళాశాలలో వున్న సదుపాయాలు, నైపుణ్యాభ్వృద్ధి కోర్సులు, జవహర్ నాలెడ్జ్ సెంటర్, లైబ్రరీ, కంప్యూటర్ లాబ్, వివిధ సైన్స్ లాబ్లు, క్రీడా స్థలము, జిమ్, డిగ్రీ కళాశాలల విశిష్ఠత గురించి వివరించారు. ఏపీఎస్హెచ్ఈ వారి ఆదేశాల మేరకు బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ద్వారా విద్య కోఆర్డినేటర్ పి. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉన్నత విద్యపై క్విజ్ నిర్వహించారు వైస్ ప్రిన్సిపల్ టి.ఎన్.రసూల్, ఐక్యూఎసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జి.గౌర్ శంకర్రావు, సిహెచ్ అచ్యుతరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్లు కె.రమా దేవి, సీతాపతి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాడేరు కెజిబివి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర స్థాయి అధికార బృందం



పాడేరు, ఫిబ్రవరి15,ప్రభాతవార్త

లెర్నింగ్ ఇంప్రూమెంట్ అమలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి అధికార పరిశీలక బృందం పాడేరు కెజిబివి పాఠశాలను బుధవారం సందర్శించింది. ఈ బృందంలో ఎస్ఆర్హెచ్ ఎ.ప్రవీణ్కుమార్, సిహెచ్ఎన్.దొర, యూనిసెఫ్ కాంసాల్టెంట్ టి.స్వాతిదేవ్ పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల స్థాయి, తరగతుల వారి విద్యార్థుల సామర్థ్యం, వారు చేస్తున్న అకడామిక్ కృత్యాలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనా మెళకువలు లెర్నింగ్ ఇంప్రూమెంట్ పరిశీలకుల రాష్ట్ర స్థాయి బృందం పరిశీలించారు. అంతగా ముందు ఈ బృందం వంటలమామిడీ ఎంపీయూపీ ఎస్ పాఠశాల, మలకపోలం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, మినుములురు జి.యూపీఎస్ పాఠశాల, పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాడేరు కెజిబివి స్పెషల్ ఆఫీ సర్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యాలు కల్పించడమే ప్రధమ కర్తవ్యం

**సెక్రటేరియట్ సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు -అవినీతికితావులేకుండా పన్నుల వసూళ్ళు -సచివాలయం సిబ్బందికి ముఖ హాజరుతప్పని సరి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

పాడేరు, జనవరి 15 ప్రభాతవార్త

గిరిజన గ్రామాల్లో మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పించడమే అధికారుల ప్రథమ కర్తవ్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. గ్రామీణ నీటి సంఘా విభాగం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా పంచాయితీ అధికారులు, 11 మండలాల ఎంపిడిఓలో కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుకూ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో మారుమూల చేసిన పనులను నిర్దిష్టమైన తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీటి పథకాల పూర్తి డేటా ఎంపిడిఓల దగ్గర, ఎంపిడిఓలు జెకెవం పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించాలని సూచించారు. నమోదు చేయాలని ఆదేశించారు. అవినీతికితావు లేకుండా పన్నులు వసూళ్లు చేశారు. పక్కా భవనాల యజమానుల నుండి నీటి పన్ను, ఇంటి పన్ను వసూళ్లపై కార్యదర్శులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు రూ.11 లక్షల పన్ను చెల్లించాలని అధికారులు జిల్లాగా నోటీసు జారీ చేసి పంచాయితీ చట్టం ప్రకారం పన్నులు వసూళ్లు పంచాయితీ కార్యదర్శులు కొంతమంది ముఖ హాజరు వేస్తున్నారని, కొంత మంది ముఖ హాజరు నమోదు చేయడం లేదని అటువంటి వారి జీతాలు నిలుపుదల చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. గ్రామ సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన గ్రామాలు, పంచాయితీలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇంటర్ నెట్ సదుపాయం కల్పించాలని నిర్దేశించిన నమూనాలో నివేదించాలని ఎంపిడీఓలకు ఒక ప్రొఫార్మాను అందజేశారు. మహిళా పోలీసులు, సెక్రటేరియట్లకు రావాలని, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలన్నారు. పౌష్టికాహారం లోపంతో బాధపడే చిన్నారులను పోషకాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహించాలని ఎంపిడి ఓలకు సూచించారు. సామాజిక పింఛన్ల సమస్యలను పిఓ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ తాగునీటి పనుల పనులు చేయాలన్నారు. తాగునీటి బోర్లు, కుళాయిలు, ట్యాంకర్ల పరిసరాలు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి నాణ్యతలు పరీక్షలు చేయించాలన్నారు. గ్రామ సచివాలయాలను తనిఖీ చేయాలని చెప్పారు. స్పెషల్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇఈ కొండలరావు, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ ఎంపిడిఓలు, ఎపి ఇఐడిసిఐల్ ఇఇ ఎవి ఎస్.అప్పారావు, డిఇలు 9, గామీణ నీటి సరఫరా విభాగం డి.ఇఇలు, ఎఇలు ఉన్నారు.

## చికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న విద్యార్థులకు పెన్షన్ మంజూరు చేయాలి

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో చికిల్ సెల్ ఎనిమియా (రక్త హీనత)తో బాధపడుతూ చదువుతున్న విద్యార్థులకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ వైద్యార్ కృష్ణ, గిరిజన సంఘం జిల్లా నాయకులు టి. కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఆశ్రమాలలో పౌష్టికాహారం అందకనే అనేక మంది విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారని, రక్తహీనతో బాధపడుతున్నటువంటి విద్యార్థులకు ప్రత్యేకంగా మెనూ అమలు చేసి పౌష్టిక ఆహారం అందించాలని, రక్తహీనతతో ఎక్కువమంది ధ్యార్థులకు చికిల్ సెల్ ఎనిమీతో బాధపడుతున్న విద్యార్థుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుందని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అదేవిధంగా వారికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని, కొంత మంది విద్యార్థులకు పెన్షన్ ఇస్తూ మధ్యలో ఆపివేశారని, కొంత మంది విద్యార్థులకు పెన్షన్ ఇవ్వటంలేదని వారు తెలిపారన్నారు. ఈరోజు జిల్లా ఆసుపత్రి ప్రారంభోత్సవంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంఘ నాయకులు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలో విద్యార్థులకు ప్రత్యేకించి సదరం కెంపులు ఏర్పాటు చేసి సదరం సర్టిఫికెట్లు ఇప్పించడానికి కలెక్టర్ చొరవ తీసుకోవాలని, గతంలో పెట్టిన సదరం క్యాంపులు చాలామంది విద్యార్థులు ఉపయోగించుకోలేకపోయారని, కనుక తక్షణమే సదరం కెంపులు ఏర్పాటు చేసి వారికి సర్టిఫికెట్ మంజూరు చేసి పెన్షన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అదే విధంగా ఆశ్రమ విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతుంటే, స్కూల్ యాజమాన్యం జిల్లా ఆసుపత్రిలో తూతూ మంత్రంగా ఆస్పత్రిలో చేర్పించి విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పజెప్పి అధికారులు తప్పించుకునే పరిస్థితి ఉందని, అందుకనే అనేక ఆశ్రమ హాస్టల్స్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని అనేక సంఘాలలుగా ప్రజాసంఘాలు ఆందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం అధికారులకు చీమకుట్టినట్లుగా లేదని ఆశ్రమ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం అధికారులు ఆ కరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రక్త దానం చేయండి : జిల్లా అధికారులకు కలెక్టర్ విజ్ఞప్తి

పాడేరు, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త

జిల్లాలో ఆరోగ్య పరిస్థితులు, అవసరాలు దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు, వారి సిబ్బంది రక్తదానం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం15న కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెడ్క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని తద్వారా ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## 13న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికకు పోలింగ్ మార్చ్

**రేపే ఎన్నికల నోటిఫికేషన్ -ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి -జిల్లాలో ఓటర్లు 11,571 : డిఆర్ఓ అంబేద్కర్**

పాడేరు, ఫిబ్రవరి 15ప్రభాతవార్త

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చ్ 13న ఎన్నిక జరుగుతుందని జిల్లా రెవెన్యు అధికారి పి.అంబేద్కర్ తెలిపారు. ఈ నెల తొమ్మిదవ తేదీన ఎన్నికలకు సంబంధించి ప్రకటన వెలువడినందున ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలులోకి వచ్చిందని, ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు ఈ నెల 16న (రేపు) నోటిఫికేషన్ జారీ చేస్తారని, ఆ రోజు నుండి 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 24న నామినేషన్ల పరిశీలన అనంతరం 27వ తేదీ లోగా నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువని వివరించారు. మార్చ్ 13న ఉదయం 8గంటల నుండి 4గం.ల వరకు ఓటింగ్ జరుగుతుందని, మార్చ్ 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 11,571 మంది ఓటర్లుగా నమోదయ్యారని, అందులో 7,894 పురుష ఓటర్లు, 3,674 మంది మహిళా ఓటర్లు ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారని వివరించారు. జిల్లాలో వీరికోసం 14 పోలింగ్ బూత్లు ఉండగా మరో అనుబంధ పోలింగ్ బూత్ ఏర్పాటు చేయటంతో మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 26 నోడల్ అధికారుల బృందాలను నియమిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారని డిఆర్ఓ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు నోడల్ అధికారిగా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, మండల స్థాయిలో ఎంపిడిఓలు పర్యవేక్షిస్తారని, అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్గా మండల తహశీల్దార్లు వ్యవహరిస్తారని తెలిపారు. లా అండ్ ఆర్డర్, రక్షణ ప్రణాళికకు జిల్లా ఎస్పి, సతీష్ కుమార్, జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రేమ స్వరూప రాణి, మేన్ పవర్ మేనేజ్మెంట్ను సబ్ కలక్టర్లు వి.అభిషేక్, శుభం బన్సాల్ పర్యవేక్షిస్తారని, రవాణా నిర్వహణను జిల్లా రావాణాదికారి ఎస్. లీలాప్రసాద్, ప్రజా రవాణాధికారి ఆర్ఎస్ నాయుడు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. అవసరమైన శిక్షణలు ఏర్పాటును ప్రత్యేక ఉప కల్కటర్ వివి రమణ, సిపిఒ ఎస్ఎస్ఆర్ కే పట్నాయిక్, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ పెట్టెలు నిర్వహణ సబ్ కల్కటర్ వి.అభిషేక్ బృందం, సెక్టోరల్ అధికారులుగా వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు, అరకు ఎపిడి, చింతపల్లి డ్వామా ఎపిడి, జిల్లా సహకార అధికారి, రూట్ అధికారులుగా ఐదుగురు డిఇఇలు, వ్యవహరిస్తారని తెలిపారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్, దిస్ట్రిబ్యుషన్, రిసెప్షన్ కేంద్రాలు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ బృందం పర్యవేక్షిస్తున్నన్నారు. మీడియా కమ్యునికేషన్, కంప్యుటరైజేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు, లైవ్ వెబ్ కేస్టింగ్, నెట్ వర్క్, సాంకేతిక సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల గుర్తింపు, సాఫ్ట్వేర్ ప్రక్రియ, కంట్రోల్ రూమ్, పోటీదారు వ్యయం ఆడిట్ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని అంబేద్కర్ వివరించారు.

## పాము కాటుకు మహిళ మృతి

యలమంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామానికి చెందిన బెజవాడ కాసులమ్మ (41) పాముకాటుకు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం కూలి పని కోసం గుండ్రుబిల్లి వెళ్లి పొలంలో పనులు చేస్తున్న బెజవాడ కాసులమ్మ (41) పాము కాటు వేయగా వెంటనే 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా అప్పటికే మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలియ చేశారని మృతురాలు బంధువులు తెలియజేశారు. మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలియజేశారు.

## సోమలింగపాలెంలో రచ్చబండ కార్యక్రమం

యలమంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీలో పరిధిలో వార్డు సోమలింగపాలెం గ్రామంలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజలందరూ విరక్తి చెంది ఉన్నారని, తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజలందరూ కూడా మళ్లీ చంద్రబాబును సీఎంగా చేయాలని కోరారు. టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా కార్యవర్గ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, స్వామి శంకర్, విశ్వేశ్వరరావు, ఎల్లపు శ్రీను, ఎల్లపు రాజు, ఎల్లపు పైడినాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తినుబండారాల పంపిణీ



పద్మనాభం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలో బుధవారం పాండ్రంగి పంచాయితీ కురపల్లి గ్రామంలో రీసు సుజాత 6వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ఆమె సోదరుడు సంతోష్ స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు వాటర్ బాటిళ్లు, పెన్సిల్లు, తినుబండారాలను పంపిణీ చేశారు. అనాధ పిల్లలకు త్వరలో అన్నదాన కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పిఎసిఎస్ చైర్మన్ అమజూరి అప్పారావు, స్థానిక నాయకులు ఎం భూలోక రెడ్డి, ఎన్.చిన్నయ్య, కుప్ప రాసయ్య, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ ఆరోగ్యంగా ఉండడానికి ఎంతగానో సహకరిస్తుంది

**దారకొండ ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిని డీకె హిమబిందు**

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మానవులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు క్రమంగా సైక్లింగ్ చేయాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గుమ్మిరేవులు గ్రామపంచాయితీ కార్యాలయంలో వైద్యాధికారి కె.వి నాగభూషణరావు ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హిమబిందు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సైక్లింగ్ క్రమంగా చేయడం వల్ల మానవుల ఆరోగ్యానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఆమె తెలిపారు. ప్రధానంగా శారీరిక బరువు, ఒత్తిడి, రక్తపోటు నియంత్రించుకోవచ్చునన్నారు. సైక్లింగ్ చేసిన వారికి మంచి నిద్ర పడుతుందని, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. క్యాన్సర్ని ఓడించే శక్తి కలుగుతుందన్నారు. జేమ్స్ గల్లాగర్, బీబీసీ అధ్యయనం ప్రకారం సైక్లింగ్ చేయడం వల్ల ఏ కారణం చేతనైనా 41 శాతం మరణాలను నియంత్రించుకోవచ్చు అన్నారు. క్యాన్సర్ సంబంధిత మరణాలు 45శాతం, గుండె సంబంధిత మరణాలు 46% అదుపు చేయవచ్చునన్నారు. సైక్లింగ్ అనేది ప్రతి ఒకరి వ్యాయామంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే నులిపురుగుల నివారణ మందులు కూడా విద్యార్థులకు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి ఆమె తెలిపారు. ఎం.ఎల్ హెచ్పిలు నాగలక్ష్మి, లోవ కుమారి, ఎంపిహెచ్ఈఓ పోతురాజు, పారామెడికల్ సిబ్బంది గోవింద్, అప్పారావు, బాలకృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధనతో పాటు ప్రాక్టీస్

**పీరియడ్పై దృష్టి పెట్టాలి -ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి -రాష్ట్ర పర్యవేక్షణ బృందం**



నక్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష అమరావతి ఎస్సీఈఆర్టీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం అమలు తీరును పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యుల కూడిన బృందం జి.జి.ఎస్. నాగేశ్వరరావు, లెక్చరర్ డైట్ భీమిలి వీవీఎస్ నాగలక్ష్మి, ఎస్ఆర్జి పశ్చిమగోదావరి జిల్లా డేవిడ్ రాజు, ఎస్ఆర్జి తూర్పుగోదావరి జిల్లాలతోపాటు జిల్లా నోడల్ అధికారి ఆర్వి గిరి ప్రధానోపాధ్యాయులు జడ్పీ హైస్కూల్ బైలపూడి వారు పరిశీలించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లాలో ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శనలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నక్కపల్లి తనిఖీ చేశారు. ఈకార్యక్రమం అమలులో భాగంగా 6,7,8 తరగతిలో బోధించే ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్లు డైరీలు విద్యార్థుల నోటు పుస్తకాలు పరిశీలించడంతోపాటు నెలవారి ప్రగతిని కూడా పరిశీలించారు. ఇదిలా ఉండగా విద్యార్థులు పొందిన గ్రేడ్లు రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిని మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల స్థాయిని మెరుగుపరిచేందుకు తల్లిదండ్రులు సమాజ భాగస్వామ్యం కూడా ఉపయోగించుకోవాలని కోరారు. బాగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అదనపు తరగతులు నిర్వహించి వారి అభ్యసనా స్థాయిని మెరుగుపరచాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు ఎల్ఐపి శిక్షణ కార్యక్రమంలో సూచించిన విధంగా పాఠ్యప్రణాళికను సిద్ధం చేసుకోవా లని కోరారు. ఎంఈఓ డివిడి ప్రసాద్ ఉన్నారు.

## వైస్ సర్పంచ్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన మాజీమంత్రి కిడారి

అనంతగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కొత్తూరు పంచాయితీ వైస్ సర్పంచ్ గాలి నరేం ద్ర మాతృమూర్తి గాలి చిన్నలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న అరకులోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అక్కడకు చేరుకొని పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఆనంద్ మాజీ జిల్లా పరిషత్తు వైస్ ఛైర్మన్ అప్పారావు అరకులోయ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న కీల్లో శ్యామ్ పెరుమల నిర్మల బిడ్డ లక్ష్మణరావు దుంబరి నాగేశ్వరావు బిడ్డ దేముడు గార దేముడు బిడ్డ చిన్నదేముడు దుంబరి శ్యాం ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ఎస్.రాయవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, అడ్డురోడ్డు తిమ్మాపురం సెంటర్ లో గల పెదగుమ్ములూరు ప్రభుత్వ వైన్ షాప్ వద్ద సోమవారం రాత్రి జరిగిన హత్య కేసులో నిందుతుడుని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కోరుప్రోలు గ్రామానికి చెందిన దంటు ప్రవీణ్ కుమార్ అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన చొప్పా రమణ పెదగుమ్ములూరు గ్రామం వద్దగల ప్రభుత్వ వైన్ షాప్ వద్ద సోమవారం రాత్రి సుమారు 9గంటల ప్రాంతంలో అతి కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ వేగవంతం చేసి నిందుతుడు చొప్పా రమణను అదుపులోకి తీసుకుని విచారించగా తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు మాట్లాడుతూ మృతుడు దంటు ప్రవీణ్ కుమార్ అదే గ్రామంలో గల కొబ్బరి పీచు మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడని నిందితుడు అదే మిల్లులో ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తూ సన్నిహితంగా మెలిగేవారని, సుమారు ఒక సంవత్సరం క్రితం రమణ కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్న ప్రవీణ్ను పలుమార్లు హెచ్చరించినప్పటికి తన తీరు మార్చుకోలేదని, తన కుమార్తెకు పెళ్లి చేసి అత్తవారింటికి పంపించినప్పటికీ వేధింపులు ఎక్కువ అయ్యాయని, పైగా నిందుతుని భార్యకు లేనిపోనివి కల్పించి చెప్పి కుటుంబంలో గొడవలు సృష్టించాడని భావించిన నిందితుడు, తన కూతురి జీవితాన్ని, తన కాపురాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రవీణ్ అడ్డు తొలగించుకోవాలని పథకం వేసి వైన్ షాప్ వద్ద మాటువేసి హత్య చేశాడని, హత్యకు ఉపయోగించిన కత్తిని సంఘటన స్థలంలో పడవేసి పారిపోయాడని తెలిపారు. ముద్దాయి నేరాన్ని అంగీకరించడంతో రిమాండ్కు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రసాదరావు, కోటవురట్ల ఎస్ఐ నారాయణరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోపణలపై విచారణ



ఎస్.రాయవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో గల ఎంజెపిఏ బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థినులు ఆరోపణలు చేసిన నేపథ్యంలో సమస్య ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విద్యార్థినులు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల కలను నెరవేర్చలేమని, ఇక్కడి సిబ్బంది తరగతులను సరిగ్గా నిర్వహించడం లేదని, సిలబస్ ఇంకా పూర్తి కాకపోవడంతో పరీక్షలకు సన్నద్ధం కాలేకపోతున్నామని, ఇక్కడి వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, స్నానపు గదులు లేక వరండాలో లైట్లు ఆర్పివేసి బెడ్ షీటు్ల అడ్డుపెట్టుకుని రాత్రిపూట స్నానాలు చేస్తున్నామని తెలిపారు. ఈ విషయమై విచారణ చేపట్టిన బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి, మహిళా కమిషనర్ సభ్యురాలు గడ్డం ఉమా మాట్లాడుతూ త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏ లక్ష్మీపతి ప్రాజెక్ట్ డైరెక్టర్ అనకాపల్లి డిప్యూటీ డియిఓఎం ప్రేమ్ కుమార్, ఎంఈవో మూర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అనిత

ఎస్.రాయవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాఠశాలలో వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థునుల సమస్యలపై వార్తలు వచ్చిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఆమె విద్యార్థునులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి దుస్థితి చూసి చలించిపోయిన అనిత ఇలాంటి దారుణ పరిస్థితులు ఎన్న దూ చూడలేదని, వసతి గృహంలో కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేని ఈ ప్రభుత్వం నాడు నేడు పేరిట గొప్పలు చెప్పుకుంటూ వేల కోట్ల అవినీతికి పాల్పడుతుందని ఆమె ఆరోపించారు. త్వరత గతిన సమస్యలను పరిష్కరించి ఇప్పటికైనా అధికారులు విద్యార్థినులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈమె వెంట తెదేపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ముడసర్లోవ రిజర్వాయర్ రక్షణ గోడ త్వరితగతిన పూర్తి చేయండి

**జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు**

విశాఖపట్నం, ఫిబ్రవరి15 ప్రభాతవార్త

ముడసర్లోవ రిజర్వాయర్ రక్షణ గోడ త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హనుమంతువాక నుండి సింహాచలం బిఆర్టిఎస్ రోడ్డు, ఆరిలోవ, ముడసర్లోవ పరిసర ప్రాంతాలలోనూ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముడసర్లోవ రిజర్వాయర్ చుట్టూ నిర్మిస్తున్న రక్షణగోడ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, డంపింగ్ యార్డు రిజర్వాయర్కు మధ్య ఉన్న డబుల్ రోడ్డుకు ఇరువైపులా సుందరీకరణ పనులు చేపట్టాలని, అలాగే డంపింగ్ యార్డ్ను చూసేందుకు ఆకర్షణీయంగా మొక్కలతో ఆధునికరించి తీర్చిదిద్దాలని, ముడసర్లోవలోని సోలార్ ప్లాంట్ చుట్టూ నడక దారి, లైటింగ్తో పాటు ఆకర్షణీయంగా, సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అలాగే ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ నుండి ఉన్న డబుల్ రోడ్డులోని సెంటర్ డివైడర్లో తుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటాలని, ఆఖరి బస్టాప్ వద్ద డంపింగ్ యార్డ్ వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. తదుపరి బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించి రోడ్డు ఆక్రమణలు ఉంటే వెనువెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బిఆర్టిఎస్ రోడ్డును ఆధునీకరించాలని, సెంటర్లో మొక్కలు ట్రిమ్మింగ్ చేసి, పచ్చదనాన్ని పెంపొందించాలని, రోడ్ల పెయింటింగ్, విద్యుత్తు దీపాల తదితర మరమ్మత్తులను వెనువెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, గోవిందరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, డిడిహెచ్ దామోదరరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, డిసిపి పద్మజ, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏఎంఒహెచ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్పై మాజీ మంత్రి ముత్తంశెట్టి సమీక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్పై భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ఎమ్మెల్సీ సీతాంరాజు సుధాకర్ ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ చాలా సౌమ్యుడని సేవా కార్యక్రమాలు చేస్తూ పదిమందికి ఉపయోగపడే మంచి నాయకుడని ఆయన పెద్దల సభకు వెళ్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాడని గెలుపు కోసం అందరూ కృషి చెయ్యాలని నాయకులుకు దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై గృహసారథులు నియామకంపై సమీక్ష

7వ పేజీ తరువాయి

కార్యక్రమాన్ని ప్రతి వార్డులో కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని ఆమె తెలియజేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పథకాలు తీసుకున్న ప్రతి లబ్ధిదారున్ని గృహసారధులు కలిసి సంక్షేమ పథకాలు గురించి వివరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శులు మొల్లి అప్పారావు, కార్పొరేటర్లు వార్డు వైకాపా ఇన్చార్జిలు నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవలందించడమే హెటిరో లక్ష్యం

7వ పేజీ తరువాయి

ఎస్.కుల్లయ్యరెడ్డి ఎం.సుబ్బారెడ్డి సంయుక్తంగా తెలిపారు. బుధవారం మండలంలోని గొడిచెర్ల పిహెచ్సికి రూ.75వేలు విలువ చేసి ఇసిజి మిషన్ను డా.కిషోర్కుమార్కు అందజేశారు. ప్రధానంగా విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చేందుకు చైర్మన్ ముందుంటున్నారన్నారు. వీటితో పాటు స్వచ్ఛమైన తాగునీటిని ఇప్పటికే పలు గ్రామాల్లో అందిస్తున్నామని, భవిష్యత్తులో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. హెటిరో సంస్థ కొన్ని గ్రామాలను దత్తతు చేసుకునే సిఎస్ఆర్ కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. మండలంలో రహదారుల విషయంలో కొన్ని చోట్ల చేయడం, మరమ్మత్తులు చేపట్టడంతో పాటు ప్రజల అవసరాల మేరకు ముందడుగు వేస్తున్నామని చెప్పారు. చైర్మన్ డా. బండి పార్థ సారధిరెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని, భవిష్యత్తులో పలు నిర్ణయాలు తీసుకున్నారన్నారు. హెటిరో సేవలను ఉపయోగించుకోవాలని కుల్లయ్య రెడ్డి, సుబ్బారెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెటిరో ప్రతినిధులు శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర మాజీ మంత్రి టీఎస్ఆర్ ఆధ్వర్యంలో
# మహా శివరాత్రి ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 18న రామకృష్ణ బీచ్ వద్ద మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జరగనున్న 38వ మహా కుంభాభిషేకంలో టిఎస్సార్ పాల్గొంటారు. పంచామృతం సుగంధ ద్రవ్యాలు, పళ్ళ రసాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తారు. భక్తులచే టి.సుబ్బరామిరెడ్డి స్వయంగా అభిషేకాలు చేయిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా రామకృష్ణ బీచ్ వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# నూతన గవర్నర్‌తో విజయసాయిరెడ్డి భేటీ



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి న్యూఢిల్లీలో ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. న్యాయవ్యవస్థలో ఆయనకున్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలకు ఎంతో మేలు కలుగజేస్తుందని ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం అలాగే ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా సేవలందించిన విశ్వభూషన్ హరిచందన్ ఛతీ_స్ఘడ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న తరుణంలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. ఆయన ఆపార అనుభవం ఛత్తీస్ఘడ్ రాష్ట్రానికి ఎంతోమేలు కలగజేస్తుందని విజయసాయిరెడ్డి అన్నారు.

## విశాఖ కీర్తిని విశ్వవ్యాప్తం చేసే
# గ్లోబల్ టెక్ సమ్మిట్

- మీడియా సమావేశంలో వెల్లడించిన
గ్లోబల్ టెక్ సమ్మిట్ కో-కన్వీనర్ పల్సస్ గ్రూప్ సీఈవో డా.శ్రీనుబాబు గేదెల



విశాఖపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
విశాఖ కీర్తిని విశ్వవాప్తం చేసేందుకు గ్లోబల్ టెక్ సమ్మిట్ ఎంతో ఉపయోగపడుతుందని గ్లోబల్ టెక్ సమ్మిట్ కో-కన్వీనర్ పల్సస్ గ్రూప్ సీఈవో డా.శ్రీనుబాబు గేదెల ఆశాభావం వ్యక్తం చేశారు. వైజాగ్‌లో జరిగే గ్లోబల్ టెక్ సమ్మిట్‌తో జి.20 టెక్, బిజినెస్ సిరీస్ ఈవెంట్‌లు ప్రారంభం అవుతున్న సందర్భంగా బుధవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో 300 మంది అంతర్జాతీయ భాగస్వామ్యం, 25 దేశాల ప్రాతినిధ్యం, 1000 మంది ప్రతినిధులతో వైజాగ్ టెక్ సమ్మిట్ అభివృద్ధికి మార్గదర్శనం చేయనుందని పేర్కొన్నారు. టెక్ సమ్మిట్‌లో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, యూరోపియన్ బిజినెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ (ఇండియా) బ్రిటిష్ హైకమిషన్ (న్యూఢిల్లీ) సెంట్రల్ డ్రగ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఇండియా, సివిల్ 20 గ్రూపు టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ ఫోర్‌కాస్టింగ్ అండ్ అసెస్‌మెంట్ కౌన్సిల్, డిఎస్టీ, ఇండియా సంస్థలన్నీ భాగస్వాములయ్యారని తెలిపారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేషన్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మిగతా9లో



## సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లతో సమావేశం



8లో



## తాగునీటి సౌకర్యాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

వార్త 6లో

## ముడసర్లోవ రిజర్వాయర్ రక్షణ గోడ
# త్వరితగతిన పూర్తి చేయండి

- జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



వార్త6లో

# కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయండి

-భాద్యులైన అధికారులను జైలుకు పంపుతాం -పిటిషనర్‌కు సూచించిన హైకోర్టు
- యధాస్థితి ఉత్తర్వులుండగా బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు -ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చిన న్యాయవాది

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
యధాస్తితి పాటించాలంటూ హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ..పిటిషనర్‌కుచెందిన స్థలం నుంచిరెవెన్యూ, పోలీసు అధికారులు బలవంతంగా ఖాళీ చేయిస్తునా ్నరని విశాఖపట్నానికి చెందిన కాట్రగడ్డ లలితేష్‌కుమార్ తరుపున న్యాయవాది వివి.సతీష్ బుధవారం హైకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై అత్యవసర విచారణ జరపాలని కోరారు. అధికార యంత్రంగం కోర్టుఆదేశాలను ఉల్లంఘిస్తు...పిటిషనర్‌ను ఆందోళనకర పరిస్థితులు కల్పిసో ్తందన్నారు. ప్రధాన న్యాయమూర్తి (సిజె) జస్టిస్ ప్రశాంత్‌కుమార్, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ..కోర్టు ధికత్ర వ్యాజ్యం దాఖలు చేసుకోవాలని సూచించింది. విచారణ జరిపి భాధ్యులైన అధికారులను జైలుకు పంపుతామని హెచ్చరించింది. తనకు చట్టబంద్ధంగాదఖలు పడిన విశాఖపట్నంలోని మద్రిపాలెం సర్వేనంబర్ 81/1,81/3లో 17,135 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని రద్దుచేసే నిమిత్తం 2020 ఏప్రిల్ 23వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జిఒ 115ను కొట్టివేయాలని కోరుతూ వ్యాపారవేత్త కాట్రగడ్డ లలితేష్‌కుమార్ ఏప్రిల్ 2020లో హైకోర్టులో వ్యాజ్యం వేశారు. లోతైన విచారణ జరిపిన న్యాయస్థానం. జిఒ 115ని రద్దుచేస్తూ 2022 డిసెంబర్ 22న తీర్పు ఇచ్చింది. గతంలోను ఇలాంటి చర్యలు చేపట్టిన ప్రభుత్వం.కోర్టు తప్పుపట్టడంతో చర్యలను ఉపసంహారించు కుందని ^ర్తుచేసింది.సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ...రెవెన్యూ అర్బన్, ల్యాండ్ సీలింగ్‌శాఖ ముఖ్యకార్యదర్శి, భూపరిపాలన ఛీఫ్‌కమిషనర్, విశాఖ అర్బన్ ల్యాండ్‌సీలింగ్ ప్రతే ్యక అధికారి, విశాఖపట్నం తహాశీల్దార్ ధర్మాసనం ముందు అప్పీల్ వేశారు. ఈనెల 14న అప్పీల్‌పై వాదనలు జరిగాయి. విచారణ జరిపిన సిజె నేతృత్వంలోని ధర్మాసనం..భూమి విషయంలో 14వ తేదీన ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటినే కొనసాగించాలని (యధాతధ స్థితి) అధికారులకు, లలితేష్‌కుమార్‌కు స్పష్టం చేసింది. విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. బుధవారం కోర్టుప్రారంభ సమయంలో అలితేష్‌కుమార్ తరుపు న్యాయవాది వివి సతీష్‌స్పందిస్తూ.. 14వ తేదీన కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ..15వ తేదీన ఉదయం బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారన్నారు. పిటిషనర్‌కు చెందిన స్థలంలో బేకరీ నిర్వహిస్తున్నారన్నారు. పిటిషనర్ మిగతా8లో

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై
# మాజీ మంత్రి ముత్తంశెట్టి సమీక్ష




మిగతా 6లో

# సేవలందించడమే హెటిరో లక్ష్యం

జీఎంలు ఎస్.కుల్లయ్యరెడ్డి ఎం.సుబ్బారెడ్డి – పిహెచ్‌సికి ఇసి మిషన్స్ పంపిణీ




నక్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సేవలందించడమే ప్రధాన లక్ష్యంతో హెటిరో డ్రగ్స్ సంస్థ పని చేస్తోందని, అందుకు రాజ్యసభ సభ్యులు, చైర్మన్ డా.బండి పార్థసారధి రెడ్డి నిత్యం ఆలోచిస్తున్నారని హెటిరో జీఎంలు మిగతా 6లో

## జీవీఎంసీ కమిషనర్‌పై నివేదికకు
# ఎన్నికల కమిషన్ ఆదేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమగ్ర నివేదిక కోరింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా వివిధ పనులకు టెండర్లు అప్పగించారనే ఆరోపణలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్‌కుమార్ మీనా ఈ నివేదిక ఆడిగినట్లు సమాచారం జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునను నివేదిక పంపాల్సిందిగా మీనా ఆదేశించారు. అధికార పార్టీ ఒత్తిళ్లుకు లొంగి ఇష్టారాజ్యంగా జీవీఎంసీ టెండర్లు ఖరారు చేస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో నివేదిక కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై గృహసారథులు నియామకంపై సమీక్ష

- తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
విశాఖ తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై, గృహ సారధులు నియామకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి అధిక ఓట్లు వచ్చేలా కృషి చేయాలని ఆమె తెలియజేశారు. ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న జగనన్నే మా భవిష్యత్తు మిగతా 6లో

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



6లో

# ఆటో ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

- నలుగురికి గాయాలు

కశింకోట, జనవరి 15, ప్రభాతవార్త
మండలంలోని నర్సింగపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ఆటో ఢీకొట్టిన ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి రోలుగుంట మండలం నందికొండ గ్రామానికి చెందిన జిల్లేడిపూడి దినేష్ (18) ఒకరు మృతి చెందగా నలుగురికి గాయాలు అయ్యాయి. కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నర్సింగపల్లి జాతీయ రహదారి వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మాకవరపాలెంలో గల అవంతి కాలేజి విద్యార్థులు ఇంటర్‌షిఫ్ కోసం హాజరయి ఆటో కోసం రోడ్డు పక్కన నిలబడ్డారని తెలిపారు. ఎపి39టిఎన్ 3713 నెంబరు గల ఆటో రిక్షాను డ్రైవరు యలమంచిలి నుండి అనకాపల్లి వైపు అతి వేగంగా ఒక మహిళా ప్యాసింజర్‌ను ఎక్కించుకొని అతి వేగంతో నర్సింగపల్లి వద్ద ఉన్న మిగతా8లో

# మళ్లీ సివిల్ విధులకు

-34 మంది పోలీస్ సిబ్బంది ఏఆర్ నుండి అటాచ్ - ఉత్తర్వులు జారీ చేసిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త):
విశాఖ నగర కమిషనరేట్ పరిధిలో పనిచేసే 34 మంది సివిల్ పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఏఆర్‌కు అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వారందరిని తిరిగి స్టేషన్లకు తాత్కాలికంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. మల్కాపురం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఏఎస్ఐ పి. శ్రీనివాసరావును ఎంవీపీ లా అండ్ ఆర్డర్‌కు, ఎంవిపి ట్రాఫిక్‌లో ఉన్న ఏఎస్సైటీ జోగారావును గాజువాకలా అండ్ ఆర్డర్ కు భీమిలి క్రైమ్‌లో ఉన్న ఏఎస్సై ఆర్.వి.ఎస్ ఎన్ మార్తిని న్యూపోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేసారు. అలాగే దువ్వాడ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న హెచ్సి సూరిబాబును పిఎంపాలెం లా ఆర్డర్‌కు, మల్కాపురం లాఅండ్ ఆర్డర్‌లో ఉన్న హెచ్సి ఉమామహేశ్వరరావును ఆనందపురం లా అండ్ ఆర్డర్‌కు, గాజువాక లా అండ్ ఆర్డర్‌లో ఉన్న హెచ్సీ ఎం.సుభాకర్‌రావును భీమిలి లా అండ్ ఆర్డర్‌కు, సిటిఎఫ్‌లో ఉన్న హెచ్‌సీ కే. శ్రీనివాసరావును భీమిలి లా అండ్ ఆర్డర్‌కు, స్టీల్‌ప్లాంట్ క్రైమ్‌లో ఉన్న అప్పల స్వామి దొరను పద్మనాభం లా అండ్ ఆర్డర్‌కు, సీటిఎఫ్‌లో ఉన్న బి. ఢిల్లేశ్వరరావును పద్మనాభం లాఅండ్ ఆర్డర్‌కు, టూటౌన్ క్రైంలో ఉన్న హెచ్‌సీ హాఫిజుల్లాను పెందుర్తి లాఅండ్ ఆర్డర్‌కు, ఎంవిపి లా అండ్ ఆర్డర్ ఉన్న హెచ్చి కె. అచ్చుతరావును పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు, ఎంవిపి లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఏవి రమణను మల్కాపురం లాఅండ్ ఆర్డర్‌కు, టూటౌన్ లాఅండ్ ఆర్డర్‌లో ఉన్న కె.సుమిత్ కుమార్‌ను న్యూపోర్ట్ లా అండ్ఆర్డర్‌కు, పద్మనాభం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న టి. కాంతారావును న్యూపోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేసారు. అలాగే మల్కాపురం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న పిసికె కృష్ణం రాజును ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న కె. ప్రకాష్‌రావును ఎంవిపి లా అండ్ ఆర్డర్‌కు, గాజువాక క్రైంలో ఉన్న లోకేష్‌కుమార్‌ను ఆరిలోవ లా అండ్ ఆర్డర్‌కు, సైబర్ క్రైంలో ఉన్న శ్రీనివాసరావును ఆరిలోవ లా అండ్ ఆర్డర్‌కు దువ్వాడ లా అండ్ ఆర్డర్‌లో వున్న పిఆర్‌కె శ్రీనివాసరావు, పిఎంపాలెం లా అండ్ ఆర్డర్, పెందుర్తి శాంతి భద్రతలో వున్న సంతోష్‌కుమార్‌ను పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌కు, ఆనందపురం లా అండ్‌కు స్టీల్ ప్లాంట్ క్రైమ్‌లో ఉన్న శివరామ్‌ను భీమిలి లా అండ్ ఆర్డర్‌కు ఎంవిపి శాంతిభద్రతల్లో ఉన్న శివ సత్యన్నారాయణను పద్మనాభం లా అండ్ ఆర్డర్‌కు టూటౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న రామారావు ను దువ్వాడ లా అండ్ ఆర్డర్‌కు టూటౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న గణేష్‌ను దువ్వాడ లా అండ్ ఆర్డ్‌కు హార్బర్ ట్రాఫిక్‌లో ఉన్న గోపాలపట్నం లా అండ్ ఆర్డర్‌కు , టూ టన్ ట్రాఫిక్‌లో ఉన్న శివాజీని పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు టూ టౌన్ లా అండ్ లో ఉన్న షేక్ ఇమ్రాన్ ను న్యూఫోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు పద్మనాభం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న డాలి నాయుడు ను న్యూఫోర్ట్‌లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేసారు. వీళ్ళందరికీ రాత్రి డ్యూటీలు వేయాలని సంబందిత ఎస్.హెచ్.ఓలను సీపీ శ్రీకాంత్ ఆదేశించినట్లు తెలిసింది.

## పేడాడ రమణికుమారి కుమారుడు దీపక్‌సరోజ్
# టాలీవుడ్ హీరోగా ఎంట్రీ





విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పెద్ద కుమార్డు దీపక్‌సరోజ్ టాలీవుడ్ హీరో గా ఎంట్రీ ఇస్తున్నాడని ఆమె తెలిపారు. అతడు, ఆర్య, పౌర్ణమి, భద్ర, లెజెండ్, పెదబాబు, ఆంధ్రుడు, ఒకే పండు, దాదాపు 50సినిమాల్లో చాల నటుడిగా నటించారు. మిణుగురులు చిత్రానికి ఉత్తమ బాలనటుడుగా నంది పురస్కారం అందుకున్నారు. చిత్రాల్లో చైల్ ్డ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన దీపక్‌సరోజ్ ఇప్పుడు హీరోగా మారారు. సిద్దార్ ్థరాయ్ అనే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు ఈచిత్రం ఏప్రిల్ లో 2023న విడుదల కానుంది. శ్రీ రాధాదామోదర్ స్టూడియోస్ విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపైప్రొడెక్షన్ నెం.1 గా జయ అడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీఆ టైటిల్ కాన్సెప్ట్‌తో పాటు ఫస్ ్టలుక్ పోస్టర్స్‌ను ప్రముఖ దర్శకులు హరీష్‌శంకర్, నిరా ్మత అల్లు అరవింద్ విడుదల చేశారు. ఒక పోస్టర్‌లో దీపక్ సరోజ్ మిగతా8లో

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు : తోట రత్నం

గాజువాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలంతా గమనిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెబుతారని విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. బుధవారం 63వ వార్డు గ్రాంధినగర్‌లో ఆమె టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తోటరత్నం మాట్లాడుతూ నారా లోకేష్‌యువగళం కార్యక్రమంతో వైసీపీ నాయకుల ఆరాచకాలు ఒక్కొక్కటి బయట పడుతున్నాయని ఇప్పటికే విసిగిపోయిన ప్రజలు తమ పార్టీకి అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారని అది చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు మళ్లీ బురద జల్లే కార్యక్రమాలు పెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామల, వరలక్ష్మి, అనురాధా, అన్నపూర్ణ, మణి, కుమారి, జ్యోతి, వీరబాబు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు: పల్లా చినతల్లి

గాజువాక, ఫిబ్రవరి15, ప్రభాతవార్త.



సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఇటీవల టీడీపీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ విమర్శించారని జగనాసుర రక్తచరిత్ర అంటూ ఓ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తమ నాయకుడిని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి హెచ్చరించారు. భూకబ్జాలకు పాల్పడిన వారు కూడా తమ నాయకుడిని అంటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఇటీవల కాలంలో పల్లా శ్రీనివాసరావు చేసిన కబ్జాలు ప్రజల సాక్షిగానే బయటకు వస్తున్నాయని కాబట్టి అటువంటి వారిని ప్రజలు విశ్వసించరని అన్నారు. నోరు అదుపులో పెట్టుకుని ఉండకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్పుపూడి పరదేశి, బి.అచ్చినాయుడు, లక్ష్మీ, మీరాభాయి, జోసఫ్, కామనాయుడు పాల్గొన్నారు.

## భెల్ సహకార సంఘం ఎన్నికలకు నామినేషన్ల దాఖలు

గాజువాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ఈనెల 23వ తేదీన జరగబోవు భెల్ సహకార సంఘం ఎన్నికలకు బుధవారం 8మంది పాలకవర్గ సభ్యులకు గాను 26మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి సీ వాన్ త్రినాథ్‌రావు తెలిపారు. హెచ్‌పీఎస్ యూనియన్‌తో వివిధ యూనియన్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, పరిరక్షణ ఫ్రంట్ తరుపున నామినేషన్లు వచ్చాయని చెప్పారు. సంఘంలో 472మంది సభ్యులున్నారని అన్నారు.

## గాజువాక చిత్రదర్శకుడు ప్రశాంత్‌కుమార్‌కు అభినందనలు

గాజువాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



గోల్డ్‌బాక్స్ ఎంటర్టైన్మెంట్ పతాకం పై నిర్మిస్తున్నటువంటి శ్రీదేవి శోభన్‌బాబు అనే చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నటువంటి మెగాస్టార్ చిరంజీవి కూతురు కొణిదల సుష్మిత అలాగే ఈ చిత్రానికి గాజువాక ప్రాంతానికి చెందిన దిమ్మల ప్రశాంత్‌కుమార్ దర్శకత్వం వహించడం విశేషం. ఈ చిత్రంలో శోభన్, గౌరీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రత్యేక పాత్రలో నాగేంద్రబాబు అలాగే విశాఖపట్నం అనకాపల్లికి చెందిన నటీనటుల్ని ప్రోత్సహించిన డైరెక్టర్‌కి విశాఖ వాసులు అభినందనలు తెలియజేశారు. అలాగే వీళ్లతో ప్రేమిద్దాం, వలస చిత్రంలో ప్రధాన పాత్ర పోషించిన గాజువాకకు చెందిన వరదరం జనార్ధన్‌రావు ఈ చిత్రంలో కనిపించబోతున్నారు. చిత్ర దర్శకులకి చిత్ర యూనిట్‌కి గోల్డ్‌బాక్స్ సంస్థకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చిత్రం మంచి విజయం సాధించాలని ఫిబ్రవరి 18వ తారీఖున థియేటర్స్‌లో రిలీజ్ అవుతున్న చిత్రాన్ని అందరూ ఆదరించాలని తెలియజేశారు.

## ఏపీ లాయర్స్ అసోసియేషన్ గ్రేటర్ విశాఖ అధ్యక్షుడిగా లీలాహరిప్రసాద్

గాజువాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త.



ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ గ్రేటర్ విశాఖపట్నం అధ్యక్షుడుగా గాజువాక ప్రాంతానికి చెందిన కాండ్రేగుల లీలాహరిప్రసాద్ ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ లాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరావతిలో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ న్యాయవాదులు గౌరవ అధ్యక్షులు ఎస్.ఆర్ సంస్థ, అధ్యక్షుడు ఎంపీ రాజారామ్, ప్రధానకార్యదర్శి మేడ శ్రీనివాస్ పాల్గొని ఆంధ్రప్రదేశ్ లాయర్ అసోసియేషన్ గ్రేటర్ విశాఖపట్నం అధ్యక్షుడిగా కాండ్రేగుల లీలా హరిప్రసాద్‌ను నియమించడం జరిగిందన్నారు. తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని లాయర్స్ సమస్యలు పరిష్కరిస్తానని తన వంతు కృషి చేస్తానని హరిప్రసాద్ తెలిపారు. అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు న్యాయవాదులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## అప్పన్న దేవస్థానంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**- ప్రసాద్ కళ్యాణ మండపం స్థాపించి చేసుకోవాలి - పైడితల్లి అమ్మవారి ఆలయానికి 50 లక్షలు మంజూరు చేయండి - కొండ దిగువన కళ్యాణ మండపాలు ప్రారంభించండి**

సింహాచలం, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం పరిధిలో పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈమేరకు బుధవారం దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సుజాతను కలిసి పలు అంశాలకు సంబంధించి వినతిపత్రం అందజేశారు. అనేక అభివృద్ధి పనులు జాప్యం జరగడం వల్ల ఆలయాల వ్యయము దాటుతోందని, పెళ్లిలతో త్వరగా ఆ ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. సింహాచలం దేవస్థానంకు చెందిన ప్రసాద్ కళ్యాణ మండపము సుదీర్ఘకాలం నుంచి (2019 ఏప్రిల్ 22నుంచి) సిఆర్పిఎఫ్ ఆధీనంలో ఉంది. నాటి నుంచి సుమారు రూ.6.22 కోట్లు దేవస్థానానికి అద్దె రూపంలో బకాయిలు చెల్లించాల్సి ఉంది. గతంలో బోర్డులోనే ఈ విషయాన్ని నివేదించడం. జిల్లా కలెక్టర్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వినతిపత్రాల ద్వారా విన్నవించడం జరిగింది. కావున ప్రసాద్ కళ్యాణమండపం స్వాధీనానికి ప్రస్తుత ధర్మకర్తల మండలి తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సిందిగా కోరుతున్నాను. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తగిన సంప్రదింపులు జరిపి ప్రసాద్ కళ్యాణమండపము తిరిగి సింహాచలం దేవస్థానం అధీనంలోనికి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కోలార్ల మండలం మోమయ్యంలో రెండు మండలాలు వరకు ... 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రస్తుతం కొంత మేరకు అభివృద్ధి జరిగినప్పటికి ఇంకా భక్తుల సౌకర్యార్థం అనేక పనులు చేపట్టాల్సి ఉంది. చివరకు అక్కడ ఉండాల్సిన లైట్లు సైతం చెట్టుకు వేలాడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఆలయానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిందిగా కోరుతున్నాను. అప్పన్న అనుబంధ దేవాలయం శ్రీ భైరవవాకు కూడా మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రస్తుతం కొండ దిగువన ఆదివారాలతో పాటు అమావాస్య రోజుల్లో అక్కడకు వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. సాధారణ రోజుల్లో కూడా ఈ ఆలయానికి భారీగా భక్తులు తాకిడి పెరిగింది. సరైన రవాణా సౌకర్యం లేకపోగా మంచినీరు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన కనీస సదుపాయాలు కల్పించాల్సి ఉంది అని అన్నారు. ఆలయానికి పటిష్టమైన భద్రత కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. 5 కోట్ల దిగువున ఇక ఆలయ పరిసరాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొండ దిగువన పుష్కరిణి సత్రం ప్రాంగణాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. ముఖ్య ఉత్సవాల్లో సింహాద్రినాథుడు పుష్కరిణి సత్రంకు రావడం, ఇక్కడ పూజలు జరుపుకొని తిరిగి గ్రామ తిరువీదులకు వెళ్లడం జరుగుతుందని. రానున్న బోట్లకు స్నానాల ... పరిశోధనకు గదులు ఏర్పాటు చేసి సహాయం చేయాలని కోరారు.

## మహిళా దినోత్సవం రోజున స్టార్‌వనిత, పరిపూర్ణ మహిళ పోటీలు

**ఎల్ఐసీ ఏజెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల కరపత్రం ఆవిష్కరణ**

నర్సీపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం సిటీక్లబ్ ఆవరణలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐఎఎఫ్ఐ) ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో బుధవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. స్టార్‌వనిత, పరిపూర్ణ మహిళ శీర్షికలతో మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. నర్సీపట్నం సిటీక్లబ్ ఆవరణలో మార్చి 8వ తేదీన పోటీలు నిర్వహిస్తారు. పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు 300రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే పోటీలలో పాల్గొన్న దలచిన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించాలి. మహిళలకు ప్రత్యేక ఆటలు, క్విజ్ పోటీలు మరెన్నో ఆకర్షణీయమైన పోటీలు నిర్వహించి పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు ఎల్ఐఎఎఫ్ఐ కార్యదర్శి దేవర సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షురాలు వీరమాచినేని జగదీశ్వరి తెలిపారు. స్టార్‌వనితలో పాల్గొనే వారు 18–24 సంవత్సరాల లోపు, పరిపూర్ణ మహిళ పోటీలకు 24–40 సంవత్సరాల లోపు అర్హులుగా నిర్ణయించారు. మార్చి 8వ తేదీన నర్సీపట్నం సిటీక్లబ్ ఆవరణలో సాయంత్రం 4గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయి. పైన పేర్కొన్న పోటీలతో పాటు మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు, క్విజ్ అలాగే మరెన్ని ఆకర్షణీయమైన పోటీలు నిర్వహించనున్నారు. పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేయనున్నారు. మరిన్ని వివరాలకు 9398634198, 9398929851 ఫోను నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సలహా కమిటీ అధ్యక్షురాలు దేవత అరుణ, స్టేజ్ కమిటీ పలుకూరి నాగేశ్వరరావు (ఎల్ఐసీ), కమ్యూనిటీ కమిటీ జి.కవితలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

గొలుగొండ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

బాలలను కార్మికులుగా చేర్చుకోని వారి భవిష్యత్తు అదిలోనే తుంచే ప్రయత్నం చేయవద్దని నర్సీపట్నం అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ బి రామచంద్రరావు అన్నారు. కృష్ణాదేవిపేట పరిసర ప్రాంతాల్లో ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కృష్ణాదేవిపేట,ఎఎల్పురం,ఏర్రవరం,లింగంపేట తో పాటు పలు గ్రామాల్లో ఇటుక బట్టీలు,షాపులు,హోటళ్ళు బంకుల్లో ఆయన తనిఖీలు చేసి బాలకార్మికులను పనిలో ఉంచరాదని ఆదేశించారు. ఈనెల 16వరకు నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నేడు ఈ ప్రాంతానికి వచ్చామన్నారు. బాల్యంలోనే పనిలో చేరితే వారి భవిష్యత్తు అంధకారం మారుతుందన్నారు.

## కారునాయుడు కుటుంభానికి ఫార్మా పరిశ్రమల ఆర్ధిక సహాయం

పరవాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



దివంగిత పాత్రికేయుడు కారునాయుడు కుటుంభానికి ఫార్మా ప్రతినిధులు ఆర్ధిక సహాయం అందజేశారు. బుధవారం ఫార్మాసిటిలో జరిగిన ఒక కార్యక్రమంలో వసుధ, రక్షిత, విష్ణు ఫార్మా ప్రతినిధులు కారునాయుడు భార్యకు తమ పరిశ్రమల తరపున ఆర్ధిక సహాయ ంను అందించి కారునాయుడు పత్రికా విలేకరిగా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు కెమికెల్స్ నుంచి కమలాకర్, రక్షిత ఫార్మా నుంచి దొర, వసుధ నుంచి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటిలో ఉత్సహాంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

పరవాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం చేయూత నందిస్తామని విశాఖ ఫార్మాసిటి ఎండి లాల్ కృష్ణ అన్నారు. బుధవారం ఫార్మాసిటిలో జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్‌ను విశాఖఫార్మాసిటి ఎండి లాల్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మా డవలపర్ రాంకీ సంస్థ జర్నలిస్టులకు కావల్సి న సదుపాయాల కల్పనకు సిద్దంగా ఉందని అన్నారు. నిరంతరం వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఈ ఆటల పోటీలు కొంతమేర విశ్రాంతినిస్తాయని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో పాల్గొనే 7 జట్ల సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటి డిజియం గిరిధర్ భక్షి,లైజెనింగ్ ఎజియం రాఘవ రెడ్డి,రాంకీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులతో పాటు అనేకమంది జర్నలిస్టులు, పలు ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతరలో ఊరేగుతున్న గ్రామస్థులు

**కిర్రాబులో శ్రీశ్రీశ్రీ దుర్గాంబికా అమ్మవారు ఊరేగింపు**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గాంబికా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా బుధవారం గ్రామపెద్దలు సాలేబు రాజబాబు, ఈరే రాజబాబు ఆద్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. ఐదు గరగలు, 10 ఘటాలు, డప్పులు, దూప, దీపాలతో ఊరేగింపు కిర్రాబు, కిర్రాబు కాలనీ గ్రామాల్లో నిర్వహించి తిరిగి ఆలయానికి చేరుకోవడం జరిగింది. ప్రతీ ఇంటి ముందు ఊరేగింపుగా వచ్చిన గరగలు, ఘటాలను అమ్మవారిగా భావించి పూజలను చేసారు. రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి ఘటంతో ఊరేగింపులో పాల్గొన్నారు. గురువారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగు తుందని సాలేబు రాజబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, ఈరే రాజబాబు, సాలేబు రాజబాబు, మూలపర్తి నూకరాజు, ఈకా శ్రీనివాస్, మంజె అప్పాజీరావు, కృష్ణ, తుర్రే లక్ష్మణరావు, మహిళలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## వంచంగిలో క్యాన్సర్ వ్యాధి అవగాహనకై సైకిల్ ర్యాలీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉత్వర్వులు ప్రకారం కేన్సర్‌వ్యాధి అవగాహనకై బుధవారం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో అన్ని సచివాలయ గ్రామాల్లో సైకిల్ ర్యాలీని డా.సేవా సుజి, డా.యామిని ప్రియదర్శిని పర్యవేక్షణలో చేసారు. వంచంగి గ్రామంలో సర్పంచ్ కూంట్రు కాంతం అధ్యక్షతన ర్యాలీ సాగింది. వ్యాయామంతో చాలా వ్యాధులు దరిచేరవని డా.సుజి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కూంట్రు కాంతం, ఉపసర్పంచ్ కొర్రాబు పద్మ, యం.యల్.హెచ్‌పి సరస్వతి, హెల్త్‌అసిస్టెంట్లు రాజబాబు, కంచెం శ్యామూల్, ఎఎన్ఎమ్ నూకరత్నం, ఆశ వర్కరు కుమారి, స్థానికులు కూంట్రు అర్జున్, బిత్తరి జయబాబు, చవల జయబాబు, పాతగొలుసుల రమేష్‌బాబు, గోము అక్కమ్మ పాల్గొన్నారు.

## జి.నగరం దళిత కుటుంబాలకు నాసా సంస్థ చేయూత

మాకవరపాలెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని జి.నగరం గ్రామంలో ఇటీవల రెండు కులాలు మధ్య జరిగిన వివాదంలో పోలీస్ కేసులో ఇంటికి దూరమైన కుటుంబాలకు నాసా సంస్థ వారు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈమేరకు బుదవారం మండలంలోని కోడూరు నగరం గ్రామంలో అట్రాసిటి బాధితులకు కాకినాడ జిల్లా తుని ప్రదాన కేంద్రం విశాఖ జిల్లాలో పనిచేస్తున్న దళిత అదివాసీ ప్రజల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేసే నాసా స్వచ్ఛంద సేవాసంస్థ నగరం దళత కుటుంబాలకు చేయూత అందించారు. ఈ సందర్భంగా కేసులో ఇరుకున్న 9మంది బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు ఇతర ఇతర ఖర్చులు నిమిత్తం రూ.5వేలు అందజేసినట్లు నాసా స్వచ్ఛంధ సంస్థ కో–అర్టినేటర్ తాటిపాక శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా కో–అర్డినేటర్ శ్రీను మాట్లాడుతూ నాసా స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో గత కొన్నేళ్లుగా దళిత అదివాస ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జి.నగరం గ్రామంలో సంక్రాంతి సమయంలో చిన్నపాటి మాట పట్టింపులు కోసం రెండు కులాల మధ్య వివాదంగా మారిందన్నారు. ఇది తీవ్రరూపం దాల్చడంతో ఘర్షణ చెలరేగడం క్రమంలో కొట్లాట జరిగిందన్నారు. కార్యక్రమంలో గోగాడ గోఫి దళిత ప్రగతి ఐఖ్య సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు కొండ్రు మరిడియ్య దళిత కులాల ఐఖ్య వేదిక కన్వినర్ చిట్ల చలపతి గిరిజన కార్యదర్శి చిరంజీవి గ్రామ పెద్దలు గుడాల రాజు బైపా రమణ తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఎఎస్‌పి

కోయ్యూరు పిబ్రవరి 15, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో పర్యటించిన చి ంతపల్లి ఎఎస్‌పి కె ప్రతాప్ శివకిషోర్. బదవారం కోయ్యూరు సిఐతో కలసి గరిమండ శాండిని సంద్సి ంచి చుట్టు ప్రక్క గ్రామాల గిరిజనులతో మమేకమయ్యారు. నేరళ్ల బండ, గరికిబండ, పిట్టలపాడు ,వంతమర్రి, కన్నవరం, నల్లబల్లి గ్రామాలను సందర్పించారు. ప్రభుత్వం సహకారంతో పోలీస్ శాఖ అంధిస్తు అభివృద్ధి సంక్షేమ ఫలాలను తెలియజేసి జీవన విదానంలో మార్పులు చేసుకోని విధ్యను పెంపోందిచేలా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు. యుతకు భవిష్యత్ మార్గాలను వివరించి లక్ష్యాలను అందుకోనేందకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అరోగ్య,జీవన విదానంలో మార్పులపై అవగాహన కల్పించారు. రాబోవు తరాలకు మంచి మార్గాలను సూచించే విదంగా ఇప్పటి నుండే పాటుపడాలని,పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుదని తెలియజేసారు. మూడనమ్మకాలను విడనాడి అదునిక జీవన విధానం అలవర్చుకోవాలన్నారు.

## స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు పార్లమెంట్‌లో ప్రస్తావించడం హర్షనీయం

పాయకరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కాపుకులానికి చెందిన స్వర్గీయ మాజీఎమ్మెల్యే వంగవీటిమోహనరంగా పేరు మధ్యప్రదేశ్ ఎంఎప్రస్తావించి ఆయనపై చర్చించడం హర్షనీయమని కాపునాడు రాష్ట్రఉపాధ్యక్షులు జగతాశ్రీనివాసబుధవారం విడుదలచేసిన ఒక ప్రకటనలో అన్నారు. పేదలపాలిట పెన్నిది వంగవీటిమోహనరంగాఅరు కృష్ణాజిల్లాకు పెట్టాలని ఆయన పార్లమెంటులో కోరారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తునఎయిర్‌ఫోర్టుకు కూడా వంగవీటిమోహనరంగా పేరు పెట్టాలని పార్లమెంటులో ఒక మధ్యప్రదేశ్ ఎంఎనరసింహారావు ప్రస్తావించడం ఆంధ్రప్రాంతకాపు ప్రజలు మరిచిపోలేరని ఆయన ప్రసంగించితీరు ప్రతిఒక్కరూ హర్షించేవిధంగా ఉందని అన్నారు. పార్లమెంటులో 20మంది కాపు ఎంపీలు ఉండగవారెవరికీ రాని ఆలోచన ఒక బ్రాహ్మణకులానికి చెందిన మధ్యప్రదేశ్ ఎంపి నరసింహారావుకు రావడచాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం మధ్యప్రదేశ్ ఎంపీ నరసింహారావు కోరిన విధంగాఅడుగులు వేయాలని జగతాశ్రీను కోరారు.

## రాబోయేది మన ప్రభుత్వం

**మత్స్యకారులకు అండగా ఉంటా- టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత రాజయ్యపేటలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి**

నక్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



రాబోయేది టీడీపీ ప్రభుత్వమని, ఎవ్వరూ ఎన్ని చేసినా ఏమి చెయ్యలేరని, ప్రజలు ప్రభుత్వంపైన విసిగిపోయి ఉన్నారని రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మత స్యకారుల గ్రామమైన రాజయ్యపేట గ్రామానికి వచ్చిన అనితకు మత్స్యకార మహిళలు ఘనంగా స్వాగతం పలికి హారతులు పట్టారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి అనిత వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 2024లో మన చంద్రన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన కోసం రాష్ట్రం ఎదురు చూస్తుందన్నారు. సామాన్యుడు బ్రతకలేకపోతున్నాడు, ఉద్యోగాలకు గ్యారంటీ లేదు, వ్యాపారులకు భద్రత లేదు ఇలా ఈ రాష్ట్రాన్ని నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి ఇటువంటి ఖర్మ ఈ ముఖ్యమంత్రి వలన వస్తుందని కలలో కూడా అనుకోలేదని, దీన్నించి బయట పడాలంటే మనమందరం ఏకం కావాలని పిలుపు నిచ్చారు. మత్స్యకారులు అంటే టీడీపీ, టీడీపీ అంటే మత్స్యకారులు ఈ విధంగా ఈ నియోజకవర్గం మత్స్యకారులు ఉన్నారని అటువంటి వారికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి లాలంకాశీనాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి బుజ్జి, జిల్లా రాష్ట్ర నాయకులు గుర్రం రామకృష్ణ, గోసల తాతారావు, జానకి శ్రీను, మత్స్యకార నాయకులు పిక్కి సత్తియ్య, గంగరాజు, మడతా రాంబాబు, బొందిబాబూరావు పిక్కిదేవుడు, పిక్కి కోదండరావు, వాసుపల్లి శివ, మఠం సూర్యారావు, వాసుపల్లి రాము, సిరిపల్లి అప్పలరాజులు ఉన్నారు.



## కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయండి

7వ పేజీ తరువాయి

స్వాధీనంలో స్థలంఉందనేందుకు సాక్ష్యాధారాలను కోర్టు ముందు ఉంచామన్నారు. అత్యవసర విచారణ సాధ్యం కాదని చెప్పిన ధర్మాసనం..కోర్టు ధిక్షరణ వ్యాజ్యంవేసుకోవాలని సూచించింది. ఉల్లంఘించినట్టు తేలితే భాద్యుల్ని జైలుకు పంపుతామని స్పష్టం చేసింది.

## సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లతో సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

వైసీపీ మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి అధ్యక్షతన విశాఖపట్నం జిల్లా, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్ళడంలో సోషల్ మీడియా బాధ్యత ఎంతైనా ఉందని, ఎల్లో మీడియాకి వ్యతిరేకంగా నిలబడింది మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఒకటే అని గడప దగపకు మన ప్రభుత్వం కార్యక్రమం, సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడంలో మీ కృషి చెప్పలేనని, రాబోయే రోజుల్లో మరింతగా కష్టపడి 175కి 175 శాసనసభ్యులు గెలిపించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రసాద్ సిద్ధు సదరం జ్ఞానేష్ గోపిరాజ్ బండార్ భవానీ,గరికిన వెంకట్, శిరపు వంశీరెడ్డి, విష్ణు వర్ధన్, కిలాని రామ్‌ప్రసాద్, గరికినా రాధాకృష్ణ జల్లి రాజశేఖర్, నెల్లి వంశీ, నమ్మి, భారత్, సిరిపురపు అన్నమణి, గర్భపు అనిల్ శర్మ, షేక్ అబ్దుల్ ఖాదర్, పెందుర్తి డేనియల్ ఫిన్నీ, మడక శ్రీనివాస్, తంతటి సంపత్ కుమార్, షాహిద్, హుస్సేన్ షేక్, మోహన్, ప్రసాద్, కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## పేడాడ రమణికుమారి కుమారు దీపక్‌సరోజ్ టాలీవుడ్ హీరోగా ఎంట్రీ

7వ పేజీ తరువాయి

నోట్లో రెండు సిగరెట్లు చేతిలో ఎర్ర గులాబీని పట్టుకుని కనిపిస్తున్నాడు పొడవాటి జుట్టు , గడ్డంతో దుస్తులపై రక్తం మరకలు ఉన్నాయి. మరొక పోస్టర్‌లో హీరోయిన్ తన్వి నేగితో అతను లిప్‌లాక్ చేస్తున్నాడు. మొత్తానికి పోస్టర్లు చూస్తుంటే సిద్ధార్ధ్ రాయ్ న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని తెలిస్తుంది. తమ అభ్యర్ధనను అంగీకరించి, కాన్సెప్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు దర్శకుడు హరీష్ శంకర్ నిర్మాత అల్లు అరవింద్‌కి మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

7వ పేజీ తరువాయి



అవంతి కాలేజి విద్యార్థులపై దూసుకువచ్చి బలంగా ఢీకొట్టడంతో రోలుగుంట మండలం నిండికొండ గ్రామానికి చెందిన జిల్లేడిపూడి దినేష్ తీవ్ర రక్తయాలవ్వడంతో అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. మరో ఇద్ద విద్యార్థులు కాకర మహాలక్ష్మి, గవిరెడ్డి వేమనాయుడు, ఆటోడ్రైవరు, ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు రక్త గాయాలయినట్టు తెలిపారు. మృత దేహాన్ని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించగా గాయపడిన విద్యార్థులను కూడా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. కశింకోట ఎస్సై ఆదినారాయణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## గుల్లిపాడు గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న కొప్పిశెట్టి

నక్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా చరిత్ర కలిగిన మండలంలోని గుల్లిపాడు గూడపమ్మను మంగళవారం రాత్రి టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకటరమణ, టీడీపీ నాయకులు అల్లాడ తాతారావు, అడ్డూరిలోవరాజులు ఉన్నారు.

## ఆవుల పెంపకందారులు తస్మాత్ జాగ్రత్త

**రోడ్లపై ఆవులు కనురెప్పపాటులో మాయం -జాగ్రత్తగా ఉంచుకోవాలంటూ పోలీసుల సూచన**

పాయకరావుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఆవుల పెంపకందారులు నిర్లక్ష్యాన్ని ప్రక్కనపెట్టి మీ ఆవులను జాగ్రత్తగా కనిపెట్టుకుని చూసుకోకపోతే ఒప్పపాటుకాలంలో మాయం అవుతున్నాయి. గత నాలుగు ఐదు నెలల కాలంలో సుమారు 15కు పైగాఆవులు మాయమైన విషయం తెలిసిందే. దీనిపై ప్రభాతవార్త ఆవుల మాయాజాలం అనే కథనాన్నిపచురించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా చాలామంది ఆవులు రోడ్లమీద మేత కోసం వదిలేస్తున్నారు. కాయకూరల దుకాణదారులు పుచ్చిపోయిన కాయకూరలను ఆవులకు పెట్టడంతో అవి వాటిని మేసుకుంటూ బతికేస్తున్నాయి. ఇప్పటివరకూ ఇలా బతికే ఆవుల గురించి ఎవరూ పట్టించుకోలేదు. కాగా ఇప్పుడు కొంతమంది ఆవులను టార్గెట్‌చేసి దొంగతనం చేస్తున్నారు. ఈవిషయాన్ని గుర్తించి ఆవుల పెంపకందారులు రాత్రిసమయంలో సైతం ఆవులను రోడ్లమీదకు వదిలివేయకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి పూట ఎవరూ లేని సమయం చూసి ఇదే అదనుగా కొంతమంది దొంగిలించుకుపోయి ఆవుల్ని మాంసంకోత కోసేవారికి అమ్మివేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరికొంతమంది దూరప్రాంతాలకు తీసుకువెళ్ళి అమ్మివేస్తున్నారు. గతంలో మాదిరిగా ఆవులు రోడ్లమీదకు వదిలేసి పట్టించుకోకుండా ఉంటే మీ ఆవులు దొంగలచేతుల్లో పడే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల మీ ఆవులనుమీరు రక్షించుకోవాలి. ఆవులను కాపలా కాయకుండా రోడ్లమీదకు వదిలేస్తే అవి దొంగతనంనకు గురైతేఎవరు భాధ్యత వహిస్తారు మీరే నష్టపోవాల్సి ఉంటుంది. అందువల్ల రాత్రిపూట ఆవులను రోడ్లమీదకువదిలివేయకుండా ఇంటిఆవరణలో కట్టుకుని రాత్రి పూట కనిపెట్టుకుని ఉండాలి. ఆవులు దొంగతనంపై ఇటీవల కొంతమంది లబోదిబోమంటున్నారు. దొంగతనంపై పత్రికల్లో వార్తాకథనాలు కూడా వచ్చాయి. అయినా రాత్రిపూట ఆవులను రోడ్లమీదే వదిలేస్తున్నారు. ఆవుల పెంపకందారులు నిర్లక్ష్యంగాఉంటే దొంగలు మీ ఆవులను దొంగిలించే అవకాశం ఉంది. దీనివల్ల ఆవులమీద ఆధారపడి జీవించేకొన్నినిరుపేద కుటుంబాలు వీదినపడే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులు దృష్టిలో పెట్టుకునిఆవులు మీ ఇంటి ఆవరణలో కట్టుకుని జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు సైతం సూచిస్తున్నారు.

## ఆంధ్రా యూనివర్శిటీ కంప్యూటర్స్ డిపార్టుమెంట్ బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులుగా అధ్యాపకులు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్శిటీ కంప్యూటర్సుడిపార్టుమెంట్ బోర్డుఆఫ్‌స్టడీస్ సభ్యులుగా స్ప్రెసెస్‌డిగ్రీకళాశాల అధ్యా పకులు స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థ అయిన స్ప్రెసెస్ డిగ్రీ కళాశాలకంప్యూటర్ డిపార్టుమెంటు అధ్యాపకులు ఎస్ఎంఎస్ సంపత్‌కుమార్, ఏఆర్‌వీఎల్ నారాయణ, అలాగే పిఎస్ గజపతిరాజు, బోర్డుఆఫ్ స్టడీస్ సభ్యులుగా నియమితులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ కెవీర్రాజు తెలియచేసారు. వీరు 2023 నుండి 2026 వరకూ మూడేళ్ళకాలం పాటు ఆంధ్రావిశ్వవిధ్యాలయం బోర్డుఆఫ్‌స్టడీస్ సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. సంస్థయాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, వైస్‌ప్రిన్సిపాల్ సుబ్బారావు,ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్సు కంట్రోల్‌సొసైటీ జిల్లా ఎయిడ్సునియంత్రణ సంస్థ ఆదేశాలమేరకుచైల్డుఫండ్ ఇండియా లింక్ వర్కర్సుస్కీం ఆధ్వర్యంలో శ్రీసరస్వతీ విద్యాసేవాసమితివ్యవస్థాపక అధ్యక్షులు గొర్రెల శివరామకృష్ణ సహకారంతో హెచ్‌ఐవి వ్యాదిగ్రస్తులకు శ్రీరెడ్డిసంక్షేమసంఘం అధ్యక్షులు కర్రికిషోర్‌రెడ్డి కుమార్తె వసుదీపిక పుట్టినరోజు పురస్కరించుకుని 25 మందికి రూ550 విలువచేసే పౌష్టికాహారం పంపిణీచేసారుఈ కార్యక్రమంలో గొర్రెల శివరామకృష్ణతో పాటుగా లింక్‌వర్కర్సుస్కీం డిస్ట్రిక్టురిసోర్సుపర్సన్ ఎస్‌గోవిందరావు, సూపర్వైజర్ డిరమణ, లింక్‌వర్కర్సు పాల్గొన్నారు.



## శరభన్నపాలెంలో నేడు ఇదేం ఖర్మ కార్యక్రమం

కోయ్యూరు పిబ్రవరి 15, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ కార్యక్రమం మండలంలో శరభన్నపాలెం గ్రామంలో గురువారం చేపడుతున్నట్లు మండల టిడిపి పార్టీ ప్రదాన కార్యదర్సి తోట దొరబాబు తెలిపారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఈ కార్యక్రమంకు హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దోందవైఖరిని ఏండగడుతూ ఇదేం ఖర్మ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించేంకు వస్తున్నట్లు తెలియజేసారు. పార్టీ నాయుకులు,పెద్దలు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమం విజయవతం చేయాని పిలుపునిచ్చారు.

# జి-20 పనుల పురోగతిని పరిశీలించిన నగర మేయర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సు పనుల పురోగతిని సంబంధిత గుత్తేదారుని అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఆమె ఆర్కే బీచ్ నుంచి వైఎంసి వరకు చేపడుతున్న వివిధ ఇంజనీరింగ్, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి నెలలో జి-20 సదస్సు విశాఖ నగరంలో నిర్వహిస్తున్నందున నగర సుందరీకరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది దేశ విదేశాల నుంచి అతిథులు నగరానికి విచ్చేసిన సందర్భంగా వారికి ఎటువంటి లోటుపాట్లు అగౌరవం కలగకుండా చూడవలసిన బాధ్యత మనదేనని అందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. కాలువలలోని వ్యర్థాల తొలగింపు ప్రక్రియ దగ్గరుండి పరిశీలించారు. పారిశుధ్య విద్యుత్ దీపాలంకరణ, రోడ్ల మరమ్మత్తు ఫుట్‌పాత్, ప్రజా మరుగుదొడ్లు, తాగునీరు, నగర సుందరీకరణతో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను స్వయంగా సంబంధిత గుత్తేదారులను అడిగి తెలుసుకున్నారు.



# 17, 18 తేదీల్లో గీతం వేదికగా ఐపిఇఎ 26వ వార్షిక సమావేశాలు

రుషికొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఫిబ్రవరి 17, 18, తేదీల్లో ఇండియన్ పొలిటికల్ ఎకానమీ అసోసియేషన్ (ఐపిఇఎ) 26వ వార్షిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.నళిని తెలిపారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డవలప్‌మెంట్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్‌తో సంయుక్తంగా గీతం ఆతిథ్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశాలలో ప్రపంచ, భారత రాజకీయ ఆర్థిక పరిస్థితులపై దేశ విదేశాలకు చెందిన నిపుణులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రపంచ సంక్షోభ భౌగోళిక రాజకీయ అంశాలు, కోవిడ్ తరువాత పరిస్థితులు తదితర అంశాలతో పాటు భారత ఆర్థిక రంగం ప్రస్తుత స్థితిగతులు రాజకీయ ప్రజాస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ఎదురవుతున్న సవాళ్ళ వంటి అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు.

# అప్పన్న దేవస్థానంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## -పైడితల్లి అమ్మవారి ఆలయానికి 50 లక్షలు మంజూరు చేయండి

## -ప్రహ్లాద కళ్యాణమండపం స్వాధీనం చేసుకోవాలి - కొండ దిగువన కళ్యాణ మంటపాలు ప్రారంభించండి -గంట్ల శ్రీనుబాబు పలు అంశాలపై వినతిపత్రం అందజేత

సింహాచలం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం పరిధిలో పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈమేరకు బుధవారం ఆయన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాతను కలిసి పలు అంశాలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. అనేక అభివృద్ధి పనులు జాప్యం జరగడం వల్ల అంచనాలు వ్యయము దాటుతోందని వీటిని త్వరగా అవి ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలని అందులో కోరారు. సింహాచలం దేవస్థానం చెందిన ప్రహ్లాద కళ్యాణమండపం సుదీర్ఘ కాలంగా సీఆర్ఎస్ అధీనంలో ఉంది, నాటు నుంచి సుమారు రూ.6.22 కోట్లు దేవస్థానానికి అద్దె రూపంలో బకాయిలు చెల్లించాల్సి ఉంది అయితే గతంలో బోర్డులోనే ఈ విషయాన్ని నివేదించాం. జిల్లా కలెక్టర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి వినతిపత్రాలు ద్వారా విన్నవించడం జరిగింది. కావున ప్రహ్లాద కళ్యాణ మండపం స్వాధీనానికి ప్రస్తుత ధర్మకర్తల మండలి తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సిందిగా కోరుతున్నాను, అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తగిన సంధానకర్తగా ప్రహ్లాద కళ్యాణ మండపం తిరిగి సింహాచలం దేవస్థానానికి అప్పగించే అవకాశం కలుగుతుంది. ఆనందపురం జాతీయ రహదారి మీదుగా ప్రస్తుతం అత్యధిక శాతం ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వీరు సింహాచలం దేవస్థానానికి చేరుకోవాలంటే ప్రస్తుతం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున శొంఠ్యాం నుంచి [illegible] సింహాచలం వైపు పాటు సత్రపు జంక్షన్ వద్ద సింహాచలం ముఖద్వారం ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. దీనివల్ల భక్తులకు సులభతరంగా సింహాచలం చేరుకోవడానికి అవకాశం కలుగుతుంది. శ్రీకాకుళం, ఒడిస్సా ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల ప్రజలు ఆ మార్గం ద్వారా సులభతరంగా రోడ్డు మారనుంది. సింహాద్రినాథుడి సోదరి, అడవివరం పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్యదేవత శ్రీ పైడి తల్లి అమ్మవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది, [illegible] భక్తులు [illegible] ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఆలయానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయి అభివృద్ధి చేయాల్సిందిగా కోరారు. అప్పన్న అనుబంధ దేవాలయం శ్రీ భైరవవాకను కూడా మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రస్తుతం శని ఆదివారాలతో పాటు అమావాస్య రోజుల్లో ఇక్కడకు వేలాదిమంది భక్తులు తరలి వస్తున్నారు. సాధారణ రోజుల్లో కూడా ఈ ఆలయానికి భారీగా భక్తుల తాకిడి పెరిగింది. సరైన రహదారి సౌకర్యం లేకపోవడం [illegible] వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఆలయానికి పరిపక్వమైన భద్రత కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది కొండ దిగువున శ్రీనివాస్‌నగర్లో సింహాచలం దేవస్థానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ మండపాలు, వివిధ సముదాయాలు తక్షణమే భక్తులకు అందుబాటులోకి తేవాల్సి ఉంది. ఇప్పటికే పనుల్లో జాప్యం కారణంగా అంచనాలు మించి అధిక వ్యయం వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక ఆలయ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొండ దిగువన పుష్కరిణి సత్రం ప్రాంగణాన్ని మరించగా అభివృద్ధిచేయాల్సి ఉంది. ముఖ్య ఉత్సవాల్లో సింహాద్రినాథుడు పుష్కరిణి సత్రంకు రావడం ఇక్కడి పూజలు జరుపుకొని తిరిగి గ్రామ తిరువీధులకు వెళ్లడం జరుగుతుంది. రానున్న బొట్టినడిగే పున్నమి ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.

# నేడు శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల 552వ జయంతి వేడుకలను ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఆర్కేబీచ్‌రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దశ్రీకృష్ణ దేవరాయకళాపీఠం ఆధ్వర్యంలో జరుగుతుందని కళాపీఠం అధ్యక్షులు గంటానీగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 17, 18, 19 తేదీల్లో ఏయు కాన్వొకేషన్ హాల్లో సహజయోగ ధ్యానంపై ప్రత్యేక కార్యక్రమం

## 17న పార్క్ హోటల్ నుంచి భక్తజన భారీ ర్యాలీ

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



సహజయోగ సాధన ద్వారా అన్ని రకాల శారీరక, మానసిక సమస్యలు తొలగిపోతాయని మాతాజీ నిర్మలా దేవి సహజయోగట్రస్టు ఆంధ్రప్రదేశ్ సభ్యులు తెలిపారు. నగరంలో సహజయోగా ఎపి కో ఆర్డినేటర్ కె.స్వామిబాబు, మహిళా కో ఆర్డినేటర్పద్మావతి, మధుసూధన్, కెప్టెన్ బాబూరావు, రామకృష్ణ, ధర్మసాయి, రమేష్, గజేంద్ర, హనుమంతులు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సహజయోగసాధన ద్వారా అన్ని రకాల శారీరక, మానసిక సమస్యలు తొలగిపోతాయని విశాఖలోని ఈనెల 17, 18, 19 తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటి కాన్వొకేషన్ హాల్ వేదికగా సహజయోగ ధ్యానంపై ప్రత్యేక కార్యక్రమంతోపాటు శిక్షణ ఇష్టం జరుగుతుందని వివరించారు. సహజయోగ్రపదాత పరమ పూజ్యశ్రీ మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజులు కార్యక్రమంలో సుమారు దక్షిణాది ఏడు రాష్ట్రాల నుంచి సుమారు 2000 మంది సహజయోగా చేసే వారు పాల్గొంటారని తెలిపారు. సహజయోగ ప్రతిమనిషికి ఎంతో అవసరం అని, తామంతా సుమారు 30 ఏళ్ళనుంచి సాధనచేస్తూ సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కుండలీని శక్తిజాగృతి ద్వారా ఆత్మసాక్షాత్కారం జరుగుతుందన్నారు. మనిషి వాస్తవంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం అనేది సహజయోగ ద్వారానే సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈనెల 17,18,19 తేదీల్లో విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ కాన్వొకేషన్‌హాల్‌లో జరిగే కార వ్యక్రమంలో పాల్గొనాలని సహజయోగా ఎపి కోఆర్డినేటర్ కె.స్వామిబాబు, మహిళా కో ఆర్డినేటర్ పద్మావతి, మధుసూదన్, కెప్టెన్ బాబూరావు, రామకృష్ణ, ధర్మసాయిరమేస్, గజేంద్ర హనుమంతులుక కోరారు. కార్యక్రమంలో భాగంగా 17వ తేదీన ఉదయం 10 గంటలకు బీచ్‌రోడ్డు పార్క్ హోటల్ వద్ద నుంచి సభా స్థలం వరకుభారీ భక్తజన ర్యాలీ అనంతరం సభా వేదికలో ముఖ్యఅతిథుల ద్వారా సదస్సు ప్రారంభమౌతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎయు విసి రపసాద్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌లు పాల్గొంటారని తెలిపారు. 19న జరిగే సహజయోగా పరిచయ కార్యక్రమంలో విశాఖవాసులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# విశాఖ కీర్తిని విశ్వవ్యాప్తం చేసే గ్లోబల్ టెక్ సమ్మిట్

7వ పేజీ తరువాయి

పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి విడదల రజని, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పశుసంవర్థక పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, విశాఖపట్నం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, వైజాగ్ గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించనున్నారని శ్రీనుబాబు వెల్లడించారు. భారతదేశాన్ని డిజిటల్ సాధికారత కలిగిన దేశంగా మార్చేందుకు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టెక్నాలజీ, ఎంపవరింగ్ సొసైటీని ఎంబ్రేసింగ్ అనే అంశంపై డిజిటల్ భారత్ సెషన్ గురించి ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ (ఫిక్కి) ప్రతినిధులు వివరించారు. డిజిటల్ భారత్ యొక్క లక్ష్యం సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతతో నడిచే కొత్త భారతదేశాన్ని సృష్టించడం అని వివరించారు. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడం, డిజిటల్ మౌళిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణ, కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడం వంటి అనేక రకాల కార్యక్రమాలను అమలు చేయడమే డిజిటల్ భారత్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం, కొత్త అవకాశాలను సృష్టించేందుకు, ఉత్పాదకతను పెంపొందించడానికి, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి డిజిటల్ టెక్నాలజీ శక్తిని ఉపయోగించడం దీని లక్ష్యం. యూరోపియన్ బిజినెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ అనేది యూరప్, భారతదేశం మధ్య సహకారం, భాగస్వామ్యాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించే సంస్థ. స్థిరమైన అభివృద్ధి, సాంకేతిక బదిలీ, ఆవిష్కరణలో రంగాలలో, యూరోపియన్ వ్యవసాయ పద్ధతులు, విధానాలు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు విలువైన అంతర్ దృష్టులను అందించగలవు. యూరప్ వ్యవసాయం యొక్క సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది. మన దేశ స్థానిక పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా స్థిరమైన, సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి చేసింది. యూరోపియన్ వ్యవసాయంలో ఒక ముఖ్య విధానం ఏమిటంటే, పర్యావరణానికి నష్టం చేసి ప్రభావాన్ని తగ్గించే విధానాలు అమలు చేయడం. పంట దిగుబడిని పెంచడానికి, జీపీఎస్ ఆధారిత ఫీల్డ్ మ్యాపింగ్, రిమోట్ సెన్సింగ్, డ్రోన్‌ల వంటి అధునాతన సాంకేతిక, ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించడం, యూరోపియన్ రైతులు అధిక నాణ్యత, ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయడానికి సహజ ఎరువులు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను కూడా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అధునాతన సాంకేతిక, సేంద్రీయ వ్యవసాయంతో పాటు, యూరోపియన్ వ్యవసాయం కూడా పరిశోధన, అభివృద్ధికి బలమైన ప్రాధాన్యతనిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కొత్త పంట రకాలను అభివృద్ధి చేయడానికి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, నీటి వినియోగాన్ని తగ్గించడానికి కలిసి పనిచేస్తాయి. స్థానిక పరిస్థితులు, సవాళ్లకు బాగా సరిపోయే కొత్త సాంకేతికతలు, పద్ధతులను అవలంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ఈ పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాల నుంచి ప్రయోజనం పొందవచ్చు. భారత ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.టి.వి. నారాయణ, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డా.మోంటుకుమార్ ఎం.పటేల్, సెంట్రల్ డ్రగ్ కంట్రోల్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ డా. అభిజిత్ ఘోష్, అంతర్జాతీయ అధ్యక్షులు డొమినిక్ జోర్డాన్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ స్విట్జర్లాండ్ ప్రతినిధులు అందుబాటులో ఉన్న ఔషధాల యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడానుకుటుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమకు అవసరమైన ఔషధాలను పొందడంపై, ఆరోగ్యసంరక్షణను పొందడం ఒక ప్రాథమిక మానవ హక్కు అనే అంశాలపై చర్చ జరిగింది.

# శివరాత్రికి వినరో భాగ్యం విష్ణు కథ

## -చిత్రం అన్ని వర్గాలకు ఆకుట్టుకుంటుంది

## -హీరో కిరణ్ అబ్బవరం - మెలోడీ థియేటర్‌లో సందడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌తో నిర్మితమైన వినరో భాగ్యము విష్ణు కథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుందని చిత్రనాయకుడు కిరణ్ అబ్బవరం తెలిపారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా వినరో భాగ్యము విష్ణుకథ చిత్ర యూనిట్ బుధవారం నగరంలోని మెలోడీ థియోటర్ సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ మీడియాతో మాట్లాడుతూ మహాశివరాత్రి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు. తమ చిత్రంలో ప్రేమ కామెడీ థ్రిల్లింగ్ ఇలా అన్ని అంశాలు సమపాళ్లలో ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తమ చిత్రం రూపుదిద్దుకుందన్నారు. రాజా వారు రాణి ఎస్ఆర్ కళ్యాణమండపం చిత్రాలలో హీరోగా నటించిన కిరణ్ మంచి నటుడిగా గుర్తింపు పొందారు. కశ్మీర హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మోగా ప్రోడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. డైరెక్టర్ మురళి కిషోర్ అబ్బూరు నిర్మాతగా బన్నీ వాసు వ్యవహరిస్తున్నారు. ఈ మీడియా సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్ ప్రతినిధి దిల్ శ్రీను థియోటర్ సిబ్బంది గౌరీశంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులే దొంగ నంబర్ ప్లేట్లు మారిస్తే ప్రజల పరిస్థితి ఏమిటి

## -వెంటనే డిఎస్పీ సునీల్‌పై డిఐడితో లేదా సిఐడి విచారణ చేయాలి:

## -పోలీసులే గంజాయి రవాణాను ప్రోత్సహిస్తున్నారు

## -అనకాపల్లి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందచేసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్‌గా మారుస్తున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గంజాయిపై ఉక్కుపాదం అంటే గంజాయి మాఫియాను ప్రోత్షహించడమా అని ప్రశ్నించారు. పోలీసులే వాహనాలకు దొంగ నంబర్ ప్లేట్లనుమారిస్తే ప్రజల పరిస్థితి ఏమిటనీ అన్నారు. పోలీసులే గంజాయి వాహనాలలో తిరుగుతుంటే ప్రజలు ఏం నేర్చుకుంటారు అని అన్నారు. ఈ రోజు అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలికి వినతిపత్రం అందచేసారు. గతంలోనే డిఎస్పీ సునీల్‌కుమార్ అవినీతిపై ఎస్పీకి నివేదించినా ఆయనపై చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే ఈ ఘటనపై డిఐజి లేదా సిఐడితో విచారణ జరిపించాలని, భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలుగంజాయి రవాణాలో సీజ్‌చేసిన వాహనాన్ని ఎలా వినియోగిస్తారన్నారు. ఇలాంటి ఘటన వలన పోలీసుశాఖపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు కోత్ని బాబాజీ, మళ్ళసురేంద్ర, మాదం శెట్టినీలబాబు, కాయల మురళి, సబ్బవరపు గణేశ్, కొణతాల శ్రీనివాసరావు, తలారి కాశీనాయుడు, సిద్దిరెడ్డి సూర్యనారాయణ, ఎంఎస్ఎన్, అక్కిరెడ్డి రమణబాబు, ఆనాల తాతినాయుడు, కరణం రమణ, మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ అప్ నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మికమందన్న

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ప్రేమికుల దినోత్సవ వేళ, ఆహ్లాదీకరించబడిన నూతన ప్రేమకథతో క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్ 7అప్ నేడు యూత్ ఐకాన్ సూపర్‌స్టార్ రస్మిక మందన్నను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్టు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంను వినోదాత్మక, ఉల్లాసపరిచే వీడియోతో వెల్లడించారు. దీనిలో అత్యద్భుతమైన ఉబెర్‌కూల్ రష్మిక, 7అప్ ఫిడో డిడో తన వాలెంటైన్‌గా పేర్కొంటూ అతనికి ఫ్లైయింగ్ కిస్‌లను అందిస్తుంటుందని పెప్సికో ఇండియా ఎనర్జీ, హైడ్రోషన్ అండ ఫ్లేవర్స్ హెడ్ నసీబ్‌పురి చెప్పారు. ఈ బ్లాక్ బ్లస్టర్ భాగస్వామ్యం దేశ వ్యాప్తంగా 7అప్ యొక్క బంధాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడుతుందన్నారు.

# కాల్షియం లోపాన్ని కై టోరెంట్ ఫార్మా

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

భారతదేశంలో సుప్రసిద్ధ ఫార్మా బ్రాండ్లలో ఒకటైన టోరెంట్ ఫారా మ్స్యూటికల్స్ లిమిటెడ్ ఇటీవలనే తమ మొట్టమొదటి 12వారాల పాటు జరిగే సుదీర్ఘమైన ప్రచారాన్ని టీవీ డిజిటల్ మీడియా కోసం విడుదల చేసింది. ఈ ప్రచారం భీషెల్‌కాల్ స్ట్రాంగ్ ద్వారా ఈ ఫార్మా సంస్థ తమ బ్రాండ్ షెల్‌కాల్ 500మార్కెట్ లీడర్‌గా వెలుగొందడం గురించి చెప్పడంతో పాటుగా డాక్టర్లు సూచించిన నెంబర్ 1 కాల్షియం సప్లిమెంట్ ఓవర్ ద కౌంటర్ కాల్షియం సప్లిమెంట్‌గా మారడాన్ని వెల్లడిసు ంది. ఈ ప్రచారంలో భాగంగా టోరెంట్ ఫార్మాస్యూటికల్స్, అత్యధికంగా అనుసంధానితమైన కాల్షియం కాలిక్యులేటర్ వెబ్‌సైట్ పై జోడించిందన్నారు. ఇది ప్రతి రోజూ తీసుకోవాల్సిన డైటరీ కాల్షియం యొక్క 100శాతం ఆర్‌డీఏ చేరుకోవడం గురించి వెల్లడిస్తుందన్నారు. ఈ విశ్లేషణ ఆధారంగా , వినియోగదారుల పూర్తి సమాచారంతో నిర్ణయాలను తీసుకోవడం సాధ్యమవుతుందని దీనితో పాటుగా వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 18002020240కు కాల్‌చేసి తమ కాల్షియం సంబంధిత సందేహాలనూ తీర్చికోవచ్చునని చెప్పారు.

# జివిఎంసి కమిషనర్‌ను కలిసిన సెంట్రల్ వాటర్ కమిషన్ టీమ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో చేపడుతున్న తాగునీరు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, మురుగునీటి శుద్ధి మొదలైన వాటి పనితీరును పరిశీలిం చేందుకు నగరానికి విచ్చేసిన సెంట్రల్ వాటర్ కమిషన్ టీమ్, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబును బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా సెంట్రల్ వాటర్ బోర్డు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి ప్రసాద్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ నీలిమా పాటితో భేటీ అయి నగరంలో అమలవుతున్న తాగునీరు సరఫరా, భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి చేయు విధానాన్ని వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ మురుగు నీటి శుద్ధ లాంటి పనులు ఏవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలించడానికి వచ్చామని, కమిషనర్ అన్ని వివరాలు తెలిపారని వాటి ఆధారంగా నగరంలో ప్రతి ప్రాంతానికి వెళ్లి ప్లాంట్‌ల నిర్వహణ ఏవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు పాల్గొన్నారు.


## PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri. Natti Kumar S/o. late. Venkata Rao,** aged about 48 years, Occ: Business, R/o. H.No: 2-9-76/1/2, plot No: 36, Machabollarum, Alwal Municipality, Medchal Malkajgiri District approached my client M/s. Shriram Finance Ltd Marredpally Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed **No: 3405/2018, dated 21.3.2018,** regd., by S.R.O., Visakhapatnam (R.O.) in his favour with my client towards secure the loan amount. If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

**SCHEDULE OF THE PROPERTY**

All that the an extent of 73.22 sq.yards or 61.47 sq.mtrs., being undivided and unspecified share out of the total extent of 2427 sq., yards or 2029.48 sq.mtrs., together with 1675 sq.feet, bearing flat No: 343 in Third floor, "R.K. Duplex" bearing D.No: 7-24-7/21, old Asst. No: 0201802242, New Asst. No: 3200077, Electricity S.C. No: 112204B504081512, constructed in plot No: 3, situated at Butch Layout covered by T.S. No: 972/2A1, 971/2A3, of Waltair Ward, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhaptnam District and Bounded by: **ENTIRE LAND:** North:- Plot No: 10 & 11 of Dutch House Layout, South:- Plot No: 2 of Dutch House layout, East:- Beach Road, West:- Plot No: 1 of Dutch House Layout. **FLAT:** Common Corridor, Open to Sky, Open to Sky, Flat No.342. **Measurements:** North: 209'.0" or 63.64 mtrs., South: 209'.0" or 63.64 mtrs., East: 104'.6" or 31.82 mtrs., West: 104'.6" or 31.66 mtrs.

**(N.V.RAMANA MURTHY)**
**Advocate**
1-2-218/15/2, Domalguda, Hyderabad,
**Phone: 9440142424**


# ఫియోమీ ఇండియా సౌరవ్ గంగూలీ ఫౌండేషన్ సిఆర్‌పై భాగస్వామ్యంతో కార్యక్రమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పిల్లలు తమ పాఠశాల విద్యను కొనసాగించి విద్యా విభజనను పూరించేలా ప్రోత్సహించడానికి ఈ చొరవ కార్యక్రమం లక్ష్యంగా చేసుకొంది. పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో అనుబంధ విద్య కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.షియోమీ ఇండియా ఎస్‌జీఎఫ్, సిఆర్‌పై జమ్మూ కాశ్మీర్ వంటి రాష్టలలో గ్రేడ్ 10నుంచి 11వరకు గుర్తించబడిన పిల్లలు కేంద్రములో నమోదు చేసుకోబడతారు, ఉపాధ్యాయులు సహచర గ్రూప్ చదువు సందేహాల నివృత్తి సెషన్లు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ సెషన్లను నిర్వహిస్తారు అవి పిల్లలను చదువు ఉన్నత విద్య కెరీర్ కొరకు సిద్ధం చేస్తాయి. భాగస్వామ్యముపై వా ఖ్యానిస్తూషియోమీ ఇండియా ప్రెసిడెంట్ బి మురళీకృష్ణ ఇలా అన్నారు. ఇండియా పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తునా ్నము. ఈ భాగస్వామ్యముతో మేము ఈ పిల్లల జీవితాలను నిర్మాణాత్మక రీతిలో ప్రృావపరచగల వాతావరణాన్ని ఏర్పారచాలని ఆశిస్తున్నాము.


## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోర్టు బ్రాంచ్ - 04341

శ్రమశక్తి భవన్, డిఎల్‌బి బిల్డింగ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001,
ఫోన్: 0891-2546792/2546791. ఇ-మెయిల్: ubin0804347@unionbankofindia.bank

### డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1) శ్రీ జగతపురావు ఉదయ్ శబరినాథ్, తండ్రి: జె.వి.ఎస్.ఆర్.ఆర్. ప్రసాద్ బాబు, డి.నెం 15-10-23, ఫ్లాట్ నెం-03, శ్రీ వెంకట నిలయం, కృష్ణానగర్, విశాఖపట్నం-530002, (2) శ్రీ జగత వి.ఎస్.ఆర్.ఆర్. ప్రసాద్ బాబు, తండ్రి: జె.వి.ఎస్.ఆర్.ఆర్. ప్రసాద్ బాబు, డి.నెం 15-10-23, ఫ్లాట్ నెం-03, శ్రీ వెంకట నిలయం, కృష్ణానగర్, విశాఖపట్నం-530002, (3) శ్రీ కట్టా నాగ మల్లేశ్వరరావు, తండ్రి: కె. చిన్న నాంచారయ్య, ఫ్లాట్ నెం-402, తేజ్ రెసిడెన్సీ, ఎండాడ పెట్రోల్ బంక్ దగ్గర, ఎండాడ, విశాఖపట్నం-530041.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా పోర్టు బ్రాంచ్ నందలి **శ్రీ జగతపురావు ఉదయ్ శబరినాథ్** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది 27.08.2022న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.10.2022 నాటికి క్రింద చూపిన విధముగా **రూ.14,83,641.23 (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోన్ | రూ. 15.00 లక్షలు | రూ. 14,83,641.23 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.14,83,641.23 (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు)** మరియు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం తేది. 02.09.2022 నుండి ఒప్పందపు రేటు నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**(మధురవాడ ఎస్ఆర్ఓ., డాక్యుమెంట్ నెం. 4996/2015, ప్రకారం శ్రీ జగతపురావు ఉదయ్ శబరినాథ్ పేరునగల ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం, మధురవాడ సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం రూరల్ మండలం, ఎండాడ గ్రామం, ఫ్లాట్ నెం. 3 (వివేకానంద నగర్), సర్వే నెం. 49/1, పట్టా నెం. 249, మొత్తం 455 చ॥గ॥ (380.38 చ॥మీ॥) విస్తీర్ణం స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 52.5 చ॥గ॥ లేదా 43.89 చ॥మీ॥ వాటాతో "తేజ్ రెసిడెన్సీ", 1వ అంతస్తు నందు 1530 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం, స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ కారు పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-202". **అపార్ట్‌మెంట్ హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 2 స్థలం, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 4 స్థలం, ఉత్తరం: చెట్టుపిల్లి అప్పలరాజు స్థలం. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు మెట్లు, లిఫ్ట్, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-201.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 15.11.2022, స్థలం: విశాఖపట్నం** **సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



## ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक

విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్,
విశాఖపట్నం, ఫోన్.0891-2568910

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.06-03-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.13-02-2023** నాటికి **రూ.29,66,835/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ఎలక్ట్రికల్స్ మరియు జనరల్ ఇంజనీరింగ్ వర్క్స్, ప్రొప్రయిటర్ : మగుబెహెర లక్ష్మి,** డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **హామీదారు : శ్రీ మగుబెహెర పాపారావు, తండ్రి : రమణ,** డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026.

రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : **అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి**

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & అవధి | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **శ్రీమతి మగుబెహెర లక్ష్మి గారికి చెందిన ఆస్తి.** విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కర్నవానిపాలెం, కణితి గ్రామం వద్ద ఎస్.నెం.218/22బిలోని 236.11 చ॥గ॥లు లేదా 197.419 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు: తూర్పు** : 12 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : టార్‌కెమ్ రాకేష్ పోర్వాల్ గారి ప్రహరీ గోడ, **ఉత్తరం** : స్టీల్ ప్లాంట్ రోడ్డు దారి, **దక్షిణం** : ఎస్. వెంకటరావు గారి ఇల్లు. | రూ. 88,54,000/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 8,85,400/- (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) | **06-03-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG21** | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.05.03.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ **(www.mstcecommerce.com)** నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. **033-22901004** మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 15-02-2023 ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం

## గాయత్రీలో ఆవిష్కార్-2023 ప్రారంభోత్సవ వేడుకలు



పీఎం పాలెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గాయత్రీ విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్సెస్ (అటానమస్) కళాశాల రుషికొండ ప్రాంగణంలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రాంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వారు నిర్వహిస్తున్న మూడు రోజుల విద్యార్థి సదస్సు ఆవిష్కార్-2023 ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ డా.టి.అనిల్‌కుమార్ హాజరయ్యారు. తన ప్రసంగంలో ఇన్నోవేషన్ ప్రాధాన్యతను, ఇన్నోవేషన్ వాలీ చేస్తోన్న కార్యక్రమాలను, గ్లోబల్ సమ్మిట్ విషయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి డా.బి. కె.సాహూ మాట్లాడుతూ పేటెంట్, ఇన్నోవేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ విద్యాపరిషత్ జాయింట్ సెక్రటరీ డి.కామేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా.ఎస్.రజని, సిఎస్ఈ విభాగాధిపతి డా.ఎన్.వి. రమణమూర్తి, డైరెక్టర్ డా.బి.వి.రమణమూర్తి పాల్గొన్నారు. ఈ మూడు రోజుల సదస్సులో జరిగే కార్యక్రమాలను జి.కళ్యాణ చక్రవర్తి వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ కాలేజీ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్సెస్ (అటానమస్) కళాశాల, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ మధ్య ఎంఓయు ఒప్పందం జరిగింది.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన డిప్యూటీ సిఎం బూడి



మాడుగుల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని ఆర్లి గ్రామానికి చెం దిన బొలెం ఎర్రా పాత్రుడు అనా రోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్‌కు తారువలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా రూ.44వేలు మంజూరు కావడంతో చెక్కును సంబంధిత వ్యక్తికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు బుధవారం కోటపాడులో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పోస్టర్ ఆవిష్కరించిన బూడి



మాడుగుల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరులోని వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం తారువ క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు చింతా వెంకటనారాయణమూర్తి, గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు, పడాల అప్పలరాజు, రాపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

## 18న అక్కమ్మ పేరంటాల తీర్థ మహోత్సవం



మాడుగుల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాడుగుల మండలం కాశీపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అక్కమ్మ పేరంటాల అమ్మవారి తీర్థ మహోత్సవం ఈనెల 18న నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ బుధవారం తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం 6గం.ల నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు ముక్కులు సమర్పించుకుంటారని తెలిపారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం మేడిశెట్టి జగన్నాథ స్వామి కుటుంబ సభ్యులు సహకారంతో నిర్వహించినట్టు తెలిపారు. ఎం.కోడూరు వాసవి క్లబ్ సహకారంతో సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి ప్రజలంతా ఈ తీర్థ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయానికి పైలా విరాళం



మాడుగుల ఫిబ్రవరి15 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలంలోని సీతమ్మపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీమరిడిమాంబ అమ్మవారి ఆలయానికి తెలుగుదేశంపార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు రూ.25వేలను విరాళంగా అందచేశారు. త్వరలోనే ప్రతిస్థాపన జరగనున్న ఆలయానికి పైలా విరాళమివ్వడంపట్ల కమిటీ వారు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కాన సింహాచలమ్మ, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కర్రి నాయుడు, జంపాన సత్యం, సిరికి లక్ష్మి, పోతల దేముడమ్మ, కర్రి లక్ష్మి, జక్కాన సత్యనారాయణ పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలను దర్శించిన కళాశాలల ప్రిన్సిపల్




అరకులోయ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు అరకు వ్యాలీ నందలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలల సిబ్బంది, ప్రిన్సిపల్ డా.సిహెచ్. రామకృష్ణ, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె. పద్మలత అరకువ్యాలీ నందలి జూనియర్ కాలేజీలను దర్శించి చదువుతున్న విద్యార్థులకు అరకు వ్యాలీ నందలి రెండు డిగ్రీ కళాశాలలలో కోర్సులు, వసతులు, లేబోరేటరీలు, లైబ్రరీ, క్రీడా విశేషాలను తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజీ విద్యార్థులు త్వరలో జరగబోయే ఆన్‌లైన్ అడ్మిషన్లలో వివిధ డిగ్రీ కోర్సులకు డిగ్రీ కళాశాలలలో హెల్ప్ డెస్కుల ద్వారా అప్లికేషన్లు ఉచితంగా పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ ఇంటర్ విద్యా తర్వాత విద్యార్థులందరూ ఉన్నత విద్యను కొనసాగించాలని తెలియజేస్తూ ఈ నెల 17న డిగ్రీ కళాశాలలను అందరు విద్యార్థులు సందర్శించి, కోర్సులు వసతుల గురించి తెలుసుకోవాలని, జూనియర్ కాలేజీల సిబ్బంది సహకరించాలని కోరారు.

## సీతంలో ధంసప్ పాప ఆల్బమ్ పాట విడుదల కార్యక్రమం




మాధవధార, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ధంసప్ పాప ఆల్బమ్ పాట విడుదల కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి సీతం కళాశాల డైరెక్టర్ డా.ఎం. శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆల్బమ్ పాటని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శశిభూషణ్ రావు మాట్లాడుతూ ఈ ఆల్బమ్ పాట చిత్రీకరణతో పాటు ఈ విడుదల కార్యక్రమం కూడా సీతం కళాశాలలో జరిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు. సంగీత దర్శకులు, నృత్య దర్శకుడు, దర్శకుడు ఈ పాటని చక్కగా తీర్చి దిద్దారని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి. రామ్మూర్తి మాట్లాడుతూ సీతం కళాశాల విద్యతో పాటు విద్యార్థులలో గల ప్రతిభను కూడా ప్రోత్సహిస్తుందని అన్నారు. నృత్య దర్శకుడు రితిక్ మాస్టర్ మాట్లాడుతూ ఈ పాట కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడటం వలన ఇంత అద్భుతంగా చూపించ గలిగామని అన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా ఈ కళాశాలలో చిత్రీకరించుటకు, విడుదల చేయడానికి అనుమతినిచ్చినందుకు కళాశాల డైరెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు. సంగీత దర్శకులు ప్రియతం భరద్వాజ్ మాట్లాడుతూ ఒక ఇంజనీర్ అనుకుంటే ఏదైనా సాధించగలడు అని తెలుపుతూ తను కూడా ఇంజనీరింగ్ విద్యార్థినే అని చెప్పారు. డైరెక్టర్ అనిల్ గాంధీ మాట్లాడుతూ తాను చదువుకున్న ఈ ఇంజనీరింగ్ కళాశాలలోనే ఉద్యోగం చేస్తూ ఈ కళాశాలలోనే ఈ పాటని విడుదల జరిపిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ యూట్యూబ్‌లో ఆర్.డి.ఎస్.ఛానల్‌లో ఈ పాటని వీక్షించవచ్చని తెలిపారు. ధంసప్ పాప ఆల్బమ్ పాట గాయకుడు ప్రశాంత్, హీరో శివ, హీరోయిన్ ధనశ్రీ, సహాయకుడు రామ్, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్.వెంకటలక్ష్మీ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వార్డు నెం.51లో మాధవ స్వామి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో హౌస్ ట్యాక్స్, 16ఎ సర్వే తదితర అంశాలపై మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణ

## విద్యుత్ స్తంభం పడి మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



హుకుంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

హుకుంపేట మండలంలోని కుర్రాడ బొడ్డపొట్టు గ్రామంలోనిగల ఎంపీపీ పాఠశాలలో ఆరు బయట విద్యను అభ్యసిస్తున్న తరుణంలో పక్కనున్న జీలుగుచెట్టు విద్యుత్ స్తంభంపై పడటంతో విద్యుత్ స్తంభం విరిగి విద్యార్థులపై పడింది. ఈ సంఘటనలో ఒకటో తరగతి చదువుతున్న తూబూరి ధర్మిత అనే విద్యార్థిని మరణించింది. ఈ విషయం తెలుసుకున్న అరుకు నియోజక వర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ బుధవారం గ్రామానికి చేరుకుని సంఘటన జరిగిన పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడుతూ దుర్ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ప్రభుత్వపరంగా అందవలసిన తక్షణ సాయం ప్రకటించి ఆదుకోవాలని కోరడంతో స్పందించిన కలెక్టర్ ముందస్తు తక్షణసాయంగా రూ.50వేలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రజా ప్రతినిధులు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న మహిళలకు వివిధ రకాల పోటీలు



నర్సీపట్నం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మార్చి 8న, స్టార్ వనిత, పరిపూర్ణ మహిళ అనే రెండు విభాగాల్లో మహిళలకు పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షురాలు, నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, ప్రోగ్రాం కన్వీనర్ దేవాడ సత్యనారాయణ తెలియజేశారు. ఈ పోటీలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆవిష్కరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి 8వేలు, తృతీయ బహుమతి రూ.6వేలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా మహిళలకు ఆటల పోటీలు క్విజ్ పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలందరికీ బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శారద, ఏఎలప్పురం సర్పంచ్ లోచల సుజాత, బాల వినాయక దేవస్థానం చైర్మన్ అరుణ, కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, వైసిపి టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, వైసిపి నాయకులు యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా కుంటుపడిన పారిశుధ్యం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ అవినీతికి నిలయంగా మారిందని, మూడు నెలలుగా పారిశుధ్యం కుంటుపడిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎక్కడా పారిశుద్య పనులు చేపట్టని పరిస్థితి ఉందన్నారు. పారిశుధ్యం పనులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పారిశుద్ధ్యం మెరుగుపర్చడంలో లేదని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న నగదును ఏమి చేస్తున్నారో మున్సిపాలిటీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నర్సీపట్నంలో అనధికార భవన నిర్మాణాలకు కమిషనర్ ప్రోత్సహిస్తూ అనుమతులు ఇస్తున్నారన్నారు. జనసేన కౌన్సిలర్ సొంత నిధులతో వార్డులో పారిశుధ్య పనులు చేయించాల్సిన పరిస్థితి. ఉందన్నారు. గత మూడు నెలలుగా చెత్త ఎత్తే వాహనంకు డీజిల్ లేదని చెప్పి చెత్తను ఎత్తడమే మానేశారన్నారు. మున్సిపాలిటీ అవినీతికి నిలయంగా మారిందన్నారు. గతంలో మున్సి పాలిటీలో జరిగిన అవినీతిపై కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా స్పందించాలని లేకుంటే ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జనసేన పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ మూడు నెలలుగా మున్సిపాలిటీలో ఎక్కడా పారిశుధ్య పనులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. చెత్త ఎత్తే వాహనంకు డీజిల్ లేని కారణంగా పనులు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ప్రజలు కట్టే ట్యాక్స్‌లను కమిషనర్ పందికొక్కుల్లా తినేస్తున్నారని ఎద్దేవా చేశారు. తన వార్డులో సొంత నిధులతో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలో పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు కొత్తకోట రామశేఖర్, వేగిశెట్టి శ్రీనివాస్, మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్ గెలుపు కోసం కృషి చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపిపిలు, సచివాలయ కన్వీనర్లు, వైసిపి మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులంతా వైసిపి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, తమరాన అప్పలనాయుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, నియోజకవర్గ ఎంపిపిలు, జెడ్పీటీసీలు, మండల పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజలే వైసీపీ గృహ (రధ)సారదులు :ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వానికి, వైసీపీ పార్టీకి ప్రజలే గృహసారథులు అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. బుధవారం మండలంలోని గోకులపాడు గ్రామంలో గల తులసి కల్యాణ మండపంలో జరిగిన గృహ సారధుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంతో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజల్లోకి వెళ్లి మనం జగనన్న ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన తీరును వివరించాలని, మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రజలకు మరింత చేరువై 2024 ఎన్నికల్లో మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్ష టిడిపి పార్టీకి ఎల్లో మీడియా రథసారథులు అని, ప్రభుత్వంపైలేని పోనీ ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాబట్టి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువయ్యి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చింతల పూడి వెంకటరామయ్య మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందని, రానున్న కాలం ప్రతి ఒక్కరికి ఎంతో విలువైనందున ప్రతీ ఒక్కరు కష్టపడి పార్టీకోసం శ్రమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, నూకి నాయుడు, శ్రీపతిరాజు, మాతా గురునాధ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొమ్ము లాగి తినడమే జగన్ లక్ష్యం

### మందుషాపుల్లో ఫోన్ పే, గూగుల్ పే ఎందుకు లేవు -గడపగడప అంటే రెండేళ్లకు వెళ్లి వెళ్లిపోవడం కాదు -ప్రజల సమస్యలు పరిష్కారం చేయలేని ఈ వైసీపీ ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్పాలి -పాడేరు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు రాజమండ్రి నారాయణ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



జి.మాడుగుల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రజలు కాయ కష్టంతో నాలుగు డబ్బులు తెచ్చుకుంటే అది జగన్ మందు షాపులు ద్వారా ప్రజల ఖజా నాలు ఖాళీ చేయిస్తున్నారని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరి శీలకులు రాజమండ్రి నారాయణ అన్నారు. బుధవారం జి.మాడుగుల మండలం వంజారి పంచాయితీ కొత్తూరు పాడు గ్రామం గడుతురు పంచాయితీ పచ్చనపల్లి గ్రామాల్లో జి.మాడుగుల మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారా యణ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గిరిజన ప్రజల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి రాష్ట్రమంతా అమ్మఒడి రైతు భరోసా చేయూత తదితర పథకాలు పెట్టి ఈ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో పంచుతున్నారని ఆరోపించారు.

## ఘనంగా దుర్గంబిక అమ్మవారి తీర్థం కోసం



చోడవరం ఫిబ్రవరి15 ప్రభాతవార్త

చోడవరం మండలం శ్రీరాంపట్నం గ్రామంలో బుధవారం శ్రీ దుర్గాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్తులు అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గుర్ర పందాలు, కబడ్డీ పోటీలు, కోలాటం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. రాత్రి సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ఉపాధ్యాయులు వార్షిక ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ సూచన



చింతపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఏడాదికి సంబంధించిన వార్షిక ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి పనసల బాల వీర వెంకట వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని పాత కిన్నెర్ల, తురుతుంపాడు మండల పరిషత్ పాఠశాలలను సందర్శించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి వార్షిక ప్రణాళిక ఉండాలని, పాఠ్య ప్రణాళిక ప్రకారం విద్యాబోధన చేపట్టాలని, ఉపాధ్యాయులు రోజువారి మూమెంట్ (డైరీ) ఉండాలని, సాధన పుస్తకాలు విద్యార్థులచే దిద్దుబాట్లు ప్రతిష్టంగా అమలు పరచాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూదరాళ్ళ మునిబాబు, కూడా చెల్లయమ్మ, మర్రి పద్మ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన స్టేట్ లిప్ అబ్జర్వర్



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

బుధవారం స్టేట్ లిప్ అబ్జర్వర్ ఎన్.తిరుపతి నాయుడు, యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భీమునిపట్నంను ఉదయం 8:30గం.కు సందర్శించారు. పాఠశాల అసెంబ్లీ జరుగు విధానాన్ని పరిశీలించారు. 6 నుంచి 8 తరగతుల విద్యార్థుల లిప్ ప్రోగ్రాం పాఠశాలలో జరుగు విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు లిప్ తరహాలో లెసన్ ప్లాన్స్ రాశారో లేదో పరిశీలించారు. పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితోపాటు పాఠశాల హెచ్.ఎమ్. ఎం.శివరాణి ఉన్నారు.

## పంచాయితీలకు బ్లీచింగ్ పంపిణీ




భీమునిపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

భీమిలీ మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీ యాజమాన్యం బుధవారం తూడెం పంచాయితీ, చెరుకుపల్లి పంచాయితీలకు రూ.20,904 విలువ గల 16 బస్తాలు బ్లీచింగ్ పౌడర్, 24 బస్తాలు సున్నం పౌడర్‌ను పంచాయితీల్లో పారిశుధ్యాన్ని పరిస్థితులను మెరుగు పరచడానికి వీటిని అందించామని దివీస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూడెం సర్పంచ్ గాలి నర్సయ్యమ్మ, చెరుకుపల్లి సర్పంచ్ రిక్క దుర్గాలమ్మలకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయితీల సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు, దివీస్ ప్రతినిధులు ఇఎస్.నాగరాజు, కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బోనిలో పొలంబడి కార్యక్రమం



ఆనందపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బోని గ్రామ పంచాయితీలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పొలంబడి ప్లాట్‌లను రైతులతో కలిసి ప్రాంతీయ పరిశోధన స్థానం, అనకాపల్లి నుండి విచ్చేసిన శాస్త్రవేత్తల బృందం వరి పంటలను పరిశీలించారు. వరి పంటలో పొటాష్ లోపంను గమనించారు. రైతులు వరి చిరుపొట్ట దశలో ఏకరానికి 25కేజీ యూరియా, 20 కేజీలు పొటాష్ కలిపి వెయ్యాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి వారు జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికార కే.అప్పలస్వామి, ఏడిఏ సి.హెచ్. సుబ్రహ్మణ్యం, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి నాయక్, ఆనందపురం వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ, శాస్త్రవేత్తలు డా.విశాలాక్షి, డా.గౌరీకుమారి, డా.శిరీష స్థానిక వి.ఏ.ఏ.లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఊరటగా జగనన్న పాలనలోనే భీమిలి ఎమ్మెల్యే అవంతి



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట జగనన్న పాలనలో లభించిందని వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించాలని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మహారాజుపేట జంక్షన్‌లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైస్సార్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగస్తులను చంద్రబాబు నాయుడు హింసించేవాడని రాత్రి 10గం.ల వరకు పని చేయించే వారని, సెలవు రోజుల్లో కార్యక్రమాలతో అప్పుడు ఉద్యోగులు విసుగు చెందారన్నారు. జగనన్నపాలనలో ఉద్యోగులు సాయంత్రం 5:30కి ఇంటికి చేరుకుంటున్నారని, సెలవు రోజుల్లో కుటుంబంతో హాయిగా ఉంటున్నారని అన్నారు. ప్రతి సర్పంచ్ తన పరిధిలో ఓట్లు జాగ్రత్తగా పార్టీకి వేయించాలని చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఓటర్ లెక్కింపు జరుగుతుందని చెప్పారు. ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ఓటరు ఇంటికెళ్లి వైఎస్ఆర్‌కు ఓటు పడే విధంగా అభ్యర్థించాలని అన్నారు. మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ విద్యావంతులు ఓట్లు మనకు అనుకూలంగా మార్చుకోవడంలో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపీపీ వాసు రాజు, జడ్పిటిసి గాడు వెంకటప్పడు, ఆనందపురం ఎంపీపీ మజ్జి వెంకటరావు, పద్మనాభం ఎంపీపీ రాంబాబు, కె.వరహాలరాజు, కోరాడ వెంకటరావు, బంక సత్యం, గాడు శ్రీను, బోని బంగారు నాయుడు, అక్రమాన్ని రామునాయుడు, కొప్పల ప్రభావతి, జి.మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 18న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

భీమిలి బ్రహ్మగిరిపై శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 18న మహాశివరాత్రిని పురస్కరించుకుని కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని విశ్వబ్రాహ్మణ సంఘం భీమిలి అధ్యక్షులు యానాపు శ్రీనివాసరావు చెప్పారు. 18న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మాతా గోవింద మాంబ శాంతి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ ధర్మకర్త యేచ్చర్ల వీర వెంకట వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు దనాల కోట శ్రీనివాస శ్రీరామచంద్రమూర్తి, సంగం పెద్దల ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, ఎంపీపీ దంతులూరు వాసురాజు, జడ్పిటిసి గాడు వెంకటప్పడు, ముత్తంశెట్టి మహేష్, డి.శైలేందర్ రెడ్డి, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కోరాడ రాజబాబు, యరబాల కృష్ణవేణి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



రంపచోడవరం/దేవీపట్నం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఈనెల 10న దేవీ పట్టణ మండలం ముసినీగుంట బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కనేం ఈశ్వరి దేవి అనారోగ్య కారణం వలన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోవడం జరిగిందని వారి కుటుంబానికి రంపచోడవరం ఐటీడీఏ నుండి రూ.50వేలు మృతురాలి తల్లిదండ్రులైన కానీ చిన్నారావు, తల్లి సన్యాసమ్మకు కచ్చులూరు ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లి నగదు అందజే యడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరేటర్ సిహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధ వారం దేవీ పట్టణ మండలం కచ్చులూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవీపట్నం మండలం ముసిని గుంట గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కానేం ఈశ్వరిదేవి ఈనెల పదవ తారీఖున అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగిందని అదేవిధంగా వారి తల్లిదండ్రులను ఆదుకునే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే రూ.50వేలు మంజూరు చేయడం జరిగింద ని అదేవిధంగా మృతురాలు తల్లిదండ్రుల వద్దకు వెళ్లి రూ.50వేలు నగదు రూపంలో అంద జేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ ప్రసాద్, ముసిని కుంట బాలికల ప్రధానోపా ధ్యాయురాలు బి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

## - హైదరాబాద్ ఆర్‌బిఐలీడ్ డిస్ట్రిక్ట్ అధికారిణి పూర్ణిమ



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక క్రమశిక్షణ ఆర్థిక సంక్షోభసమయంలో సహాయం చేస్తుందని హైదరాబాద్ ఆర్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారిణి పూర్ణిమ తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలు,బ్యాంకింగ్ మార్గదర్శకాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ విధానంలోని సైబర్ సేఫ్టీ పద్దతులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం వివిధ శాఖల అధికారులతో తిరుపతిలోని శ్వేత భవనంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు.

తిరుపతి ఆర్‌బిఐ హెడ్ సుభాష్ వివిధ ఆర్థిక, సైబర్ నేరాల గురించి హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదన్నారు.

ఆన్‌లైన్ గేమ్‌ల బారిన పడవద్దని, అనధికార లోన్‌యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి తెలియజేశారు. ఆర్‌బిఐ అధికారి ఎల్ఎంనాయుడు మాట్లాడుతూ బాలికల కోసం ఉద్దేశించిన సుకన్య సమృద్ధి యోజన(21 సంవత్సరాలవరకు), ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన18-50 సంవత్సరాల పౌరులకు వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్వేత డైరెక్టర్ ప్రశాంతి,టిటిడి ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

## - జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



జెఆర్‌సి, విశ్వభారతి మెగా ఫెస్ట్ సభలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విలువలతో కూడిన విద్యాభ్యాసంతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బంగారు భవిషత్తును సాధించుకోవాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం జరిగిన జెఆర్‌సి, విశ్వభారతి మెగా ఫెస్ట్‌లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్ ఉదయభాను, విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జెఆర్‌సి, విశ్వభారతి విద్యాసంస్థలు జగ్గయ్యపేట ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంశించారు. ప్రతిభ కనపర్చే విద్యార్థులకు ఎంతో విలువైన బహుమ తులను అందజేస్తూ ప్రోత్సహిస్తున్న తీరు స్ఫూర్తిదా యకమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తి లాభాపేక్షతో కాకుండా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియం, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్య తదితర పథకాలను అమలు చేయటంతోపాటు నాడు, నేడు ద్వారా పాఠశా లల రూపురేఖలను మార్చివేసి విద్యారంగంలో సంస్కృ రణలు చేపట్టారన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యా ర్థులకు కళా శాల యాజమాన్య చైర్మన్ రంగాపురం నరసింహారావు తలిదండ్రుల జ్ఞాపకార్థం బంగారు పతకాలను, ప్రశంశా పత్రాలను విప్ ఉదయ భాను చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, తన్నీరు నాగేంద్ర, కళాశాల చైర్మన్ రంగాపురం నర సింహారావు, కార్యదర్శి పెనుగొండ రాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి అబ్బులు, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌డైరెక్టర్ రాజు, వైఎస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో నారా లోకేష్ పాదయాత్ర

### - మార్చి 09, 10 తేదీలలో కొక్కంటి క్రాస్ వద్ద జిల్లాలోకి ప్రవేశం

### - మడకశిర, హిందూపురం, రాయదుర్గం మినహా అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర

### - దాదాపు 35 రోజులు జిల్లాలో లోకేష్ పాదయాత్ర



**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి యువనాయకుడు నారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్రకు రూట్ మ్యాప్ రూపొందించే పనిలో టిడిపి నాయకులు ముళ్లగుళ్లాలు పడుతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా రోజువారి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు ఆ పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. మొదట్లో కదిరి నియోజకవర్గానికి సంబంధించి రూట్ మ్యాప్‌ను విడుదల చేసే పనిలో టిడిపి నేతలు సమాలోచన చేస్తున్నారు. మార్చి 9, 10 తేదీల్లో కొక్కంటి క్రాస్ వద్ద అనంతపురం జిల్లాలోకి లోకేష్‌పాదయాత్ర ప్రవేశించే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా నుంచి కొక్కంటి క్రాస్ మీదుగా సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించి మొదట్లో కదిరి శాసనసభ నియజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోనున్నారు. వివిధ వర్గాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోనున్నారు. జనవరిలో కుప్పం నియోజకవర్గం నుంచి యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో పర్యటిస్తూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలపైన ధ్వజమెత్తారు. సీఎం జగన్‌పై విమర్శలు గురిపిస్తున్నారు. లోకేష్ పాదయాత్రపై టీడీపీ శ్రేణుల్లో మంచి స్పందన లభిస్తోందని, టీడీపీ వారు సంతోషంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని ఇటు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ నేతలు, అటు అనంతపురం జిల్లా టీడీపీ నేతలు భారీ సన్నాహాల్లో ఉన్నారు. సత్యసాయి జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుకాలవ శ్రీనివాసులు నేతృత్వంలో లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు భారీ సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 35 రోజులపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర కొనసాగే అవకాశం ఉంది. మడకశిర, హిందూపురం, రాయదుర్గం శాసనసభ నియోజకవర్గాలు మినహా, మిగతా 11 శాసనసభ నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్ర కొనసాగే విధంగా వ్యూహరచన చేస్తున్నారు. కొక్కంటి క్రాస్ వద్ద మార్చి 9, 10 తేదీల్లో కదిరి నియోజకవర్గంలోకి ప్రవేశించిన తర్వాత పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ, రాప్తాడు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, అనంతపురం, తాడిపత్రి నియోజకవర్గాల మీదుగా లోకేష్ పాదయాత్ర కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర ముగిసిన తర్వాత కర్నూలు జిల్లాలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎలా కొనసాగుతుంది.. ప్రజల నుంచి ఏ విధంగా స్పందన ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో ట్రిప్లింగ్‌పనులు

## - వివిధ ప్రాంతాల వారీగా దారిమళ్లించిన రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట-బల్హార్ష గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో మకోడి-విరూర్‌ల మధ్య యుద్ద ప్రాతిపదికన జరుగుతున్న 14 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌కు అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ సాంకేతిక పనులు జరుగుతున్నందున, రైల్వే శాఖ ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మరికొన్ని రైళ్లను వివిధ ప్రాంతాల మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 15 నుంచి 24 వరకు వశాఖపట్నం-న్యూ ఢిల్లీ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20805/06 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 23 తేదీల్లో విశాఖపట్నం-గాంధీధాంల మధ్య తిరిగే నెంబర్ 20803 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 19న గాంధీధాం నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 20804 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 19న పూరి ను ంచి ఓఖా వెళ్లే నెంబర్ 20819 ఎక్షప్రెస్‌ను, ఈ నెల 15, 22 తేదీల్లో ఓఖా నుంచి పూరి బయల్దేరే నెంబర్ 20820 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విజయగరం, రాయగడ్, తిత్లాఘుర్, రాయపూర్, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి హిసర్ వెళ్లే నెంబర్ 22737 ఎక్స్‌ప్రెస్‌ను, హిసర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 22738 ఎక్స్‌ప్రెస్ రైళ్లను వికారాబాద్, పర్లి, వైద్యనాథ్, పూర్ణా, అకోలల మీదుగా మళ్లించారు. ఈ నెల 17, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 07256 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15, 20, 22 తేదీల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 03253 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈనెల 16, 23 తేదీల్లో సుభేదార్ ఘంజ్ నుంచిసికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 04121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను వికారాబాద్, పర్లి వైద్యనాథ్, పూర్ణా, అకోలా, వార్ధా, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 24 తేదీల్లో చెన్నై-అహ్మదాబాద్-చెన్నైలకు బయల్దేరే నెంబర్ 12656/57 ఎక్స్‌ప్రెస్‌లతోపాటు, ఈ నెల 18న చెన్నై ఎగ్మోర్ నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 22663 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15, 21 తేదీల్లో జోధ్‌పూర్ నుంచి చెన్నై ఎగ్మోర్ వెళ్లే నెంబర్ 22664 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 18న ధర్కి బాలాజీ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 09715 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను పెద్దపల్లి, నిజామాబాద్, పూర్ణా, అకోలల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 12791 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 15, 23 తేదీల్లో దానాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12792 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 18, 19, 21, 23 తేదీల్లో రేణిగుంట నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 00761, ఈనెల 16, 18, 20, 21, 23 తేదీల్లో హాజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంటలకు బయల్దేరే నెంబర్ 00762 దూద్ దూరంతో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15, 22 తేదీల్లో హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్07255, ఈ నెల 17, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి సుబేధార్ ఘంజ్‌కు బయల్దేరే నెంబర్ 04122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20న బెంగుళూరు నుంచి పాటలీపుత్రకు బయల్దేరే నెంబర్ 22352 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20న, చెన్నై నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12612 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15ను గోరఖ్ పూర్ నుంచి కొచ్చిన్ వెళ్లే నెంబర్ 12511 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మేడ్చల్, నిజామాబాద్, ముద్ఖేడ్, ఆదిలాబాద్, మజ్రీల మీదుగా మళ్లించారు. ఈ నెల 18, 21 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి తుగ్లకాబాద్ వెళ్లే నెంబర్ 00629 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15, 18, 22 తేదీల్లో తుగ్లకాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 00630 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మెల్పక్కం, రేణిగుంట, సులేహాల్లీ, వికారాబాద్, పర్లి వైద్యనాథ్, పర్భని, ఔరంగబాద్, మన్మాడ్, ఖండ్వా, ఇటార్సిల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 22 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి శనేఢ్వాల్‌కు బయల్దేరే నెంబర్ 00633, ఈ నెల 21న శనేఢ్వల్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 00634, ఈ నెల 15, 19, 22 తేదీల్లో రాయపురం నుంచి పటేల్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 00653, ఈ నెల 15, 18, 22 తేదీల్లో పటేల్ నగర్ నుంచి రాయపురంకు యబల్దేరే నెంబర్ 00654 రైళ్లను జోలార్‌పేట, మెల్పక్కం, రేణిగుంట, సులేహాల్లీ, వికాబాద్, పర్లి, వైద్యనాథ్, ఔరంగాబాద్, పర్భని, మన్మాడ్, ఖండ్వా, ఇంటార్సిలమీదుగా మళ్లించారు. ఈ నెల 15, 17, 18, 19, 20, 22, 24 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12649 ఎక్స్‌ప్రనెస్ రైలును,

ఈ నెల 16, 18, 19, 20, 21, 23 తేదీల్లో హాజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ బయల్దేరే నెంబర్ 12650 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22 తేదీల్లో యవశ ంతపూర్ నుంచి గోరక్‌పూర్ వెళ్లే నెంబర్ 22534, ఈ నెల 20న గోరఖ్‌పూర్ ఋంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22533 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 18న యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లా వెళ్లే నెంబర్ 12213 ఎక్స్‌ప్రెస్ రైలును,

ఈ నెల 20న బెంగుళూరు నుంచి గోరక్ పూర్ వెళ్లే నెంబర్ 12592 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 18న ఘోరఖ్ పూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12591 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 21న గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 15023 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ధర్మవరం, గుంతకల్లు, వాడి, ఖండ్వా, ఇటార్సీల మీదుగా మళ్లించారు.



# సీఆర్‌ఎస్‌లో అగ్ని ప్రమాదం

## డబుల్ డెక్కర్ కోచ్‌లో మంటలు

**రేణిగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట(తిరుపతి) సీఆర్‌ఎస్‌లో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాలు ఇలా... సీఆర్‌ఎస్(రైల్వే కోచ్ రిపేరు వర్క్‌షాపు)లో డబుల్ డెక్కర్ కోచ్ మరమ్మతులు గురి కావడంతో మరమ్మతులు చేయడానికి తీసుకొచ్చారు. మరమ్మతుల్లో భాగంగా కోచ్‌కు వెల్డింగ్ చేస్తుండగా మంటలు వ్యాపించాయి. భోగిలోని సీట్లకు మంటలు వ్యాపించాయి. వెంటనే సిబ్బంది, అధికారులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాద విషయాన్ని అధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.

# వైఎస్సార్సీని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చింది

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**రాజమహేం ద్రవరం బ్యూరో 15 ఫిబ్రవరి ప్రభాతవార్త:** వైఎస్సార్ అదికార పార్టీని ఇంటికి పంపిచాల్సిన సమయం వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుదవారం తూర్పుగోదావరి జిల్లాలో రోడ్‌షోలో పాల్గోన్న అయన మధురపూడి విమానాశ్రయం నుంచీ గోకవరం మీదుగా జగ్గంపేట రోడ్‌షోగా వెళ్ళారు. అనేక కూడళ్ళలో ప్రజలను అబిమానులను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గోకవరం ప్రదాన కూడలిలో అయన మాట్లాడుతూ అదికార పార్టీని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందని, సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ ప్రసం గించారు. ఫ్యానుకు ఒటేస్తే ఫ్యానుకు ఉరేసుకోవాల్సిన పరిస్తితి ఏర్పడిందని ఈ పాలనలో ఎవరికీ మనస్సాంతి, స్వేచ్చ లేదని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీని ఇంటికి పంపుతామని అన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ ప్రజల్లో అదికార పార్టీ వల్ల



జరుగుతూన్న నష్టం ఇది అంటూ పదకాలు అమలు చేయటంలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రదాన రహదారులపై మాజీ ముఖ్యమంత్రి కోసం ప్రజలు ఎదురుచూడగా విమానాశ్రయం నుంచీ రోడ్‌షో కోనసాగింది. ఈ రోజు కార్యక్రమాలు ముగిసిన అనంతరం జ్యోతుల నెహ్రూ క్యాంపుకార్యాలయంలో జగ్గంపేటలో ఉండి మరునాడు ఉదయం తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ జిల్లాల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోన్ని చోట్ల విగ్రహాలకు మళ్ళీ వచ్చినప్పుడు పూలమాలలు వేస్తానని రోడ్‌షోలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా పార్టీ అద్యక్షులు జ్యోతుల నవీన్, పైలా శ్రీనివాస్ బారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అబిమానులు పాల్గోని చంద్రబాబుకు స్వాగతం పలికారు.

# 33 మంది మావోయిస్టుల లొంగుబాటు

## ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌కు ఎదురు దెబ్బ - ముగ్గురిపై మూడు లక్షల రివార్డు - సుకుమా జిల్లాలో ఘటన



పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టులు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మహారాష్ట్రపోలీసులు ఉమ్మడి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం కాస్తా సన్నగిల్లిందని పోలీసులు అంటున్నారు. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో తలదాచుకుని ఉన్నతాధికారుల మాట, మరోపక్క సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రోజురోజుకు మావోయిస్టులపై పోలీసులు పై చేయి సాగిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం ఏదో ఒక చోట ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. మరో అడుగు ముందుకు వేసి ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లకుండా వారిలో చైతన్యం తీసుకువస్తున్నారు. ఆదివాసీల కోసం అక్కడి ప్రభుత్వం(పోలీస్) లోన్ వర్రా వంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అమాయక ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులు కాకుండా చూడటంతోపాటు ఇప్పటికే ఉద్యమంలో ఉన్నవారిని ఇంటికి పిలిపించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. మావోయిస్టు పోలీసుల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంలో ఎందరో ఆదివాసీలు ఆసువులు బాసారు. తాజాగా పోలీసులు చేపట్టిన లోన్ వర్రా కార్యక్రమానికి ఆదివాసీలు వడివడిగా ఆకర్షితులౌతున్నారు. తాజాగా గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా పోలీసుల ఎదుట ముప్పై మూడు మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో రూ. 3లక్షల రివార్డు ఉన్న ముగ్గురు మావోయిస్టులు ఉండటం గమనార్హం. వీరందరి లొంగుబాటును గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసి వీరి లొంగుబాటుకు సంబంధించిన వివరాలను సుకుమా పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించి ఎవరూ ఉద్యమంలో పాల్గొనవద్దని మావోయిస్టు ఉద్యమంలో సాదించేది ఏమిలేదని ప్రాణాలు పోగొట్టుకోవద్దని గిరిజనులకు హితబోదచేసారు. శబరి దళ కమాండర్‌ను సందీప్‌ను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని లేదంటే రెండు రాష్ట్రాల అధికార పార్టీ నేతలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. పార్టీ పనిమీద వెళ్లిన శబరి దళ కమాండర్ కామ్రేడ్ సందీప్‌ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు కామ్రేడ్ సందీప్ అరెస్టుపై పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమ ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, సందీప్‌కు ఎటువంటి హాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలన్నారు. లేదంటే బిఆర్ఎస్, వైఎస్సార్ పార్టీల నేతలకు తగిన మూల్యం తప్పదన్నారు. ఈ మేరకు ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# లోకేష్ పాదయాత్రలో అడుగడుగున బ్రహ్మరథం పట్టిన మహిళలు

**పిచ్చాటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 20వ రోజు బుధవారం కీలపూడి విడిది కేంద్రంలో దళిత సామాజిక వర్గంతో మాటామంతి కార్యక్రమం అనంతరం 10.45 గంటల నిమిషాలకు పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అడుగడుగునా మంగళహారతులు, కొబ్బరి కాయలు దిష్టి తీసి కొట్టడం గజమాలతో స్వాగతాలు పలకడం రోడ్ల పై పూల పాన్పులను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు జననీరాజనాలతో బ్రహ్మరథం పట్టారు. పిచ్చాటూరు బ్రహ్మంగారి గుడి వద్ద అయ్యప్ప స్వామి మాలధారణ ధరించిన ఏఎంసి మాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి బృందం ఇరుముడిని లోకేష్ చేతులు మీదుగా కట్టించుకొని పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలంటూ అయ్యప్పకు మొక్కులు తీర్చడానికి వెళ్లారు. అనంతరం కాళహస్తి క్రాస్ రోడ్ గాంధీ సర్కిల్ వద్ద, చేపల మార్కెట్ల వద్ద శేషం పేట, రెప్పల పట్టు, ఎల్‌వి పురం అరుంధతి వాడ మధ్యాహ్న భోజన విడిది కేంద్రం అవరణంలో అద్దాలమేడ, గొల్లకండ్రిక బస్టాప్ వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు లోకేష్‌కు స్వాగత ఏర్పాట్లు చేశారు. రెప్పాలపట్టు సమీపంలోని శ్రీకాళహస్తి నుండి పిచ్చాటూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సులో ఎక్కిన లోకేష్ ప్రయాణికులతో పెంచిన చార్జిలపై ఆరా తీసారు. కొంత సేపు కులాసా ప్రశ్నలతో ప్రభుత్వ వ్యతిరేక విధుల విధానాలను వారికి వివరిస్తూ చిట్ చాట్ చేశారు. చివరిగా బస్ దిగే సమయంలో బస్ కండక్టర్‌తో కరచాలనం చేయడానికి సందేహిస్తున్నారా, ఉద్యోగం పోదులే అని అన్నారు. అరుణానది వంతెన వద్ద తెప్పల పై చేపలు పడుతున్న మత్స్య కార్మికులతో కొంతసేపు ముచ్చటించారు. పిచ్చాటూరు పట్టణ సమీపంలోని రోడ్డు పరిసరాల్లో చిల్లరకొట్టు నడుపుతున్న రజియా అను మహిళతో లారీ డ్రైవర్‌తో జీవన విధానంపై కొంతసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాధ్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనపాక లక్ష్మి, ఎమ్మెల్సీ కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు ఇంచార్జి హెలెన్, నర్సం యాదవ్, జెడి రాజశేఖర్, తిరుమల రెడ్డి, ఇలంగోవన్ రెడ్డి, పద్మావరాజు, సతీష్ నాయుడు, వాసు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నారా లోకేష్‌కు గజ మాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

# టిడ్కో ఇండ్ల లబ్ధిదారులను మోసం చేసిన వైఎస్సార్సీ

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో పేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తామని కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టిన సామినేని ఉదయభాను ప్రజల్ని మోసగించారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాం రాజగోపాల్ పట్టణ నాయకులు పాల్గొన్నారు. రాజగోపాల్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కో ఇండ్లను 70 శాతం పూర్తిచేసి ఎన్నికల కోడ్ కారణంగా మిగిలిన 30 శాతం పనులను నిలిపివేయటం జరిగిందన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహనరెడ్డి, సామినేని ఉదయభాను టిడ్కో లబ్ధిదారులతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక ఎలాంటి రుణంలేకుండా లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా ఇండ్లు అందజేస్తామని హామీ పత్రాలను అందజేశారన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేండ్లు దాటినా కనీసం మౌళిక సదు పాయాల కల్పిం చకుండా, టిడ్కో ఇండ్ల నిర్మాణ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్ళ కుండా పూర్తిగా నిలిపి వేశార న్నారు. నేడు లబ్ధిదారులను బ్యాంకు ద్వారా రుణం తీసుకోవాలని స్థానిక ఎంఎల్ఏ, వారి కౌన్సిలర్లు చెప్పుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. లబ్ధిదారుల్లో గందరగోళం నెలకుందన్నారు. రేపు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని లబ్ధిదారులకు ఖచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం వారికి ఇండ్లు ఇచ్చే బాధ్యతను తాము స్వీకరిస్తామని హామీ ఇచ్చారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, షేక్ మదార్, కర్ల జోజి, షేక్ ఖాసిం, సూర్యదేవర రాంప్రసాదు, గెల్లా వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

# మంగళపాలెం రామాలయంలో మహా కుంభాభిషేకం



కొత్తవలస, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

మండలంలో మంగాలపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారాముల వారి మందిరంలో ఘనంగా కుంభాభిషేకం జరిగింది. బుధవారం శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు ఆధ్వర్యంలో వేధ పండితులతో మహా కుంభాభిషేకం నిర్వహించారు. గ్రామంలో గత 20 ఏళ్లక్రితం జగదీష్ బాబు నిర్మించిన శ్రీరాములువారి మందిరం, బుధవారం ఆయన సమక్షంలో ఆలయం గోపురంపైన వేద పండితులు సమక్షంలో గ్రామస్థులు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత 20 ఏళ్లుగా ప్రతీ సంవత్సరం మంగలపాలెంలో శ్రీ సీతారాముల వార్షికోత్సవం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలందరూ కలసి ఈవార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గిన్నారని తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే వారికి తమ ట్రస్టు ఆ వరణలో భోజన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.



పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## పట్టణ పార్కింగ్‌పై దృష్టి సారించాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

పట్టణంలో పెరుగుతున్న వాహనాలు, వాటి పార్కింగ్‌పై దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణం పటిష్టంగా పర్యవేక్షించాలన్నారు. పట్టణ ప్లానింగ్ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణంలో నిబంధనల మేరకు సెట్ బ్యాక్ స్థలం వదిలి పెట్టాలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న నిర్మాణాలను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రహదారులపై ప్రమాదాలు, గొలుసు దొంగతనాలు, ఇతర విషయాలను పరిశీలించటానికి సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణం విస్తరిస్తుందని అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతా అవగాహన సదస్సులలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపైనా అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 108 బ్లాక్ స్పాట్‌లు గుర్తించడం జరిగిందని, 263 సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అందులో పార్వతీపురం పట్టణంలో 73 అవసరమని చెప్పారు. పార్వతీపురం పట్టణంలో మొదటి విడతలో కనీసం 25 అవసరం ఉందని ఆయన అన్నారు. రవాణా అసోసియేషన్ కమిటీ కూనేరు వద్ద సమీకృత చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి రవాణా శాఖ నిర్వహించుటకు కమిటీ నిర్ణయించింది. పార్వతీపురం కొత్తవలస ఫ్లైఓవర్, ఇతర రహదారులపై ఉన్న గుంతలను త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా.ఓ.దిలీప్ కిరణ్, పాలకొండ డిఎస్పీ కృష్ణారావు, జిల్లా ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారి ఎం.జేమ్స్, రవాణా అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రమణ, జిల్లా రవాణా అధికారి సి.మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన టిడిపి నేత గొంప క్రిష్ణ



కొత్తవలస ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :

మండలంలో ముసిరాం గ్రామానికి చెందిన చింతల రమణ, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం ఆయనను, కొత్తవలస మండల తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము నాయకత్వంలో శృంగవరుకోట నియోజక వర్గం తెలుగుదేశంపార్టీ యువనేత గొంప క్రిష్ణ, చింతల రమణను కలిసి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వియ్యంపేట సర్పంచ్ పులిబంటి రాము, తూరునబిల్లి శ్రీరాములు, బోని తిరుపతిరావు, దేశపాత్రునిపాలెం ఈశ్వరారావు, లెంక శ్రీను, తూమ్మికాపల్లి చెల్లయ్య, దేవాడ కోమటి రమణ, గిరి, నాగు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి

ప్రతిరోజూ ట్యాబ్‌లను బడికి తీసుకురావాలి జిల్లా కలెక్టర్

ఎ.సూర్యకుమారి జొన్నవలస పాఠశాల ఆకస్మిక తనిఖీ

విజయనగరం, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం ద్వారా, వారి భవిష్యత్తుకు ఒక మార్గం చూపాలని, ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. పాఠాల భోధనతో పాటు, కెరీర్ గైడెన్సు కూడా ఎంతో ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. విజయనగరం మండలం జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కలెక్టర్ సూర్యకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది, ఎనిమిది, ఏడవ తరగతులను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసనా స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు సాధించిన మార్కులు, వారి లక్ష్యాలపై ప్రశ్నించారు. ఎనిమిదో తరగతి నుంచి ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించారు. బైజూస్ కంటెంట్ ద్వారా జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, పరీక్షలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, ఆహార పదార్థాలను రుచిచూశారు.

పాఠాల పునఃచ్ఛరణ ఎంతో ముఖ్యం :

నేర్చుకున్న పాఠ్యాంశాలను పదేపదే పునఃచ్ఛరణ చేయడం చాలా ముఖ్యమని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. రెండుమూడు సార్లు పాఠాలను బాగా చదివినప్పుడే, అంశాలు గుర్తుంటాయని చెప్పారు. ప్రతీ సబ్జెక్టులో కనీసం 90శాతం మార్కులను సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ట్యాబ్‌లను బడికి తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. బైజూస్ పాఠాలు వారికి ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవాలని, విద్యార్థులు ఎక్కువ టెస్టులను రాసేలా ప్రోత్సహించాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉద్యోగాలే కాకుండా, స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా కూడా అభివృద్ధి సాధించవచ్చునని సూచించారు.

భాషా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి :

భాషా నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. దీనికోసం చిన్నచిన్న ఆంగ్ల కథల పుస్తకాలు, ఆంగ్ల దినపత్రికలను చదవాలని సూచించారు. ఆంగ్లంలో ఒకరితో ఒకరు మాట్లాడాలన్నారు. అలాగే ప్రతీరోజూ కొద్దిపాటి సమయం లైబ్రరీలో గడపాలని, అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి సమకాలీన అంశాలను తెలుసుకోవాలని చెప్పారు. కేవలం పుస్తకాంశాలకే పరిమితం కాకూడదని సూచించారు. డిక్షనరీ వాడకం అలవాటు చేసుకొని, కొత్త పదాలకు అర్థం తెలుసుకోవాలన్నారు. ఉన్నత చదువు చదవడానికి ఇప్పుడు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, విద్యారుణాలను కూడా పొందవచ్చునని చెప్పారు.



సఖిపై దృష్టి పెట్టాలి :

సఖి గ్రూపులపై దృష్టిపెట్టి వివిధ అంశాలను విద్యార్థులకు బోధించాలని, ఉపాధ్యాయులను, వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆడపిల్లలు కూడా కనీసం డిగ్రీ వరకు చదువు కొనసాగించేలా వారిని చైతన్య పరచాలన్నారు. బాలికల వయసు కనీసం 21 ఏళ్లు దాటేవరకు వివాహం చేసుకోవద్దని సూచించారు. హీమోగ్లోబిన్ పరీక్షలను తరచూ నిర్వహిస్తూ, అవసరమైన వారికి మందులను సరఫరా చేయాలన్నారు. ప్రతీ ఒక్కరికీ శారీక ధారుడ్యం చాలా అవసరమని, సూర్యనమస్కారాలు చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, మానసిక ఏకాగ్రత వృద్ది చెందుతుందని సూచించారు.

ఓటుకు ఆధార్‌ను అనుసంధానించాలి :

ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను శతశాతం పూర్తి చేయాలని, బిఎల్‌ఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఓటర్ల సవరణ ప్రక్రియ, ఆధార్ అనుసంధానం, కొత్త ఓటర్ల నమోదు, ఎంఎల్‌సి ఓటర్ల చేర్పింపుపై బిఎల్‌ఓలను ప్రశ్నించారు. 6బి ద్వారా ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను ప్రతీ గ్రామంలో శతశాతం పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్‌ఓలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. చనిపోయిన వారిని, వివాహం చేసుకొని గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించి, కొత్త ఓటర్లు, కొత్తగా వివాహం అయి గ్రామానికి వచ్చిన వారి పేర్లను ఎప్పటికప్పుడు చేర్పిస్తూ, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంఈఓ విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఈపు విజయకుమార్, ఉపాధ్యాయులు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై గట్టి నిఘా : తహశీల్దార్

శృంగవరపుకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



పెట్రోల్ బంకులు వద్ద వినియోగదారులకు కల్తీ లేని పెట్రోల్ డీజిల్ అమ్మకాలు చేపట్టాలని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని సివిల్ సప్లయిస్ కమీషన్ ఆదేశాలు మేరకు పెట్రోల్ బంకులను తహశీల్దార్ శ్రీనువాసరావు తనిఖీలు నిర్వహించారు. స్థానిక లక్ష్మీ శ్రీనువాస ఎంటర్ ప్రైజెస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకును ముందుగా తనిఖీలు నిర్వహించారు.స్టాక్ పాయింట్, క్వాలిటీ, క్వాంటిటీ అలాగే సదుపాయాలను తహశీల్దార్ పరిశీలించారు.వినియోగదారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని,పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పెట్రోల్ బంకు యాజమాన్యంకు తహశీల్దార్ శ్రీనువాసరావు ఆదేశించారు.అలాగే కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్మకాలపై గట్టినిఘా ఉంచామని,వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా అమ్మకాలు చేపట్టాలని తహశీల్దార్ తెలిపారు.ఈమేరకు నిర్వహించిన తనిఖీల్లో బంకులు వద్ద యాజమాన్యం వినియోగదారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో తహశీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.డి.టి.ఎన్. వి.వి.ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన టాటా మేజిక్

ఒకరి మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు



గుర్ల, ఫిబ్రవరి15 ప్రభాత వార్త :

మండలంలో అచ్చుతాపురం సెంటర్ సమీపంలో టాటా మేజిక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును భలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకొండ దగ్గర కొత్తూరు గ్రామానికి చెందిన పొట్నూరు చంద్ర శేఖర్, సీతమ్మ భార్య భర్తలు చీపురుపల్లిలో దిగి అక్కడ నుండి విజయ నగరం వెళ్ళడానికి చీపురుపల్లిలో టాటా మేజిక్ ఎక్కారు. వీరితో పాటుగా రేగిడి మండలం బురాడ గ్రామానికి చెందిన కొంతమంది అదే వాహనం ఎక్కారు. అచ్చుతాపురం సెంటర్ తరువాత చింత చెట్టులు వద్దకు వెళ్లేసరికి టాటా మేజిక్ అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో పొట్నూరు చంద్రశేఖర్ (47) ఆటోలోనే మృతి చెందారు. మృతుడి భార్య సీతమ్మ కాలు విరిగిపోవడంతో బాధ పడుతుం డడంతో భర్త మృతి చెందిన విషయాన్ని ఆమెను ఆసుపత్రికి తరలించే వరకు విషయం చెప్పలేదు. తరువాత బంధువులకు విషయాన్ని చేర వేశారు. అదే వాహనంలో ప్రయాణిస్తున్న రేగిడి మండలం బూరాడ గ్రామానికి చెందిన గులివిందల లక్ష్మి, గులివిందల చిలకమ్మ తదితరులను తీవ్రంగా దెబ్బలు తగలడంతో 108 వాహనంలో విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన గుర్ల ఎస్ఐ జి.శిరీష్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడి క్షతగాత్రులతో మాట్లాడి చికిత్స కోసం దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. మృతుడును పోస్టు మార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫైలేరియా మందుల పంపిణీని పరిశీలించిన వైద్య బృందం



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి డీఈసీ మాత్రల పంపిణీ జరిగిన తీరుపై బుధవారం పట్టణంలో వైద్య బృందాలు పరిశీలన నిర్వహించాయి. సాయినాథ్ కాలనీ, యుపీహెచ్‌సీ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఓ బృందం ఇంటింటి పరిశీలించి, మాత్రలు మింగే తీరును అడిగి తెలుసుకున్నారు. డిఈసి మాత్రలతో పాటు ఆల్బెండజోలు మాత్రలు ప్రతీ ఒక్కరూ మింగినదీ, లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో అందుబాటులో లేనివారు, ఇంటికి వచ్చిన వెంటనే మాత్రలు మింగించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత సౌగాంధిక, టీం పర్యవేక్షకులు వి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, ఏఎన్ఎం అమృత లక్ష్మిలు బృందంలో పాల్గొని 35వ సచివాలయం పరిధిలో ఇళ్లను పరిశీలించారు. వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన టిడిపి నేత గొంప క్రిష్ణ



కొత్తవలస ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

మండలంలో సంతపాలెం రెవెన్యూలో సర్పంచ్ బొడ్డి చాముండేశ్వరి ఆధ్వర్యంలో జగనన్న భూసర్వే నిర్వహించారు. బుధవారం ఉదయం సంతపాలెం గ్రామంలోకి రెండు బృందాలు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సంతపాలెం గ్రామస్థులు అందరూ పాల్గొనాలని సర్పంచ్ చాముండేశ్వరి పిలుపు మేరకు పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంతపలెం గ్రామంలో ఎటువంటి తగాదాలు లేకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారికి మజ్జిగ, చల్లని పానీయాలు, అధికారులకు మధ్యాన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడి టీము, మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్, వీఆర్ఓ, ఎంపిటిసి వె.వెంకటరమణ, సామాజిక కార్యకర్త చొప్ప సతీష్, సచివాలం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిషోర్ చంద్రదేవ్ పుట్టినరోజు వేడుకలు



కురుపాం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాజీ కేంద్ర మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ పుట్టినరోజు సందర్భంగా కురుపాంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. మొదటగా స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద అభిమానులు కేక్ కట్టచేశారు. స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో పండ్లు ,రొట్టెలు, భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్‌చంద్రదేవ్ వ్యక్తిగత సల హాదారులు భమిడిపాటి వెంకటరమణమూర్తి (కన్నా), శ్రీనివాసరావు,రజిని, విశ్వనాధం, రామ కృష్ణ ,సుకేశ్ చంద్రపండా ,కిషోర్ చంద్రదేవ్ అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురు అభిమానులు కిషోర్‌చం ద్రదేవ్‌కు ఫోన్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



సంతకవిటి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

పట్టుబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను అధికారులు తనిఖీ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటును పరిశీలించారు. తహశీల్దార్ సులోచనరాణి ఎంపీడీవో రఘునాథ చారి, ఎస్.ఐ జనార్ధనరావులు పోలింగ్ నిర్వహించే కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్చి నెలలో ఎన్నికలు జరగుతుండటంతో కేంద్రాలు భద్రతపై హెచ్.ఎం అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సమీపించడంతో వాటర్ నమోదు కూడా సమయం ముగిస్తుండటంతో ఓటర్ల జాబితా ప్రక్రియను కూడా త్వరలో చేపడతామని వారు తెలిపారు.

# సకల సౌకర్యాలతో... పునరావాస కాలనీలు

**- సుమారు రూ.30 కోట్ల వ్యయంతో గూడెపువలస, లింగాలవలస కాలనీల్లో వసతులు - ప్యాకేజీలో భాగంగా ఒక్కో కుటుంబానికి 5 సెంట్లు స్థలం, రూ.9.20 లక్షల సాయం- ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, విశాలమైన రోడ్లు, బిజినెస్ కాంప్లెక్సులు- తాగునీటి సదుపాయం కోసం ట్యాంకుల నిర్మాణం.. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు- పూర్తిస్థాయిలో పరిహారం అందజేత.. ప్రశాంత వాతావరణంలో నిర్వాసితుల తరలింపు- సదుపాయాల కల్పనపై, అధికారుల సహకారంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు**

విజయనగరం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించడంతో పాటు ఆధునిక వసతులతో కూడిన కొత్త ఊళ్లు నిర్మించింది. సుమారు రూ.30 కోట్లు కేవలం మౌలిక సదుపాయాల కల్పన కోసమే కేటాయించి ప్రత్యేక చర్యలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ప్రత్యేక చొరవతో విజయనగరం ఆర్డీవో, భోగాపురం మండల స్థాయి అధికారులు నిర్వాసితులకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని అవసరాలను తీరుస్తున్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు, అన్ని రకాల వసతులతో కూడిన కాలనీలు నిర్మించడంలో జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిర్వాసితులను పలకరించిగా కాలనీల్లో జరిగిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### గూడెపువలస, లింగాలవలసల్లో కొత్త ఊళ్లు :

విమానాశ్రయం కోసం భూములు త్యాగాలు చేసిన బొల్లింకలపాలెం, రెల్లిపేట, మరడపాలెం, ముడసర్లపేట గ్రామస్థుల సౌకర్యార్థం అధికారులు కొత్తగా రెండు కొత్త ఊళ్లను నిర్మించారు. ఆధునిక సదుపాయాలతో కూడిన అన్ని రకాల వసతులను సమకూర్చారు. నిర్వాసితుల పూర్తిస్థాయి అంగీకారం మేరకు వారికి నచ్చిన విధంగా కాలనీలు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. మరడపాలెం గ్రామానికి చెందిన 223 కుటుంబాలకు, ముడసర్లపేట గ్రామానికి చెందిన 33 కుటుంబాలకు పోలిపల్లి రెవెన్యూ పరిధిలోని లింగాలవలసలో 25 ఎకరాల్లో ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి ఆవాసం కల్పించారు. రెల్లిపేటకు చెందిన 65 కుటుంబాలకు, బొల్లింకలపాలెంకు చెందిన 55 కుటుంబాలకు గూడెపువలసలో 17 ఎకరాల పరిధిలో కాలనీ నిర్మించి పునరావాసం కల్పించారు. ఇటీవల కాలనీలకు తరలివచ్చిన నిర్వాసితుల సౌకర్యార్థం తాత్కాలికంగా ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ సేవలు అందుబాటులోకి వచ్చే వరకు వైద్య సేవలందించే నిమిత్తం రెండు కాలనీల్లో కూడా వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచారు.

### మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట :

గూడెపువలస, లింగాలవలస కాలనీల్లో రూ.30 కోట్లు వెచ్చించి విశాలమైన సీసీ రోడ్లు, మెయిన్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ అందమైన అప్రోచ్ రోడ్లు, పిల్లల సౌకర్యార్థం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మించారు. ప్రజల ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందమైన పార్కులు, కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలు, గ్రామ దేవతల ఆలయాలను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. తాగునీటి సదుపాయం నిమిత్తం ఓవర్ హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇతర అవసరాల నిమిత్తం పోస్టాఫీసు, బిజినెస్ కాంప్లెక్సులు, పశు వైద్యశాలలు ఏర్పాటు చేశారు. కాలం చెల్లిన వారి అంత్య క్రియలు నిర్వహించేందుకు ఎత్తైన రక్షణ గోడ కలిగిన శ్మశాన వాటికలను కూడా ఏర్పాటు చేయటం గమనార్హం. చెత్త తరలింపు కేంద్రాలు, నిత్యం విద్యుత్ సరఫరా ఉండేవిధంగా హైపవర్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లు, వివిధ ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశారు.

### పూర్తిస్థాయిలో పరిహారం అందజేత :

ముందస్తు ఒప్పందం ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించామని విజయనగరం ఆర్డీవో సూర్యకళ తెలిపారు. రెండు చోట్లా 376 కుటుంబాలకు ఆవాసం కల్పించామని పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి అయిదు సెంట్ల స్థలం, రూ.9.20 లక్షల ఆర్థిక సహాయం అందించామన్నారు. అలాగే భూములు, ఇళ్లు, గుడిసెలు, పాకలు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం అదనపు పరిహారం అందజేశామని వివరించారు. 376 కుటుంబాలకు చెందిన ఇళ్ల నిర్మాణాల కోసం రూ.34.59 కోట్లు చెల్లించినట్లు ఆర్డీవో పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి 30 టన్నుల వరకు ఉచితంగా ఇసుక సరఫరా చేశామని వివరించారు. ఉమ్మడి కుటుంబాలకు చెందిన నిర్వాసితులు కూడా అయిదేసి సెంట్ల స్థలం కేటాయించామని అయితే వారిలో ఒక్కరు నిర్మించిన ఇంటిలో అందరూ ఉంటున్నారని.. అందువల్ల అక్కడక్కడ ఖాళీ సైట్లు కనిపిస్తున్నాయని స్పష్టం చేశారు.

### మిగిలిన వారికీ పరిహారం ఇస్తాం :

ప్రస్తుతం ప్యాకేజీలో కవర్ కాని వారికి కూడా నష్టపరిహారం అందజేస్తామని ఆర్డీవో సూర్యకళ స్పష్టం చేశారు. ఈ క్రమంలో సుమారు మరో 25 కుటుంబాల వరకు నిర్వాసితులు ఉన్నారని వారికి ఆర్థిక సాయం అందజేస్తామని వివరించారు. అలాగే గతంలో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన వారిలో 19 మంది అనుకోకుండా మృత్యువాత పడ్డారని.. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులకు సంబంధిత పరిహారం అందిస్తామని ఆర్డీవో స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ అందించే విషయంలో కోర్టు ఇచ్చే ఉత్వర్వుల మేరకు నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే వలస కార్మికుల సౌకర్యార్థం ప్రత్యేక స్థలం కేటాయించి జగనన్న కాలనీ మాదిరి ప్రత్యేక కాలనీ నిర్మిస్తామని చెప్పారు.



### నిర్వాసితుల ఉపాధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ :

నిర్వాసిత కాలనీలకు చేరుకున్న ప్రజలకు తక్షణ ఉపాధి కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. డ్వామా పీడీని కాలనీలకు పంపించి ఉపాధి అవసరమైన వారిని గుర్తించి నివేదిక తయారు చేయమని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నుంచే కొంతమందికి ఉపాధి హామీ పథకంలో భాగంగా స్థానికంగా పని కల్పించారు. కాలనీలకు సమీప ప్రాంతంలో వారికి జాబ్ కార్డులను అనుసంధానం చేసి స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### బలవంతం లేదు.. వారి అంగీకారంతోనే తరలించాం :

విమానాశ్రయం కోసం భూములు త్యాగం చేసిన వారిని బలవంతంగా తరలించలేదు. ప్రతి చర్యా.. వారి అనుమతి, అంగీకారంతోనే చేశాం. ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి కాలనీలకు తరలించాం. తగిన గడువు ఇచ్చిన తర్వాతనే తరలింపు ప్రక్రియను చేపట్టాం. 2021లోనే పరిహారం చెల్లించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు పలుమార్లు గడువు పెంచుతూ వచ్చాం. సంక్రాంతి తర్వాత కొత్త కాలనీలకు వెళ్లిపోతామని నిర్వాసితులే చెప్పారు. అయినా మరొక నెల గడువు ఇచ్చాం. కాలనీల్లో ప్రభుత్వం తరఫున చేయాల్సిన అన్ని రకాల పనులను పూర్తి చేశాం. పరిస్థితులు అనుకూలించక అక్కడక్కడ నిర్వాసితులు ఇళ్లను సకాలంలో నిర్మించుకోలేకపోయారు. త్వరలోనే అన్నీ పూర్తవుతాయి. మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా ఇబ్బందులు లేవు.- ఆర్డీవో సూర్యకళ, విజయనగరం.

# మూల వలసకి బీటీ రోడ్డు మంజూరు చేయాలి



పాచిపెంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలో కర్రివలస పంచాయతీ మూలవలస గ్రామంలో సాగు పట్టాలు, బీటీ రహదారి నిర్మాణం చేపట్టాలని గిరిజనులు డిమాండ్ చేశారు. మూల వలస గ్రామానికి చెందిన గిన్నెల హరి సి.హెచ్ బీసు, జి.మల్లు, జన్ని అప్పన్నలు మాట్లాడుతూ మూల వలస గ్రామం నుంచి ఇటికివలస చాపరాయివలస మీదుగా దుర్గమ్మ గుడికి మూలవలస, ఇటికవలస మధ్య కొండగెడ్డ వాగు ఉండడం వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వారు వాపోయారు. గిరిజనులను ఆదుకోవాలని బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా. సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడు తూ ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజనుల తలరాతలు మార్పు రాలేదని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకుల విఫలమయ్యారని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా వెనకబడిపోయిన గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి కృషి చేయలేదని ఇప్పటికైనా తాగునీరు రహదారులు సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. తక్షణమే అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే రహదారి నిర్మాణం చేపట్టాలని తారు రోడ్డు వేయాలని లేదంటే పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రతి ఒక్కరు కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజయనగరానికి చెందిన ప్రముఖ కంటి వైద్యుడు డాక్టర్ మంచు కుమారస్వామి సూచించారు. మండలంలోని సారిపల్లి గ్రామంలో జైత్ర కనష్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని డాక్టర్ కుమారస్వామి లాంఛనంగా ప్రారంభించి అనంతరం రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు కంటి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. రెటీనా, గ్లకోమా, కార్నియా, ఆర్బిట్ తదితర ముఖ్యమైన సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సారిపల్లి గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామానికి చెందిన రోగులకు తమ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. సారిపల్లితో పాటు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 272 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు. మొత్తం 83 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున న్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ప్రతిమ, ఆప్తమాలజీ అసిస్టెంట్ శ్రీనివాసరావు, బాబ్జీ తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కుమారస్వామిని శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు ఆల్తి శ్రీనివాసరావుతో పాటు టిడిపి సీనియర్ నాయకులు బోనుమహంతి ఆదినారాయణ, ఆల్తి ప్రకాశరావు, మాజీ సర్పంచ్ పి.వెంకటరావు, మాజీ సర్పంచ్ రాయి విభీషణరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు సారిపల్లి బాబూరావు, ఉపసర్పంచ్ నడిపేన లక్ష్మణరావు, నడిపేన ఆనందరావు, మాజీ ఉపసర్పంచ్ సారిపల్లి గోపాలమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డీఈసీ మాత్రలు విద్యార్థులు వేసుకోవాలి



కురుపాం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

విద్యార్థులంతా డీఈసీ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని, ఎంపీడీఓ శివరామప్ప అన్నారు. బుధవారం. భోద వ్యాది నియంత్రణలో భాగంగా కురుపాం గ్రామంలో, వసతి గృహంలో డీఈసీ మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రావాడ రామభద్రపురం పిహెచ్‌సీ ఆధ్వర్యంలోభోద వ్యాధి నియంత్రణలో భాగంగా డీఈసీ మాత్రలు, నులుపురుగులు నివారణలో భాగంగా అల్బెండోజోల్ మాత్రలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ శివరామప్ప, డాక్టర్ పి.శ్రావణ్ కుమార్ విద్యార్థులుకు మాత్రలు మింగించే కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు డీఈసీ మాత్రలు, అల్బెండోజోల్ మాత్రలు వేసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామగోవింద, ఎటిడబ్ల్యుఓ చంద్రబాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ నారాయణరావు, పంచాయతీ ఇఒ కె.చంద్రశేఖర్, సూపర్‌వైజర్ రాధాకృష్ణ, వైద్య సిబ్బంది, ఎ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

# సి.ఎం మాటలు వక్రీకరించడం మంచిది కాదు



గజపతినగరం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తనను మందలించినట్లు కొన్ని పత్రికలు అవాస్తవాలు ప్రచురించాయని వాటిలో వాస్తవం లేదని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గడపగడప కార్యక్రమంలో సరిగా నిర్వహించలేదంటూ సిఎం మందలించారని అవాకులు, చవాకులతో వార్తలు రాశారని వాస్తవానికి 55 శాతం తాను పూర్తి చేయడం జరిగిందని, గృహసారధులు, సచివాలయ కన్వీనర్ల నియామకాల్లో తన నియోజకవర్గం ప్రధమ స్థానంలో నిలిచిందని వివరించారు. డిసెంబర్, జనవరి నెలల్లో కార్యక్రమం వాయిదా వేశానని ఆ విషయం ముందుగానే ప్రకటించానని ఎందుకంటే రైతుల ధాన్యం పంపిణీ తనకు ప్రధానమని నాకు రైతులు గ్రామాల్లో నిలదీస్తారని వివరించారు. వ్యాపారాల్లో తాను మునిగి పోయినట్లు ప్రచారం చేయడం వాటిని కొన్ని పత్రికలు, చానళ్లు ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైకాపానేత మండల సురేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు తరల్ కార్యక్రమంపై శిక్షణ



రామభద్రపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

మండలంలో గ్లోబల్ వ్యూ పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు తరల్ కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మొదటివిడతగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 23 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ తెలుగు, గణితం సబ్జెక్టులకు సంబంధించి 3,4,5 తరగతులు భోదిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను గ్రూపులుగా విభజించి బోధన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ సుధాకరరావు, కె.శ్రీనువాసరావు, సీఆర్పీలు కె.చిన్నమ్ముడు, ఎం.రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధికి చెక్కు పేదప్రజల వరం



బొబ్బిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి చెక్కు పేదప్రజలకు అది గొప్పవరమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పుల్లెల శ్రీనివాసరావుకు లక్షా 40వేల రూపాయలు చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికసాయం అందించడంలో వెనుకంజ వేయలేదన్నారు. పేదప్రజలకు ఆర్థికసాయం చేయడంతో ఆనారోగ్య జీవితాలు సుఖమయమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి- జొన్నవలస పాఠశాల ఆకస్మిక తనిఖీ



విజయనగరం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ ఇవ్వాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠాల భోదనతోపాటు, కెరీర్ గైడెన్స్ కూడా ఎంతో ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. విజయనగరం మండలం జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది, ఎనిమిది, ఏడవ తరగతులను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు సాధించిన మార్కులు, వారి లక్ష్యాలపై ప్రశ్నించారు. ఎనిమిదో తరగతి నుంచి ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించారు. బైజూస్ కంటెంట్ ద్వారా జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, పరీక్షలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, ఆహార పదార్థాలను రుచిచూశారు. విద్యార్థులు రెండు, మూడుసార్లు పాఠాలను బాగా చదివినప్పుడే, అంశాలు గుర్తుంటాయని సూచనలు చేశారు. ప్రతీ సబ్జెక్టులో కనీసం 90 శాతం మార్కులను సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ట్యాబ్‌లను బడికి తీసుకొవచ్చేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు . కలెక్టర్ వెంట ఎంఇఓ విజయలక్ష్మి, హెచ్.ఎం. ఈపు విజయకుమార్ ఉన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల్లో రెండో స్థానం

విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పనలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాల్లో రెండో స్థానం పొందడం అభినందనీయమని పార్వతీపురం మాజీ ఎంపీ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. కేరళ 94 శాతంతో మొదటి స్థానంలో ఉండగా, 45 శాతంతో మన రాష్ట్రం రెండో స్థానంలో ఉందని చెప్పారు. మిగతా దక్షిణాది రాష్ట్రాలు మరీ తక్కువ శాతాలతో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధతో శర వేగంగా అభివృద్ధి పరుస్తున్న కారణంగా ఆంధ్రప్రదేశ్ కొద్ది మాసాలలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చి మొదటి స్థానంలో నిలిచే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ ఘనత సాధించిన రాష్ట్రాలు ఢిల్లీ, పాండిచ్చేరిల సరసన నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. విద్యలో నాణ్యతకు, ప్రపంచ స్థాయిలో విద్యార్థులు నైపుణ్యాలను అందుకునేందుకు ఇంటర్నెట్ సదుపాయం, ట్యాబ్‌లు అందుబాటులోకి రావడమనేది ప్రాథమిక అవసరమని శంకరరావు పేర్కొన్నారు.

# చూసి రాసేశారు..!

## విలువలకు పాతర..!-గాడితప్పిన ఇంటర్ విద్య..!

విజయనగరం, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

ఎట్టకేలకు అనుకున్నదే జరిగింది. ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు నీతిశాస్త్రం సబ్జెక్టు పరీక్షను చూసి రాసేశారు. రాష్ట్రం, జిల్లా అంతటా దాదాపు ఇదే పరిస్థితి. ఎందుకంటే ఏళ్ల తరబడి ఇదే ఆనవాయితీగా కొనసాగుతోంది. కాబట్టి ఇదేమీ చిత్రం కాదు, అంతకంటే విచిత్రం కాదు. జిల్లాలోని దాదాపు అన్ని కళాశాలల్లో ఇదే తంతు బుధవారం చోటు చేసుకుంది. ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులు ప్రధమ సంవత్సరంలోన చూచిరాతలో విజయం సాధించారు. తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు నుంచి సదరు ప్రశ్నాపత్రం వచ్చింది. ఆ సబ్జెక్టు పేరు నైతికత, మానవ విలువలు. 60 మార్కుల ప్రశ్నాపత్రం పరీక్ష రాసేందుకు 3 గంటల సమయం కేటాయించారు. ఈ ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు ఉన్నాయి. నాలుగు విభాగాల నుంచి ఇచ్చిన రెండు ప్రశ్నలకు గాను ఒక్కొ ప్రశ్నకు సమాధానం రాయాలి. ఒక్కో ప్రశ్నకు 15 మార్కులు కేటాయించారు. మిగిలిన 40 మార్కులు రికార్డు పనికి కేటాయింపు చేశారు. దాదాపు అన్ని కళాశాలల్లో ఉదయం ప్రారంభమైన ఈ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా, యథేచ్ఛగా చూచిరాత జరిగింది. నగరంలోని కొన్ని కళాశాలల్లో ఏకంగా విద్యార్థినీ, విద్యార్థులకు సమాధానాలను నోటితో బోధించారు. అందరినీ రాసుకోమన్నారు. ఇంకేముంది, విద్యార్థినీ, విద్యార్థులు రాసిపారేశారు. దరిదాపులకు ఎవరూ రాకుండా కళాశాలల నిర్వాహకులు జాగ్రత్త పడ్డారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు ఆ పూట సెలవు ప్రకటించారు. రెండో పూట యధావిధిగా కళాశాల నిర్వహించారు. విశేషం ఏమిటంటే ఈ పరీక్ష రాయలేని, కళాశాలకు రాని విద్యార్థినీ, విద్యార్థులు ఎవరైనా ఉంటే వారి తరఫున వేరేవారిచేత రాయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులను వినియోగించినట్లు భోగట్టా. పరీక్షలు రాసి బయటకు వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరిస్థితిపై ఆశ్చర్యపోయారు. కొందరైతే ఆందోళన చెందారు. ఇంకొందరు విద్యార్థులు ఒక అడుగు ముందుకేసి మిగిలిన పరీక్షలు కూడా ఇలాగే రాయిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నైతిక విలువల పరీక్షను చూచిరాత పరీక్షగా మార్చేశారు. ఇహ విద్యార్థినీ, విద్యార్థులకు నైతిక విలువలు రమ్మంటే ఎలా వస్తాయి. ఈ నెల 17వ తేదీన పర్యావరణ అధ్యయన పరీక్ష ఉంది. అది కూడా ఇంతేమరి.

### పత్తా లేని అధికారులు!

ఏ కళాశాలను కూడా ఇంటర్ అధికారులు తనిఖీ చేసిన దాఖాలు లేవు. అసలు ఏం జరుగుతోందో ఇంటర్ అధికారులకు తెలియనట్లే వ్యవహారం జరిగిపోయింది. కళాశాలలో గుట్టుచప్పుడు కాకుండా బహిరంగంగానే చూచిరాత జరిగిపోయింది. ఇంటర్‌లోనే విలువలకు పాతరేశారు. పైగా జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ సాక్షాత్తు విద్యాశాఖకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడే పరిస్థితి అలాగుందంటే విద్యా విధానం ఎలా ఉందో వేరే ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. విషయం తెలుసుకున్న పలువురు తల్లిదండ్రులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ విద్య గాడితప్పిందని ఆవేదన చెందుతున్నారు. ఇంత బహిరంగంగా చూచిరాతలు జరుగుతుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 17న జరిగే పర్యావరణ అధ్యయనం కూడ ఇదే తంతు జరుగుతుందని వేరే ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.


BOARD OF INTERMEDIATE EDUCATION, TADEPALLI, A.P.
ETHICS AND HUMAN VALUES EXAMINATION - 2023
నైతికత మరియు మానవీయ విలువలు పరీక్ష
Time : 3 Hours 1st YEAR INTERMEDIATE Max. Marks : 60
Note: Answer ANY FOUR of the following in 150 - 250 words, choosing ONE Question from each section.
SECTION - A 1 x 15 = 15
Write an essay about the need to respect elders in the society.
Write an essay about any three social evils that are prevalent today.
Differentiate between critical thinking and creative thinking.
SECTION - B 1 x 15 = 15
What is constitution ? Describe some of the values embedded in the Indian constitution.
What are life skills ? Discuss the benefits and ways to improve skills related to Goal setting, Problem Solving, Decision making and Time Management.
Describe some of the advantages and disadvantages of internet.
SECTION - C 1 x 15 = 15
Describe some measures to check soil erosion and deforestation.
Enumerate some ethical norms that should be followed by Teachers and Doctors.
SECTION - D 1 x 15 = 15
Write an essay on the tenets and ethical values in 'Hinduism' or 'Islam'.
List out 15 guidelines that should be followed by adolescents regarding food habits and exercise.

విద్యార్థుల్లో నైతిక భావాలను కలిగించి, విలువలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సబ్జెక్టును తుంగలో తొక్కారు. మళ్లీ ప్రతీ ఒక్కరూ విద్యార్థినీ, విద్యార్థుల్లో నైతిక విలువలు లేకుండా పోతున్నాయని బాధపడేవారే. ఇలాగైతే ఇంకేమినైతికత, విలువలు. హతోస్మి.

# రోడ్డు రవాణా చట్టంలో మార్పులు వ్యతిరేకిస్తూ కార్మికుల ధర్నా




విజయనగరం, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త) :

దేశంలో బీజేపి అధికారంలోకి వచ్చాక రోడ్డు రవాణా చట్టంలో మార్పులు తెచ్చింది. ఫలితంగా రోడ్డు భద్రత పేరుతో ఆటో కార్మికులకు ఉరితాడు బిగించింది. అలాగే పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టిలోకి తేకుండా బీజేపీ ప్రభుత్వం నాటక మాడుతుందని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. ఈ చలానా పేరుతో ఆటో కార్మికులకు విపరీతంగా కేసులు రాస్తున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి రోడ్డు రవాణా చట్టంలో మార్పులను రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం చెపడుతున్నామని ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ పోరాడుతున్నదని సీఐటీయు జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేష్, కనకదుర్గ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు రెడ్డి శంకరరావు, కార్మికులకు పిలుపునిచ్చారు. విజయనగరం రాజీవ్ నగర్ కూడలి కాళీ మాత ఆలయం వద్ద 30 మంది ఆటో కార్మికులు సీఐటీయూలో చేరిన సందర్భంగా బుధవారం సీఐటీయూ జెండా ఎగురవేసి స్టాండ్‌ను రెడ్డి శంకరరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిగ్రీలు చదివినా ఉపాధి దొరకకపోతే ఆటో పట్టుకుని రోడ్డు మీద బతుకుతున్న ఆటో కార్మికులను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు వలన, రోడ్డు రవాణా చట్టంలో తెచ్చిన మార్పుల వలన ఆటో కార్మికులను బతకనివ్వని విధంగా ఉన్నాయన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేశారని, ఫలితంగా ఆటో కార్మికులు భారం మోయలేక ఆటో వదిలేసే పరిస్థితి వస్తుందన్నారు. దీనితో కార్మికులకు పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి బి.రమణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు జగన్ మోహన్, పెయింటింగ్ సంఘం అధ్యక్షులు, కంది త్రినాధ్, స్టాండ్ ప్రెసిడెంట్, స్థానిక నాయకులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ముఖహాజరు రద్దు చేయాలి




బొబ్బిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులకు ముఖహాజరు తప్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి. శంకరరావు అన్నారు. ముఖాధారిత యాప్ రద్దచేయాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ముఖహాజరు పెట్టడంపై తప్పుబట్టారు. ని రక్షరాస్యులైన కార్మికులు ఇలాంటివి పెట్టడం మంచిదికాదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా వేతనాలు చెల్లించాలని అన్నారు. కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, కొబ్బరనూనె, చెప్పులు వెంటనే అందజేయాలని అన్నారు.

# వాహనాల వేలం



రామభద్రపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ఈ నెల 17వ తేదీన శుక్రవారం స్థానిక రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలు గతంలో వేలం వేసినా అవ్వని వాహనాలకి వేలం వేస్తున్నట్లు ఎస్.ఐసురేంద్రనాయడు అన్నారు. గతంలో సారా, బ్రాందీ, అక్రమంగా తరలించిన 9 ద్విచక్ర వాహనాలు, మరియు ఒక ఆటో ఎస్పీ ఆదేశాలు మేరకు ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకి రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఈ వేలంలో పాల్గొవచ్చున్నారు.

# ఓటుకు ఆధార్‌ను అనుసంధానించాలి

## బిఎల్‌ఓలకు కలెక్టర్ ఆదేశం



విజయనగరం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను శతశాతం పూర్తి చేయాలని, కలెక్టర్ బిఎల్‌ఓలను కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. విజయనగరం మండలం జొన్నవలస వెళ్లిన కలెక్టర్ తొలుత పాఠశాలను సందర్శించి అనంతరం కార్యదర్శి సి.హెచ్. అప్పలనాయుడు, బిఎల్‌ఓలతో మాట్లాడారు గ్రామంలో ఓటర్ల సవరణ ప్రక్రియ, ఆధార్ అనుసంధానం, కొత్త ఓటర్ల నమోదు, ఎంఎల్‌సి ఓటర్ల చేర్పింపుపై బిఎల్‌ఓలను ప్రశ్నించారు. 6 బి ద్వారా ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను ప్రతీగ్రామంలో శతశాతం పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్‌ఓలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. చనిపోయిన వారిని, వివాహం చేసుకొని గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగించి, కొత్త ఓటర్లు, కొత్తగా వివాహం అయి గ్రామానికి వచ్చిన వారి పేర్లను ఎప్పటికప్పుడు చేర్పిస్తూ, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచేశాడు

## -మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట (ఎల్.కోట), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

గడచిన మూడున్నరేళ్లలో సీఎం జగన్ రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచేశాడని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం లక్కవపుకోట మండలం జమ్మాదేవిపేటలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ సీఎం జగన్ చేతగాని పాలనవలన రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమైయ్యాయని అభివృద్ధి లేక కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయక నిరుద్యోగంతో యువత నడిరోడ్డుపై పడ్డారని ఆమె తెలిపారు. అదేవిధంగా యువత మద్యంకు బానిసై నరకయాతన పడుతూ మరోరకంగా ఆత్మహత్యలు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరగాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని రానున్న ఎన్నికల్లో టీడీపీపార్టీని గెలిపించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలాజీ అప్పలరాంప్రసాద్, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, పలువురు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కక్ష సాధింపుపై ఉపాధ్యాయుల ధ్వజం




గరివిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటంపై యుటిఎఫ్ మహాసభ వేదికగా ఉపాధ్యాయులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ మండల సర్వ సభ్యసమావేశం, మహాసభ మండల ఉపాధ్యాయులతో అట్టహాసంగా జరిగింది. గరివిడి మండల యుటిఎఫ్ నాయకులు మీసాల రవికుమార్ అధ్యక్షతన జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాస్ పరిశీలకునిగా సాగిన సమావేశంలో ప్రభుత్వంపై ఉపాధ్యాయలోకం విరుచుకు పడింది. ఉపాధ్యాయ ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐపై రుణాలు మంజూరు చేయకుండా తాత్సారం చేయడం దారుణమని ఉపాధ్యాయులు విమర్శించారు. సిపిఎస్ రద్దు చేయకుండా జిపిఎస్ అమలు చేస్తామనడం సిగ్గు చేటన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అందివ్వక పోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మహాసభలో నూతన యుజిఎఫ్ కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ గరివిడి మండలశాఖ గౌరవాధ్యక్షునిగా ఎం.సూర్యనారాయణ, అధ్యక్షునిగా మీసాల రవికుమార్, ఉపాధ్యక్షులుగా జి.పద్మజ, జి.లక్ష్మణ, కోశాధికారిగా డి.సతీష్, జిల్లా కౌన్సిలర్లగా రాజశేఖర్, గొర్లె పద్మావతి, ఎల్.వి.జగన్నాథరావు, బి.బంగారాజు, టి.రాంబాబు, హెచ్.వి.రమణ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.ఎస్.శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు అందించారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

పాలకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

పాలకొండ మండలం విపి రాజుపేట గ్రామానికి దరిలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు





ప్రమాదంలో ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో తంపటాపల్లి గ్రామానికి చెందిన బలగ పోలయ్యకు తీవ్ర గాయాలు కాగ ఈసర్ల శ్రీరంగయ్య, పుటిల పాపారావు, కొయ్యాన దుర్గారావులకు గాయాలయ్యాయి. హుటాహుటీన 108 వాహన సిబ్బందికి సమాచారమందించగా పాలకొండ ఏరియా ఆసుపత్రికి గాయపడ్డ నలుగురిని తరలించారు. ఏరియా ఆసుపత్రి వైద్యసిబ ్బంది చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సంఘటనపై పాలకొండ ఎస్ఐ బి.శివప్రసాదరావు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు

## ఎంఎల్‌సి అభ్యర్ధి వేపాడ చిరంజీవరావు



పాలకొండ, ఫిబ్రవర 15 ప్రభాతవార్త

ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, సామాన్యులకు వ్యక్తులకు పదవులు ఇచ్చి అందలం ఎక్కించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎంఎల్‌సి టిడిపి అభ్యర్తి వేపాడ చిరంజీవరావు విమర్శించారు. బుధవారం స్థానిక షిర్డీసాయి కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి అభ్యర్ధి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్లనుండి ప్రతి ఒక్కరు సమయానికి జీతాలు అందక నానా ఇబ్బందులు పడడం ప్రజలు గమనిస్తునే వున్నారన్నారు. నిరుద్యోగులు ఆలోచించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. టిడిపి ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గంలో ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎలు వున్నా పాలకొండను పట్టించుకునే దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. గిరిజన ఓట్లతో ఎంఎల్‌ఎ అయి అభివృద్ధిని విస మ్మరించారన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీను గాలికొదిలేశారని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, పొదిలాపు క్రిష్ణమూర్తినాయుడు, బిడ్డిక చంద్రరావు, మండల అధ్యక్షులు రామినాయుడు, గంట సంతోష్, సవరతోట ముఖలింగం, ఉదయాన ఉదయ్‌భాస్కర్ చింతా ఉమా, పొన్నాడ నాగేశ్వరరావు, భూపతి, ఆనంద్ తదితరులున్నారు.



# మెగాస్టార్ ఆశీస్సులతో 'శ్రీదేవి శోభన్‌బాబు' రిలీజ్ చేస్తున్నాం

## నిర్మాతలు సుస్మిత కొణిదెల, విష్ణు ప్రసాద్

మెగాస్టార్ చిరంజీవిగారి ఆశీస్సులతో మా శ్రీదేవి శోభన్‌బాబు చిత్రాన్ని ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నామని ఈసినిమా ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుందని నిర్మాతలు సుస్మిత కొణిదెల, విష్ణుప్రసాద్ అన్నారు.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం రాత్రి నిర్వహించారు. సంతోష్ శోభన్, గౌరి జి.కిషన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని సుస్మిత కొణిదెల,విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ట్రైలర్, బిగ్‌టికెట్‌ను విడుదల చేశారు. నాగబాబు, హీరో సంతోష్ శోభన్, హీరోయిన్ గౌరి జి.కిషన్ నిర్మాతలు పాల్గొన్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల,నిర్మాత సుసిత్మ పిల్లలు సమర, సంహిత పాల్గొన్నారు. నాగబాబు మాట్లాడుతూ, మా ఇంట్లోచాలా మంది హీరోలు ఉన్నారని,కానీ ఎవరూ నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇవ్వలేదన్నారు. కానీ సుస్మిత ఈసినిమాలో మంచి క్యారెరక్టర్ ఇచ్చిందన్నారు. అలాగే ఓ వెబ్‌సిరీస్‌లోనూ మంచి పాత్ర ఇచ్చిందన్నారు.. తను అనుకుంటే ఏ హీరో అయినా వస్తారు కానీ, తను అలా కాకుండా నార్మల్ ప్రొడ్యూసర్‌లా అన్ని కష్టాలు పడుతూ ఎక్స్‌పీరియన్స్ సంపాదించుకుంటూ ముందుకు వెళుతోందన్నారు.. మా సుస్మిత త్వరలో మెగా ప్రొడ్యూసర్ అవుతుందన్నారు. తనతోపాటు విష్ణుకి అభినందనలు అని అన్నారు. హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, శ్రీదేవి శోభన్‌బాబు సినిమా సరదాగా గోల గోలగా ఉంటుందనాన్రు.. అచ్చమైన తెలుగు సినిమా ఫిబ్రవరి 18న రాబోతోం దన్నారు.. అ నిర్మాత విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, ఈచిత్రం ఫన్నీగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. సపోర్ట్‌చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ గౌరి.జి,

## 'జైలర్' పై ఆసక్తికరమైన అప్‌డేట్



తలైవర్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా స్టార్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న తాజా సాలిడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జైలర్. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈసినిమా క్యాస్టింగ్ పరంగా అంతకంతకూ ఆసక్తిగా మారుతూ వెళ్తోంది.. మరి ఇదిలా ఉండగా, ఈసినిమాపై ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ బజ్ విన్పిస్తోంది. ఈసినిమాలో ఇతర పరిశ్రమల నుంచి పలువురు స్టార్ నటులను కామియో రోల్ కోసంగాను యాడ్ చేస్తున్నట్టు తెలుస్తోంది.. మరి దీనిపై మరింత క్లారిటీ ఉంది. ఇక ఈసినిమాను అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ పతాకం నిర్మిస్తోంది.

## ఎన్టీఆర్‌తో ఫ్రెండ్‌షిప్‌పై..



తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఆర్‌ఆర్‌ఆర్ అందరికీ తెలిసిందే. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన చిత్రమిది. ఈచిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రంతో రామ్‌చరణ్, ఎన్టీఆర్‌ల ఫ్రెండ్‌షిప్ మరింత స్ట్రాంగ్ అయ్యింది. అయితే వీరి స్నేహం గురించి మెగాపవర్‌స్టార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గోల్డెన్‌గ్లోబ్ అవార్డ్సకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విషయాలను వెల్లడించారు. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. ఆర్‌ఆర్‌ఆర్ మూవీ షూటింగ్‌కు ముందు నుంచి మేం చాలా క్లోజ్ ఫ్రెండ్స్.. ఈచిత్రం అనేది మా ఫ్రెండ్‌షిప్‌ను ప్రపంచవానికి వెల్లడించటానికి మీడియం అయ్యింది.. అయితే సినిమాల్లో కాంపి టీషన్ విషయానికి వస్తే, కచ్చితంగా ఉండేది. కాకపోతే అది హెల్దీ కాంపిటీషన్ అంటూ పేర్కొ న్నారు. రామ్‌చరణ్ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

## కొత్త ప్రాజెక్టులపై బిజీబిజీ



నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తిసురేష్‌తో నటించిన తాజా చిత్రం దసారా ..దీనిపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఆల్‌రెడీ నాని తన కెరీర్‌లో మైల్ స్టోన్ 30వ చిత్రంను కొత్త దర్శకుడితో అయితే స్టార్ట్ చేశారు.. మరి ఈసినిమాల పనుల్లో అయితే నాని ఫుల్‌బిజీగా ఉన్నారు. ఇపుడు ఆయన తదుపరి ప్రాజెక్టుకు సంబంధించి ఇంట్రెస్టింగ్ బజ్ అయితే కొన్ని రోజులు నుంచి వైరల్ అవుతోంది.. దసరా చిత్రం కంటే ముందు నాని హీరోగా చేసిన మరో బ్యూటిఫుల్ చిత్రం అంటే సుందరానికి కోసం తెలిసిందే.. ఈ చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ దర్శకుడు వివేక్ ఆత్రేయ తెరకెక్కించారు. అయితే ఈసినిమా డీసెంట్ హిట్‌గా నిలిచింది. ఇదే దర్శ:కునితో నాని తన తదుపరి చిత్రాన్ని ఒకే చేసినట్టుగా టాక్ విన్పిస్తోంది. వాస్తవం తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి.

# శాకుంతలం నుంచి మధు గతమా.. లిరికల్ సాంగ్




మధుర గతమా. .కాలాన్నే ఆపకా.. ఆగావే సాగకా.. అంగుళికమా జాలైనా చూడకా.. చేజారవే వంచికా.. అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వ్యక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గాంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల... శాపం కారణంగా దుష్యంతుడు కూడ తన భార్యను మరచిపోతాడు.. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది? శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది? అనే విషయాలు తెలుసుకోవాలంటే శాకుంతలం సినిమా చూడాల్సిందే అని అంటున్నారు ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం శాకుంతలం.. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో స్టార్‌హీరోయిన్ సమంత ఒదిగిపోయారు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, దిల్‌రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ, ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే దాన్ని మించిపోయేలా అద్భుతమైన సాంకేతిక విలువలతో ప్రతి ప్రేమ్‌ను కళ్లప్పగించి చూసేంతగా గొప్పగా తెరకెక్కించారు డైరెక్టర్ గుణశేఖర్.. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లియర్‌గా తెలిసింది.. మంగళవారం ఈ విజువల్ వండర్ నుంచి మధుర గతమా.. అనే పాటను యూ నిట్ విడుదల చేసింది.. ఓ ఎమో షనల్ టచ్‌తో సాగుతూ భార్యభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈచిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందించారు.



## నాకిది కమ్‌బ్యాక్ మూవీ

**మరాఠీకి చెందిన కథానాయిక కశ్మీర పర్దేశి పలు యాడ్స్‌లో కూడ చేసిన ఆమె తెలుగులో నాగశౌర్య నటించిన 'నర్తనశాల' చిత్రంలో నటించింది. ఇపుడు తెలుగులో కిరణ్ అబ్బవరంకు జోడీగా వినరో భాగ్యము విష్ణుకథ చిత్రంలో నటించింది. జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈసినిమా గురించి ఆమె మాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

తిరుపతి నేపథ్యంలో రూపొందిన కథ ఇది .. ఎంతో పవిత్రంగా ఫీలై ఈ మూవీ చేశాను. తిరుపతిలో షూటింగ్ ఎంతో బాగా జరిగింది.. గీతా ఆర్ట్స్ వారి సహకారం మరువలేనిది.. నిజానికి ఇదొక సరికొత్త ఎక్స్‌పీరియన్స్ నాకు.. గతంలో చేసి కమర్షియల్ యాడ్స్ నాకు నటనపరంగా ఉపయెగపడ్డాయి.. ఇక్కడ సిఇమాల్లో కంటెంట్‌కూ మరాఠీ కంటెంట్‌కు కంపేర్ చేస్తూ ఇలా అన్నారు. ఇక్కడ సినిమా కథలన్నీ కమర్షియల్ యాంగిల్‌లోనే ఉంటాయి. కొన్ని కంటెంట్ ఉన్నా కామెడీ జోడింపుతోపాటు కల్పితాలుగా చూపిస్తారు. అదే మరాఠీ సినిమాల్లోని కథలు సహజత్వానికి దగ్గరగా ఉంటాయి.. కంటెంట్ బేస్డ్ సినిమాలు పొయటిక్‌గా ఉంటాయి. పాటలు అర్థవంతంగా ఉంటాయి. కొన్ని కామెడీ సినిమాలూ ఉంటాయి.. అయితే కమర్షియల్ కోసం చ తక్కువగా ఉంటుందని తెలియజేసింది.. తెలుగు కొంచెం అర్థం అవుతుంది.. మహారాష్ట్ర రాజ్‌పుట్‌కు చెందిన అమ్మాయిని నేను.. నా క్యారెక్టర్ దర్శన మంచి యాక్టింగ్‌కు అవకాశం ఉన్న పాత్ర .. ఏ లాంగ్వేజ్ అయినా హావభావాలు అనేది ముఖ్యం.. లాంగ్వేజెస్ కాదు ముఖ్యం. పాత్ర ఏదైనా దానికి న్యాయం చేయాలనేది నా పాలసీ, కిరణ్ అబ్బవరంతో చాలా హ్యాపీ జర్నీ.. నైస్ పర్సన్. కమర్షియల్, ఎంటర్‌టైన్‌మెంట్ రెడూ తెలుగు సినిమాల్లో చూశాను.. మరాఠీ సినిమాలు కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంటాయి.. గీతా ఆర్ట్స్‌లో పనిచేయటం చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది. సీనియర్ నటుల నుంచి చాలా విషయాలను నేర్చుకున్నాను.. ఈ మూవీ నాకు తప్పకుండా కంబ్యాక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను.. తెలుగులో మంచి స్క్రిప్టులు వింటున్నాను.. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. బాలీవుడ్‌లో ఓ మూవీకి కమిట్ అయ్యాను. త్వరలోనే వివరాలు చెబుతా.

## కెరీర్‌లోనే బిగ్గెస్ట్ గ్రాసర్..

ఇళయ దళపతి విజయ్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం వారిసు.. మన టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి తెరకెక్కించారు. ఈచిత్రం తమిళంలో మాత్రమే కాకుండా తెలుగులో కూడ విజయ్ కెరీర్‌లో మంచి వసూళ్లు రాబట్టుకుంది.. ఈసినిమా




రీసెంట్‌గానే వరల్డ్‌వైడ్‌గా 300 కోట్ల భారీ గ్రాస్ మార్క్‌ను టచ్ చేసినట్టు మేకర్స్ తెలిపారు. ఇపుడు ఈసినిమా విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచినట్టు తమిళసినీవర్గాలు చెబుతున్నాయి.. దీంతో ఈసినిమాకు ఎనలేని క్రేజ్ వస్తోంది.. దిల్‌రాజు ప్రతిష్టాత్మకగా నిర్మాణం వహించిన ఈచిత్రానికి థమన్ సంగీతం అందించిన విషయం తెలిసిందే.

## 'సిద్ధార్ధ్ రాయ్' కాన్సెప్ట్ పోస్టర్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి వంటి స్టార్ డైరెక్టరలతో అతడు ఆర్య పౌర్ణమి, భద్ర, లెజెండ్ వంటి చిత్రాలకు పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ చాప్ దీపక్ సరోజ్... శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి.యేశస్వి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను




తాజాగా విడుదల చేశారు. ఈచిత్రానికి సిద్ధార్ధ్ రాయ్ అనే టైటిల్‌ను పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్‌శంకర్ ఆవిష్కరించారు.. అల్లు అరవింద్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎస్‌ఎక్ సెంట్రిక్ లైఫ్ స్టోరీ అనేది సినిమా ట్యాగ్‌లైన్.. రెండు పోస్టర్లు యువతను ఆకట్టుకుంటూన్నాయి.. ఒక పోస్టర్‌లో దీపక్ సరోజ్ నోట్లో రెండు సిగరెట్లతో , చేతిలో ఎర్ర గులాబీని పట్టుకున్నాని ఉన్నాడు. పొడవాటి జుట్టు గడ్డంతో దీప్ తన దుస్తుల మొత్తం రక్తంతో కన్పిస్తున్నాడు. మరో పోస్టర్‌లో లవర్ పాత్ర పోషించిన తన్వి వేగితో లిప్‌లాక్ చేస్తూ కన్పించాడు.. సిద్ధార్ధ్ రాయ్ న్యూ జనరేషన్ లవ్‌స్టోరీ అని ప్రతేయకంగా చెప్పనవసరం లేదు. ఈచిత్రం ఇప్పటికే హైదరాబాద్, విశాఖలోని బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు.

## 'కొంచెం చూసి ప్రేమించు డూడ్'



వేద ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై గోదావరి రెస్టారెంట్ దుబాయ్ సహ నిర్మాణంలో గౌతు మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తీక్‌రెడ్డి వరుణ్: దగ్గుబాటి సంయుక్తంగా నిర్మించిన చిత్రం కేసీపీడి (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్‌డే సందర్భంగా యూనిట్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. సినిమా మార్చిలో షూటింగ్ మొదలుకొని సమ్మర్‌కు విడుదలకు సిద్ధం అవుతుందని తెలిపారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం వారి ఆలోచనల ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో తెరకెక్క బోతోందని తెలిపారు.. తనీష్ అల్లాడి, శ్రీరామ్ రెడ్డి, ద్వారక విడిఎస్ (బంటి), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పాసల , దివ్య దిల్షోకర్ తదితరులు నటిస్తున్నారు.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా టాలీవుడ్ స్టార్‌హీరో!

కోలీవుడ్ స్టార్ హీరోధనుష్ హీరోగా సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా తెరకెక్కిన తాజా చిత్రం 'వాతి' తెలుగులో 'సార్' అనే టైటిల్‌తో రిలీజ్‌కానుంది.. ఈ మూవీపై ధనుష్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియెన్స్ ఆసక్తికగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీని సితార



ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ ఇర్మిస్తున్నాయి.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజా సమాచారం ప్రకారం త్వరలో జరగనున్న ప్రిరిలీజ్ ఈవెంట్‌కు టాలీవుడ్ స్టార్ హీరో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిసింది.. దీనిపై యూనిట్ అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది.

## రైతుల ధాన్యం పూర్తిగా కొనాలి

గార, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రైతుల వద్ద నున్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు, కార్యదర్శి ఎల్.రాధాకృష్ణరెడ్డి, జల్లు రాజీవ్ కోరారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. తాము పండించే పంటను అమ్ముకోలేని స్థితిలో ఉన్నారని దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే రైతుల వద్దనున్న ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు.

## సాగునీటి కాలవలు బాగుచేయాలని వేడుకోలు

గార, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని వంశధార కుడి కాలువల ద్వారా సాగు నీరందించే కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తీయించాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. అలాగే పలు సాగునీటి చెరువుల్లోని గుర్రపుడెక్కను కూడా తొలగించాలని కోరుతున్నారు.

## పొత్తంగి ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ లక్ష్మణరావు

మందస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాఠశాల సందర్శనలో భాగంగా మండల విద్యా శాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు ప్రతి తరగతిని సందర్శించి ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి పాఠశాల అకడమిక్ పరంగా విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పాఠశాల వాతావరణం ఆహ్లాదంగా ఉంటే విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో అభ్యసనం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. అలాగే పాఠశాలలో పని చేస్తున్న ఆయాకు పరిశుభ్రతకు సంబంధించిన సూచనలు ఇచ్చారు.



## ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

మందస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మందస గ్రామంలో దండాసివీధికి చెందిన కొమ్మన సంతోషి అనే ఒక నిరుపేద మహిళ భర్తను కోల్పోయింది. ఆ తల్లికి ఇద్దరు ఇద్దరు ఆడబిడ్డలు. తిత్లీ సమయంలో పాడైపోయిన ఆ ఇంటిని ఇప్పటి వరకు బాగు చేయించు కోలేని పరిస్థితి. రోజు పలాస వచ్చి ఆ తల్లి కష్టపడి వచ్చే కూలి డబ్బులను తీసుకువెళ్లి ఆ ఇద్దరు ఆడ బిడ్డలకు పోషించుకుంటూ వస్తుంది. ఆ ఆడబిడ్డలకు కనీసం వేసుకోవడానికి బట్టలు కూడా లేవు. ఆ ఇంటి పరిస్థితి చూసి గుండె బరువెక్కిందని ప్రముఖ సామాజికవేత్త మన్యాల శ్రీను అన్నారు. ఆ ఇంటి నిర్మాణం చేపడతానని మన్యాల శ్రీను 15వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆమె ఇంకా ఎవరైనా సాయం కోసం ఎదురు చూస్తుందని వీధిలో ఉన్న పెద్దలు తెలిపారు. నిరంతరం పేదవాళ్లకి సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి వారికి మందస ప్రజలు అభినందనలు తెలిపారు.

## రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించుకోవాలి

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల కల మట క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర పట్టభద్రు ల అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు పరిచయం చేస్తూ, రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు పట్టు దలతో పని చేయాలని, రేపటి సాధారణ ఎన్నికల గెలుపు ఈ ఎమ్మెల్సీ గెలుపుతోనే ఆరంభం కావాల ని మాజీ శాసనసభ్యులు మరియు తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ కుటుంబానికి పరామర్శ

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాతపట్నం మండలం సవర తిడ్డిమి గ్రామానికి చెందిన లోకొండ లక్ష్మీనారాయణ ఎలిఫెంట్ ట్రాకర్‌గా విధులు నిర్వహిస్తూ భామిని మండలంలో ఏనుగులు తరలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఏనుగుల దాడిలో మృతి చెందారు. బుధవారం ఆయన కుటుంబాన్ని విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖ రావు, నాగాలపల్లి నాగేశ్వరరావు, పడాల రాజారావు, తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు ఉన్నారు.

**ఎల్.ఎన్.పేట మండలంలోని ఎల్.ఎన్.పేట సెంటర్ నందు మడపాన భుజంగరావు, గౌరమ్మ దంపతుల కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరై నవ వధూవరులు అశోక్, కళ్యాణిలను ఆశీర్వదించారు.**
**- ప్రభాతవార్త-పాతపట్నం**





**ఎల్ఎన్‌పేట మండలం చిన్న కొల్లివలస గ్రామంలో శ్రీసంతోషిమాత, శ్రీ.శ్రీ.శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొన్నారు.**
**- ప్రభాతవార్త-పాతపట్నం**

## రోడ్డుకు అడ్డంగా చెత్తబుట్ట... వాహనాలకు అంతరాయం

ఆమదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కృష్ణాపురం 2వ వార్డు జంక్షన్‌లో చెత్త సేకరణ బుట్ట రోడ్డుకు అడ్డంగా పెట్టడం వలన పలు వాహన చోదకులు గాయాల పాలవుతున్నారు. ఒక సైడుకు ఉంచకుండా మున్సిపల్ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా పెట్టడం వల్ల పలు వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. ఈరోడ్డు గుండా పలు భారీ వాహనాలు ప్రయాణించడంతో పాటు ఎ.బి. రోడ్డుకు అనుసరించి ఉండడంతో పాటు ఇటు శ్రీకాకుళం వెళ్లడానికి ప్రధాన రోడ్డు అవ్వడం వల్ల బిజీగా ఉండే రహదారిపై ఇలా అడ్డంగా చెత్తబుట్ట పెట్టడం వల్ల పలు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఈ చెత్తసేకరణ బుట్ట రోడ్డుకు అడ్డంగా ఉండడం వల్ల ప్రయాణీకులతో పాటు వాహనాలు నడిపేవారు పలు ఇబ్బందులకు గురౌతున్నారు. పలు ఇబ్బందులు పడుతున్నా తొలగించండని పలుమార్లు పారిశుధ్య కార్మికులకు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని కృష్ణాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెత్త సేకరణ బుట్టను ఒక సైడుకు తొలగించాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు. ఇటీవల ఒక ఆర్టీసీ బస్సు కూడా ప్రమాదానికి తృటిలో తప్పిపోయింది. ఈ విషయంపై ఇన్‌చార్జ్ కమిషనర్ కొల్లి అప్పలనాయుడును వివరణ కోరగా స్పందించలేదు.

## ఉర్లాంలో కిమ్స్ హాస్పిటల్ ఉచిత మెగా వైద్యశిబిరం

నరసన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఉర్లాంలో గ్రామసర్పంచ్ పోలాకి నరసింహామూర్తి ఆధ్వర్యంలో శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు బీసీ హాస్టల్ ఉర్లాంలో నిర్వహించారు. గుండె, కిడ్నీ, ఎముకలు మరియు సాధారణ వ్యాధులపై పలు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పోలాకి జెడ్పీటిసి సభ్యులు, నరసన్నపేట యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య శిబిరాన్ని ప్రారంభించి పలు వైద్య సేవలను తిలకించారు. వీరితో పాటు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటిసి సభ్యులు చింతు అన్నపూర్ణ రామారావు, ఎంపీటీసీ ఉర్లాం నడిమింటి లక్ష్మి, నరసన్నపేట మాజీ పిఏసిఎస్ సభ్యులు సురంగి నరసింహారావు పాల్గొన్నారు. గ్రామప్రజలు, పరిసర ప్రాంతాలకు చెందిన వారుఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.

## పాలనాయుడుపేటలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పాలనాయుడుపేట గ్రామంలో ఈ నెల 17 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలు పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే జట్లు తమ పేర్లు రూ.500లు చెల్లించి నమోదు చేసుకోవాలని అందులో పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన జట్లుకు మొదటి బహుమతిగా రూ.25వేలు, రెండో బహుమతిగా రూ.20వేలు, మూడు, నాలుగు బహుమతులుగా రూ.10వేలు చొప్పున నగదు, షీల్డ్‌లు అందిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలకు సంబంధించిన మిగతా వివరాలు కోసం 9640187894, 7075452101 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## రేపట్నుంచి మహేంద్రగిరిపై శివరాత్రి ఉత్సవాలు

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



గజపతిజిల్లాలో ప్రసిద్ధి గాంచిన మహేంద్రగిరి పర్వతాన్ని కలెక్టర్ లింగరాజ్ పండా, ఎస్పీ స్వాతి, ఎస్.కుమార్ తదితర అధికారులు పర్యటించారు. రేపట్నుంచి 18వరకు జరగనున్న శివరాత్రి ఉత్సవాలకు కొండపై చేయాల్సిన ఏర్పాట్లుపై అధికారులతో మాట్లాడారు. ఈసారి నిర్వహించే ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సమితి అధికారులకు ఆదేశించారు. కరోనా కారణంగా గత మూడేళ్ల శివరాత్రి ఉత్సవాలు నిర్వహించని విషయం తెల్సిందే. మహాశివరాత్రి రోజున పర్వతంపై గజపతి జిల్లా, పక్క జిల్లాలతో పాటు ఆంధ్రా నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉత్సవాలు చేపేట్టందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## మళ్లీ పట్టాలెక్కిన ఇఎంయు పాసింజర్ రైలు






జలుమూరు/నరసన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఇఎంయు (పలాస-విశాఖపట్నం) రైలు బుధవారం పట్టాలెక్కింది. కోవిడ్ కారణంగా నిలిపి వేసిన రైలు బుధవారం పునఃప్రారంభించడం వెనుక శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఎంతో ఉందని పలువురు అంటున్నారు. ఈ క్రమంలో పొందూరు రైల్వేస్టేషన్‌లో ఎంపీ రామ్మోహన్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా ఉర్లాం రైల్వేస్టేషన్‌లో ఇఎంయు ఆగిన వెంటనే శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఉర్లాం పరిధిలో ఉన్న ప్రజలు, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ద్వారా ఎంపికి పూరి-తిరుపతి రైలుకు ఉర్లాం రైల్వేస్టేషన్‌లో నిలుపుదల (హాల్టు) కల్పించాలని వినతిపత్రం అందించి, ఇఎంయు పాసింజరు రైలు వచ్చునందుకు కృషి చేసిన ఎంపికి కృతజ్ఞతలు తెలుపుతూ, పుష్పగుచ్ఛము, దుశ్శాలువతో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జల్లు చంద్రమౌళి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైలును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాపార ఉద్యోగ ప్రయాణాలకు గతంలో మాదిరిగానే ఎక్కువ మంది ప్రయాణీకులు సద్వినియోగపర్చుకోవడం ద్వారా రైల్వేశాఖకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అదే విధంగా నరసన్నపేట మండలంలో ఉన్న ఎటువంటి సదుపాయాలు లేని గ్రామాలు లుకలాం, కామేశ్వరిపేట, కొల్లవానిపేట, ముసురుగట్టు, అంబాజీపేట, కొత్త పొలవలస మరియు మిగిలిన గ్రామాలకు ఏ విధమైన రైల్వే మార్గం లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో 1980 స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు రైల్వే అధికారులకు సిఫార్సు చేసి రిక్వెస్ట్ స్టాప్ కామేశ్వరిపేట గ్రామం వద్ద పాసింజరు రైలు ఆపేవారు. కరోనా కారణంగా ఆ సదుపాయం కోల్పోయామన్నారు. కావున ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మా గ్రామ ప్రజలపై దయతలచి రైల్వే అధికారులకు తెలియజేసి యధావిధిగా పాసింజరు రైలుకు రిక్వెస్ట్ హాల్టు ఇప్పించాలని మరో వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు అడపా చంద్రశేఖరరావు, శిమ్మచంద్ర, గొద్దుచిట్టిబాబు, కన్నేపల్లి ప్రసాదరావు, శిమ్మ జగన్నాధం, కొల్ల ఈశ్వరరావు, అప్పారావు, కీర్తి సీతారాం, లుకలాపు నారాయణప్పుడు, జలుమూరు మండల నాయకులు బగ్గ గోవిందరావు, బాలకుమారు, ఆయా ప్రాంత ప్రజలు లుకలాపు కృష్ణారావు, రామరాజు, వెలుగు శ్రీరాములు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన 'సిరిపురం'

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం నేత, ప్రముఖ విద్యావేత్త, పారి శ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు బుధవారం తన మిత్రబృందం సభ్యులతో కలిసి కొత్తూరు మండలంలోని కడుము, నివగాం, కర్లెమ్మ గ్రామాలను సందర్శించారు. ఈ మేరకు కడుమ పంచాయతీ సర్పంచ్ గుజ్జ రామారావు తల్లి గుజ్జ నరసమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే నివగాం ఎంపీటీసీ సభ్యులు బిల్లింగి అప్పయ్య మరణవార్త తెలుసుకుని సంజీవరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు కర్లెమ్మ గ్రామానికి చెందిన సాకేటి ప్రవీణ్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శల కార్యక్రమాల్లో సిరిపురం తేజేశ్వరరావు వెంట సిరిపురం మిత్రబృందంతో పాటు సిరిపురం యూత్ కూడా పాల్గొనడం విశేషం.

## ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు ఘన స్వాగతం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మండలంలోని హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌లో స్థానిక టీడీపీ నాయకులు పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. కరోనా కారణంగా ఇఎంయు ట్రైన్ నిలిపి వేశారు. తిరిగి బుధవారం నుంచి ట్రైన్ ప్రారంభించడం జరిగింది. రామ్మోహన్‌నాయుడు పొందూరు నుంచి పలాస వరకు అదే ట్రైన్‌లో ప్రయాణిస్తూ మార్గమధ్యలోని పలు స్టేషన్‌లలో అభిమానులు ఆయన ఘన స్వాగతం పలికారు. హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ వద్ద మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజా సత్యన్నారాయణ, మక్క లక్ష్మణరావు, ఆనందరావు, పరిసర గ్రామాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు ఆయనకుస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## అడుగడుగునా అచ్చెన్నాయుడుకు జన నీరాజనం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండలంలోని పాకివలస గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామం వరకు టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు ప్రజలు నీరాజనం పట్టారు. సరియాపల్లి, కొత్తపల్లిలో పలు శుభ కార్యక్రమాలు, పరామర్శలలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయనకు అభిమానులు అడుగడుగునా నీరాజనం పలికారు. ముందుగా పాకివలస గ్రామంలో అక్కడ టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పూలదండలతో ముంచెత్తారు. ముస్లీం సోదరులు వారి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దంత గరీబులగెడ్డ వద్ద ఆ గ్రామానికి చెందిన కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో సత్కరించారు. సరియాపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావుల కుమారుని వివాహం ఈ నెల 23న కానుంది. ముందుగా ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో పలు శుభకార్యక్రమాలలో పాల్గొని అనంతరం పలువురికి పరామర్శించారు. ఈయన వెంట మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, బోయిన సత్య శ్రీనివాస్, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), ముద్ద రాందాసు, చింతల సింహాచలం, బోర నాగభూషణరావు, జి.నర్సింగరావు, బోర అప్పారావు, మస్తాన్, సిమ్మ సింహాచలం, నౌపడ రామారావు, దుబ్బ బాబూరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



## కబడ్డీ పోటీల విజేత యమాలపేట

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని సీతారాంపురంలో జరిగిన కబడ్డీ పోటీలలో యమాలపేట జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. అలాగే ద్వితీయ స్థానంలో నౌపడ జట్టు నిలిచింది. మూడు, నాలుగో స్థానంలో వరుసగా మూలపేట, సీతారాంపురం జట్లు నిలిచాయి. విజేత జట్లుకు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లను జెడ్పీటిసి పాలవసంతరెడ్డి బుధవారం అందించారు. ఈ టోర్నమెంట్‌లో మండలం నుంచి 30 జట్లు పాల్గొనగా చివరకు నాలుగు జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పాల మహేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కరరావు, దల్లి రాజన్నరెడ్డి, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఈఎంయు రైలు

**-ఎంపీ రామ్మోహన్‌నాయుడు**

ఆమదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా సామాన్య ప్రయాణీకుల సౌలభ్యం కోసమేనని ఈఎంయు రైలు విశాఖపట్నం-పలాస, పలాస-విశాఖపట్నం ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. బుధవారం పొందూరు నుంచి ఆమదాలవలస వరకు ట్రైన్‌లో ప్రయాణీకులతో కలిసి ప్రయాణం చేసి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కృషితో ఈఎంయు రైలు పలాస విశాఖపట్నంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కరోనా కాలంలో నిలిచిపోయిన ఈ రైలును పునరుద్దరించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వంలోని రైల్వేశాఖ అధికారులు మంత్రులతో చర్చించి బుధవారం నుంచి పునః ప్రారంభం అయ్యేలా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పొందూరులో ప్రయాణీకులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను ఎంపీ, కూన రవికుమార్‌లు అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో నిలుపుదల చేసిన పాసింజర్ రైలు రైల్వేశాఖ మళ్లీ నడుపుతుందన్నారు. జిల్లాకేంద్రంలో అతి పెద్ద రైల్వేస్టేషన్ అయిన ఆమదాలవలసలో 32 రైళ్లు నిలుపు చేయడం లేదని కనీసం 15 రైళ్లయినా నిలుపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నానని వివరించారు. జిల్లాలో రైల్వేస్టేషన్‌లలో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపు చేయడం లేదని దీనికి సంబంధించి రైల్వేశాఖ మంత్రి అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చానని వివరించారు. స్థానిక నాయకులు జిల్లాసమస్యలను ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలకు వివరించారు. జిల్లా వాణిని పార్లమెంట్‌లో వినిపిస్తానని స్పష్టం చేశారు. ముందుగా రైల్వే అధికారులు దానికి టీడీపీ నాయకులు రామ్మోహన్‌నాయుడు, రవికుమార్‌కు స్వాగతం పలికారు. స్టేషన్ మాస్టర్ మొదలవలస రవి, రిజర్వేషన్ బుకింగ్ సూపర్‌వైజర్ శివశంకర్, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, కొండబాబు, గోవిందరావు, మురళి, గురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో చేర్చితే కఠిన శిక్షలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



బాలకార్మికులను పనిలో చేర్చితే కఠినంగా శిక్షించే చట్టాలు అమలులో ఉన్నాయని సోంపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.సూర్యనారాయణ అన్నారు. జిల్లా మానవ హక్కుల అక్రమ రవాణా విభాగం ఐసిడిఎస్ కార్మికశాఖ, రెవెన్యూ, చైల్డ్‌లైన్ బృందాలతో కలిసి ఎం.తోటూరు సత్యసాయి స్కూల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన కల్పించారు. రత్తకన్నలో ఇటుకలబట్టీలు హోటళ్లను తనిఖీ చేశారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని, 18 సంవత్సరాల్లోపు పిల్లలను ప్రమాదకర వృత్తుల్లో నియమించరాదని చెప్పారు. వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించారు. రోజుకు 8 గంటలు మాత్రమే పని చేయాలని, కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గురుప్రసాద్, ఎస్సై ఎల్.వెంకటరావు, ఎఎస్సై రమణమూర్తి, ప్రోగ్రాం మేనేజర్ బాలకృష్ణ, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, చైల్డ్‌లైన్ వలంటీర్ కృష్ణబాబు, టౌన్ హెచ్‌సి రామారావు, సత్యసాయి హెచ్‌ఎం కిరణ్ లిమాయి, తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలో దురాక్రమణ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఈదుపురం సచివాలయం 1 పరిధిలో లేఅవుట్ 1లో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ కాలనీలో ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఎంపిటిసి ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్ చెప్పారు. దూపాన పూర్ణమ్మ అనే మహిళ ఇంటి నిర్మాణాన్ని కొంతమంది అడ్డుకుంటున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అభ్యంతరాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని, నిర్మాణాన్ని అడ్డుకోకూడదని చెప్పారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం లభిస్తుందని ఎంపీటీసీ మద్దు వెంకటరావు పేర్కొన్నారు. కంచిలి మండలం బూరగాం గ్రామంలో పంటలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తిరుగుతూ ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఆకుకూరలు కలిపి ఎకరానికి 12 కేజీలు చొప్పున వేసి 45 రోజులు భూమిపై ఉంచి తర్వాత దాన్ని కలియ దున్ని వరినాట్లు వేసుకోవడం వలన భూసారం పెరుగుతుందని సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని, వానపాములు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు మస్టీల మన్మధరావు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, డివిజన్ యాంకర్ యశోద పాల్గొన్నారు.

## మరువాడలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ గ్రామంలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో వీధులు శుభ్రపర్చి మురికి కాలువల్లో పూడికలు తొలగించారు. అనంతరం బ్లీచింగ్ చల్లారు. ప్రస్తుతం మండలంలో పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో మరువాడలో పారిశుధ్యంపనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్, ఆశా వర్కర్ కృష్ణవేణి, వార్డు మెంబర్స్ సుగ్గు సీతయ్య, గంట అయ్యప్ప, వసంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కలమట ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల సిరుసువాడ గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అసమర్థతను ప్రజలకు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని వివరించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, ఎంపీటీసీ చెంగల దివ్య, నిద్దన భాస్కరరావు, నూలు వీరభద్రస్వామి, జగదీష్, రామచంద్రపాత్రో, చెంగల అజయ్, వెంకటరమణ, కామేష్, శ్రీరాములతో పాటు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బెల్లుపడ డీలర్‌పై 6ఎ కేసు నమోదు

కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కంచిలి మండలం బెల్లుపడ డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు డిప్యూటీ తహశీల్దార్ పైల కూర్మారావు పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం డీలర్ అవకతవకలకు పాల్పడుతున్నట్లు సర్పంచ్‌తో సహా గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో బుధవారం గ్రామంలో విచారణ చేపట్టారు. డీలర్ గమ్మంగి సూర్యకళ డిపోలో పిడిఎస్ బియ్యం 800 కేజీలు, కందిపప్పు 96 కేజీలు స్టాకు బ్యాలెన్స్ చూపించాల్సి ఉన్నప్పటికి డిపోలో నిల్వ లేనందు వల్ల ఆమెపై 6ఎకేసు నమోదు చేశారు.మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.అపర్ణ, బాలాజీ, గోవిందరావు పాల్గొన్నారు.

## బ్రిడ్జి స్కూల్‌ను తనిఖీ చేసిన సమన్వయ అధికారిణి గ్రేస్

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం ఏపీ గురుకులాల విద్యాలయాల సమన్వయ అధికారిణి జి.గ్రేస్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల నైపుణ్యత, భోజన సదుపాయాలు పరిశీలించారు. ఉపాధ్యాయులందరితో మాట్లాడి రాబోయే ఇంటర్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పక్కా ప్రణాళికతో మంచి విజయాలను సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.అర్చన, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**
I, **RAMESH ROUTHU**, Service No: 10329727K, Rank: HAV, name of 125 INF Bn (TA) THE GUARDS, C/o 56 APO. My Mother's name is wrongly mentioned in my Army service records as **SARASWATI** instead of **SARASWATI ROUTHU** and her date of birth is 14-07-1960 please rectify in my army all records vide affidavit dated: 08-02-2023 for all purpose.

**CHANGE OF NAME & DATE OF BIRTH**
I, **RAMESH ROUTHU**, Service No: 10329727K, Rank: HAV, name of 125 INF Bn (TA) THE GUARDS, C/o 56 APO. My Father's name is wrongly mentioned in my Army service records as **THAVUDU** instead of **THAVITINAIDU ROUTHU** and his date of birth is 09-02-1961 please rectify in my army all records vide affidavit dated: 08-02-2023 for all purpose.

16-2Pg10:Layout 1 2/16/23 12:25 AM Page 1



## చీఫ్‌సెలెక్టర్‌పై వేటుకు బిసిసిఐ సిద్ధం!

**న్యూఢిల్లీ:** మీడియా స్టింగ్ ఆపేషన్‌లో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మపై బిసిసిఐ వేటువేసేందుకు యోచిస్తోంది. భారత క్రికెటర్లు ఫిట్‌నెస్ సాధించేందుకు ఇంజెక్షన్లరూపంలోడ్రగ్స్ తీసుకుంటున్నారని వెల్లడించిన సంగతి తెలిసిందే. కోహ్లీ రోహిత్‌శర్మ మధ్య ఇగో ఫైట్‌నడుస్తోందని అన్నాడు. అలాగే కోహ్లీ బిసిసిఐ మాజీ అధ్యక్షుడు గంగూలీమధ్య జరిగిన సంభాషనల్ని కూడా ఈ స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్‌శర్మ బయటపెట్టాడు. జట్టు రహస్యాలతోపాటు టీమిండియాలో ఏంజరుగుతుంటో కూలంకషంగా చేతనశర్మ చెప్పడంతో బిసిసిఐలో దుమారం రేగింది. ఆతనిపై వేటువేయాలని బిసిసిఐపెద్దలు భావిస్తున్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాతచేతన్‌శర్మని చీఫ్‌సెలక్టర్‌బాధ్యతలనుంచి తప్పించాలని బిసిసిఐ భావించింది. కానీ పాత సెలక్షన్ కమిటీసభ్యులను తప్పించినా చేతన్‌శర్మనిమాత్రం కొనసాగించారు. తాజా స్టింగ్ ఆపరేషన్‌తో ఇపుడు ఆతనిపై వేటు తప్పేటట్లులేదు. టీమిండియా సమావేశాలు సెలక్షన్ కమిటీ సమావేశాలు, ఆటగాళ్ల, బిసిసిఐ మధ్య జరిగే సంభాషణలు ఎవ్వరూ లీక్‌చేయకూడదు. జట్టుభవిష్యత్తునుప్రమాదంలో పడేస్తుంది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌లో మొత్తం వెళ్లగక్కాడు. డోపింగ్‌టెస్టులకు దొరక్కుండా ఇంజక్షన్లుతీసుకుంటున్నట్లు కూడా చెప్పాడు.



## టీమిండియా నంబర్‌వన్

### ఐసిసి ర్యాంకుల్లో అన్నింటా అగస్థానమే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు అత్యంత అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి బుధవారం విడుదలచేసిన టీమ్ ర్యాంకింగ్స్‌లో మూడు ఫార్మాట్లలోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలిచింది. ఇప్పటివరకూ ఆసియాలో ఏ దేశం టీమ్‌కు కూడా ఈరికార్డుసాధ్యం కాలేదు. వారం రోజుల క్రితంవరకూ వన్డే, టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో ఉన్న టీమిండియా గత శనివారం నాగ్‌పూర్‌టెస్టులో ఆస్ట్రేలియా జట్టును ఓడించడంతో టెస్టుల్లోను అగ్రస్థానంలోకి వచ్చింది. ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ప్రస్తుతం 115 పాయింట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా టీమ్ 111 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ 106, న్యూజిలాండ్ వంద, దక్షిణాఫ్రికా 85 టాప్ ఐదుస్థానాల్లో కొనసాగుతున్నాయి. అలాగే టి20 ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 267 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఇక్కడ కేవలం ఒక్కపాయింట్ వ్యత్యాసంతోనే ఇంగ్లండ్ టీమ్ 266 సెకండ్‌ప్లేస్‌లో ఉంది. ఆ తర్వాత పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోర్యాంక్‌తో ఉంది. వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ జట్టు 114 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే ఆస్ట్రేలియా 112 పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ ఇంగ్లండ్‌జట్లు రెండూ కూడా 111 పాయింట్లతోమూడు నాలుగోప్లేస్‌లో ఉన్నాయి. ఇక పాకిస్థాన్ 106 పాయింట్లతో ఐదులో ఉంది. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్‌యాదవ్‌న ౦బర్‌వన్ బ్యాటర్‌గాఉన్నాడు. ఫాస్ట్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ బౌలర్. ఇక టెస్టు ర్యాంకింగ్స్‌లో జడేజా నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. భారత్ ఆస్ట్రేలియాలమధ్య నాలుగు టెస్టుల సిరీస్ జరుగుతుండగా తొలిటెస్టు నాగ్‌పూర్‌వేదికగా శనివారంముగిసింది. రెండో టెస్ట్‌మ్యాచ్‌శుక్రవారం ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం వేదికగాప్రారంభం అవుతుంది. ఈ టెస్టుసిరీస్ ముగిసిన తర్వాత మార్చి 17నుంచి భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌కూడా జరుగుతుంది.

## ఉమన్‌ప్రీమియర్‌లీగ్ షెడ్యూలు ఇదిగో!

**ముంబయి:** మహిళలప్రీమియర్‌లీగ్ క్రికెటర్ల వేలాన్ని విజయంతంగా నిర్వహించిన బిసిసిఐ లీగ్ షెడ్యూలును విడుదలచేసింది. ముంబయి వేదికగా మార్చి 4నుంచి 26వరకూ ఈ లీగ్‌జరుగుతుంది. ఐదు జట్లు బరిలోనిలిచిన తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 20 లీగ్‌మ్యాచ్‌లు, రెండు నాకౌట్ మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిని ఎలిమినేటర్, ఫైనల్‌మ్యాచ్‌లుగా ప్రకటించారు. ముంబయిలోని డివై పాటిల్, సిసిఐ బ్రబౌర్న్ స్టేడియాల్లో చెరి 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 4న శనివారం గుజరాత్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ మధ్య డీవై పాటిల్‌స్టేడియంలోజరిగే తొలిమ్యాచ్‌తో డబ్ల్యుపిఎల్‌కు తెరలేవనుంది. తర్వాతరోజు ఆదివారం తొలి డబుల్ హెడర్ మ్యార్ అంటే ఒకేరోజు రెండు మ్యాచ్‌లు ఆర్సీబీ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్, యూపివారియర్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్ మధ్య జరుగుతాయి. ఈసీజన్‌లో మొత్తం నాలుగు డబుల్ హెడర్స్ ఉన్నాయి. అందులో తొలిమ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు మొదలవుతుంది. రాత్రి మ్యాచ్‌లు 7.30నుంచి జరుగుతాయి. లీగ్‌దశలో చివరిపోరు మార్చి 21న బ్రబౌర్న్స్‌లో యూపి ఢిల్లీమధ్య జరుగుతుంది. లీగ్‌స్టేజ్‌లో ఒక్కోజట్టు మిగతా నాలుగుజట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్‌దశలో అగ్రస్థానం సాధించిన జట్టు నేరుగా ఫైనల్‌చేరుతుంది. రెండుమూడు స్థానాల్లో నిలిచిన జట్లు మార్చి 24న డివై పాటిల్‌స్టేడియంలో ఎలిమినేటర్‌లోపోటీపడతాయి. ఇందులోగెలిచినజట్టుతో లీగ్‌దశ టాపర్‌ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకుంటుంది. ఫైనల్‌మ్యాచ్‌ను మార్చి 26న బ్రబౌర్న్ స్టేడియంలో షెడ్యూలుచేసారు.

## వన్డేప్రపంచకప్ జట్టులో శిఖర్‌దావన్ డౌటే!

**ముంబయి:** భారత సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ గత రెండునెలలుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉంటున్నాడు. భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 టోర్నీ జరుగతోంది. పరిస్థితులను చూస్తే గబ్బర్ ఈమెగా టోర్నీలో ఆడటం సందేహంగానే ఉంది. ఆతని స్థానంలో యంగ్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లిస్తోంది. ఆసీస్‌తో మార్చిలో మూడు వన్డేలసిరీస్‌జరుగుతోంది. ఈ సిరీస్‌కు గిల్ రావడం ఖరారే. ఏడు ఇన్నింగ్స్‌లో ఏకంగా నాలుగు సెంచరీలు బాదేయగా ఇందులో ఒకటి డబుల్‌సెంచరీకూడా ఉంది. తాను ఎంపిక కాకపోవడం అనే అంశంపై శిఖర్‌ధావన్ మాట్లాడుతూ జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. సమయం అనుభవం చాలా విషయాలను మనం ఎలా హ్యాండిల్‌చేయాలో నేర్పుతుంది. అత్యుత్తమంగా ఆడాను. కానీ వేరొకరు నాకంటే మెరుగ్గా ఆడారు. అందుకేనేను ఇక్కడ ఉన్నాను. ఆతడు అక్కడున్నాడు. అయితే ఎప్పటికైనా మళ్లీ జట్టులో చోటు దక్కించుకుంటానని గబ్బర్ ధీమా వ్యక్తంచేసాడు. టి20 జట్టులోస్థానం కోసం గబ్బర్ 2021నుంచి ఎదురుచూస్తున్నాడు. వన్డే టీమ్‌లోమాత్రం గత ఏడాది చివరివరకూ శిఖర్‌ధావన్‌కు ఛాన్స్ వచ్చింది. కానీ గిల్‌రాకతో ఆతడిని సెలక్టర్లు పక్కనపెడుతున్నారు.



## ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కు మెంటార్‌గా సానియామీర్జా

**బెంగళూరు:** వుమన్ ప్రీమియర్‌లీగ్ రాయల్‌ఛాలెంజర్స్ టీమ్‌లోకి భారత టెన్నిస్‌స్టార్‌సానియా మీర్జా ఎంపికయ్యారు. ప్రీమియర్‌లీగ్‌లో బరిలోకి దిగుతున్న ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కి సానియా మెంటార్‌గా వ్యవహరిస్తారని ఫ్రాంచైజీ వెల్లడించింది. ఆర్సీబీ ఇప్పటికే స్మృతి మంధాన తోపాటు చాలామంది స్టార్‌క్రికెటర్లను భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసింది. రెండుదశాబ్దాల కెరీర్‌లో టెన్నిస్‌లో ఆరుగ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలిచిన సానియా మీర్జా 43 డబ్ల్యుటిఎ టైటిల్స్‌ని కూడా సాధించింది. ఒత్తిడిని ఎలా అధిగమించాలోసానియా కు బాగా తెలుసని చెప్పిన ఆర్సీబీ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ ప్లేయర్లకి మెంటార్‌గా తన అనుభవ పాఠాల్ని చెపుతోంది. సుదీర్ఘ కెరీర్‌లో సానియా మీర్జాని పద్మభూషన్




అర్జున అవార్డుతోపాటు మేజర్‌ధ్యాన్‌చంద్‌ఖేల్‌రత్న అవార్డుకూడా వరించింది. మెంటార్‌గా తన నియామకంపై సానియా స్పందిస్తూ ఆర్సీబీ చాలా పాపులర్ టీమ్. కొన్నేళ్లనుంచి ఐపిఎల్‌లో ఆర్సీబీ టీమ్‌ను ఫాలో అవుతున్నాయ. వుమన్ ప్రీమియర్‌లీగ్‌తో ఉమెన్‌టీమ్‌ని ఆర్సీబీ బిల్డ్‌చేయడం చాలా అనందంగా ఉంది. ఈ లీగ్‌తో దేశంలో అమ్మాయిల క్రికెట్ మరో స్థాయికి చేరుతుంది. దేశంలోని అమ్మాయిల ఫస్ట్‌ఛాయిస్ స్పోర్ట్స్ క్రికెట్ అవుతుందని ఆమె వెల్లడించింది.



## అయ్యర్ వస్తే భరత్‌కు కష్టం!

### ఆసీస్‌తో రెండో టి20పై జట్టుకూర్పులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో బోణీచేసిన టీమిండియా రెండో టెస్టను శుక్రవారం న్యూఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆసీస్‌జట్టుతో తలపడుతోంది. తొలిటెస్టులో ఆసీస్‌ను ఇన్నింగ్స్ 132పరుగుల తేడాతో ఓడించిన టీమిండియా మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తోంది. భారత్‌చేతిలో పరాజయం చవిచూసిన ఆసీస్ పాఠాలు నేర్చుకుంటూ రెండో టెస్ట్‌కు సిద్ధం అవుతోంది. వెన్నుగాయంతో తొలిటెస్టుకు దూరం అయిన టీమిండియా స్టార్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పూర్తిగా రికవరీ అయ్యాడు. రెండోటెస్ట్‌కు ఆతడు అందుబాటులో కివస్తాడని బిసిసిఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్‌రాకతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కొత్త తలనొప్పి ప్రారంభం అవుతోంది. టీమ్‌కాంబినేషన్‌పరంగా మూడు సమస్యలు రోహిత్‌ద్రవిడ్‌ముందున్నాయి. శుభ్‌మన్‌గిల్, కెఎల్‌రాహుల్,. సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్‌లలో ఎవరిని ఆడించాలనేది తేల్చుకోలేకపోతోంది. వికెట్‌కీపర్‌గా భరత్‌నుకొనసాగించాలా వద్దా? నేది రోహిత్‌సేనకు సవాల్‌గా మారుతోంది. నాలుగో స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌ను ఆడించాలా లేకబెం చ్‌కే పరిమితంచేయాలా అన్నదానిపైనా తుదినిర్ణయం తేలాలి. వాస్తవానికి విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించాలని మేనేజ్‌మెంట్ ఆసక్తితో ఉంది. శ్రేయస్ జట్టుతోకలవడం తన హోంగ్రౌండ్ ఢిల్లీలో మ్యాచ్‌జరుగుతుండటంతో జట్టులోకి రావచ్చన్న అంచనాలున్నాయి. ఓపెనర్‌గా రోహిత్, రాహుల్‌లు బరిలోకి దిగుతారు. రాహుల్‌కు ఇదే చివరి ఛాన్స్ విఫలం అయితే మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోనే సత్తా చాటిచెప్పాలి. వందవ టెస్టు ఆడుతున్న పుజారాకు ఢోకాలేదు. కోహ్లీసైతం నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు.

ఐదోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌కు మరో ఛాన్స్‌రావచ్చు. అయ్యర్‌ను ఆడిస్తే సూర్యపై వేటు ఉంటుందని చెపుతున్నారు. తొలిటెస్ట్ ఆడని గిల్‌కు అవకాశం ఇవ్వాలనుకుంటే కెఎస్‌భరత్‌తోపాటు సూర్యపై వేటుపడనుంది. గిల్ ఓపెనర్‌గా వస్తే మిడిలార్డర్‌లో రాహుల్ ఉంటాడు. ఆతడే కీపింగ్‌కూడాచేస్తాడు. దాదాపు తొలిటెస్టు కాంబినేషన్‌ను కొనసాగించేందుకే టీమిండియా మేనేజ్‌మెంట్ మొగ్గుచూపిస్తోంది. ఇక కుల్దీప్‌యాదవ్‌కు మరోసారి నిరాశ తప్పదనిపిస్తోంది. పేసర్లుగా సిరాజ్, మహ్మద్‌షమీలకు ఛాన్స్ తప్పదు. దాంతో శార్దూల్‌ఠాకూర్ బెంచ్‌కేపరిమితం కావచ్చు అన్నది క్రికెట్ ఫాన్స్ అంచనా.

## ఇఎంఐ చెల్లింపు లేటయినా పెనాల్టీ కట్టక్కర్లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రిజర్వ్ బ్యాంకు వరుసగా 6 సార్లుగా వడ్డీరేట్లను పెంచుతూనే ఉంది. దీంతో బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీని పెంచుతున్నాయి. దీంతో చాలా మందికి లోన్ ఇఎంఐ చెల్లింపులు గతంలో కంటే భారంగా మారటంతో సమయానికి వాటిని చెల్లించడంలో మిస్ అవుతున్నారు. సమయానికి రుణ చెల్లింపులు చేయని వారిపై బ్యాంకులు 1-2 శాతం లోటు చెల్లింపు రుసుము వేస్తుంటాయి. అయితే దీని నుంచి త్వరలోనే రుణాలు తీసుకున్న వారికి పెద్ద ఊరట లభించనుంది. ఇలాంటి జరిమానాల గురించి బ్యాంకులు విడివిడిగా వివరాలు ఇవ్వాలని ఆర్‌బిఐ తెలిపింది. వాయిదా చెల్లింపులో జాప్యం కోసం విధించే జరిమానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. అందుకే రిజర్వ్‌బ్యాంకు సమాచారం సేకరిస్తోంది. ఫిబ్రవరి ఎంపిసి మీటింగ్ తర్వాత దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాన్ని విడుదల చేస్తామని ఆర్‌బిఐ తెలిపింది. ఈ విషయంలో అన్ని వాటాదారుల నుంచి అభిప్రాయాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఆలస్యంగా రుణాలను చెల్లించడం వల్ల బ్యాంకులు వసూలుచేస్తున్న జరిమానాను తొలగించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. పైగా జరిమానాను బ్యాంకులు లోన్ మొత్తానికి కలుపుతుంటాయి. అందువల్ల ఎంత పెనాల్టీ పడిందో తెలుసుకోవడం కష్టతరంగా మారుతోంది.



రుణ పరిమాణం, రకాన్ని బట్టి పెనాల్టీ మొత్తం ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు మీరు నెలకు చెల్లించాల్సిన వాయిదా రూ.25వేలు ఉంటే, దీనిపై నెలకు రెండు శాతం వడ్డీ బ్యాంకు పెనాల్టీగా వసూలు చేస్తున్నట్లయితే అది రూ.500 అవుతుంది. అయితే ఇకపై బ్యాంకులు ప్రత్యేకంగా పెనాల్టీని నిర్ణయించాల్సి ఉంటుంది. లోన్ తీసుకునే వ్యక్తులు చెల్లింపుల్లో ఆలస్యం చేయడం వల్లవారి సిబిల్ స్కోర్ ప్రభావితం అవుతుంది. అనేక మార్లు లోన్ చెల్లింపులు ఆలస్యం చేయడం వల్ల క్రెడిట్ హిస్టరీదెబ్బతింటుంది. సాధారణంగా బ్యాంకు లోన్ తీసుకున్న వారికి 60 రోజుల నోటీసును పంపుతుంది. ఈ వ్యవధిలో చెల్లింపు చేయలేకపోతే దానిని బ్యాంకులు ఎన్‌పిఎగా వర్గీకరిస్తాయి. ఆ తర్వాతరుణాలు చెల్లించని వారి వద్దకు రికవరీ ఏజెంట్లను పంపుతుంటాయి. పరిస్థితి ఇంతవరకు చేరకుండా చూసుకోవాలని నిపుణులు అంటున్నారు.

## వాణిజ్యం

## ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రుణాలు మరింత ప్రియం కానున్నాయి. గత వారం ఆర్‌బిఐ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎస్‌బిఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. సవరించిన రేట్లు తక్షణమే అమలవుతాయని బ్యాంకు స్పష్టం చేసింది. బ్యాంకు అధికారిక వివరాల ప్రకారం, వినియోగదారులు తీసుకునే వివిధ రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్‌ఆర్ రేటు 8.40శాతం నుంచి 8.50శాతానికి పెరిగింది. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెరిగి 7.95శాతానికి నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ 8.10 శాతానికి, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 8.10శాతానికి, ఆరు నెలల కాలపరిమితిపై 8.40శాతానికి, రెండేళ్లపై 8.60 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి ఉన్న ఎంసిఎల్‌ఆర్‌ను 8.70 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎంసిఎల్‌ఆర్ రేటు అనేది బ్యాంకు వినియోగదారులకు ఇచ్చే రుణాల కనీస రేటు. దీని పెంపు కారణంగా వినియోగదారులు తీసుకునే గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్ల ప్రభావితం అవుతాయి.

## ఫోర్డ్ ఉద్యోగులకు ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** అమెరికాకు చెందిన ఆటో దిగ్గజం ఫోర్డ్ భారీగా ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో స్తబ్ధత, మాంద్యం భయాలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల వంటి కారణాల వల్ల డిమాండ్ తగ్గటం వంటి అనేక కారణాలు వ్యాపారాలకు ఇబ్బందులు కలిగిస్తున్న సంగతి విదితమే. తాజాగా ఫోర్డ్ భారీ సంఖ్యలోనే ఉద్యోగులను తగ్గించనుంది. ఈ క్రమంలో కంపెనీకి చెందిన 3,800 మంది ఉపాధి కోల్పోనున్నాయి. ప్రధానంగా యూకే, జర్మనీ, యూరప్‌లోని ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దీని వల్ల ప్రభావితం కానున్నారని



తెలుస్తోంది. రానున్న మూడేళ్ల కాలంలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు కంపెనీ తెలిపింది. ఫోర్డ్ మోటార్స్ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవటానికి ఒక ప్రధాన కారణం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపార రంగంలో ప్రత్యర్థి కంపెనీల నుంచి పెద్ద పోటీని ఎదుర్కొంటున్నందున తొలగింపులు తప్పడం లేదని తెలుస్తోంది. 2025 నాటికి యూరోపియన్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని రీస్ట్రక్చర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం జరిగిందని తెలుస్తోంది. జర్మనీలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఫంక్షన్‌లలో కంపెనీ 2,300 మందిని తొలగించనున్నట్లు ఫోర్డ్ పేర్కొంది. అలాగే యూకేలో దాదాపు 1,300 మంది ఉద్యోగులను, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో మరో 200 మంది ఉద్యోగులను రానున్న మూడేళ్ల కాలంలో తొలగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. యూరప్‌లోని ఫోర్డ్ మోడల్ ఇ జనరల్ మేనేజర్, మార్టిన్ శాండర్ దీనిపై స్పందిస్తూ, ఇది కష్టమైన నిర్ణయమని, రానున్న నెలల్లో దీనిని ఎదుర్కొనేందుకు ఉద్యోగులకు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

## రెండోరోజూ లాభాలతోనే సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 15:** స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. బుధవారం ఉదయం నష్టాల్లో ప్రారంభం అయిన మార్కెట్లు చివరి గంటలో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాయి. చివరిలో ఐటి, స్థిరాస్థి వాహనరంగ షేర్ల నుంచి వచ్చిన మద్దతు మార్కెట్లను గట్టెక్కించింది. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగిసినప్పటికీ మన సూచీలు మాత్రం సానుకూలంగా స్థిరపడ్డాయి. ఇంట్రాడేలో 61,352.55 నుంచి 60,750.32 పాయింట్ల మధ్య సెన్సెక్స్ కదలాడింది. చివరకు 242.83 పాయింట్ల లాభంతో 61,275.09 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,986.60 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి చివరకు 86 పాయింట్ల లాభంతో 18,015.85 వద్ద ముగిసింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.78 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీల్లో 10 షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఎంఅండ్‌ఎం, టాటా స్టీల్, కొటాక్ మహీంద్రాబ్యాంక్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌యుఎల్, ఐటిసి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్‌ఇండ్‌బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎన్టీపిసి పవర్‌గ్రిడ్; యాక్సిస్ షేర్లు నష్టపోయాయి. అదానీ గ్రూప్ షేర్లు మిశ్రమంగా ముగిసాయి. ఎన్‌డిటివి, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎసిసి, అదానీ విల్మర్, అదానీ పోర్ట్స్ వంటి సంస్థలు లాభాల్లో ముగిసాయి. డిసెంబరు త్రైమాసికంలో మంచి ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఫినోలెక్స్ కేబుల్స్ షేర్లు ఇంట్రాడేలో 700 వద్ద 52 వారాల గరిష్టంలో ముగిసింది. చివరకు 12.45శాతం లాభంతో 672.20 వద్ద స్థిరపడింది. మూడో త్రైమాసికంలో ఫలితాలు అంచనాలను మించిన నేపథ్యంలో ఐషర్ మోటార్స్ షేర్లు బుధవారం 4.42 శాతం పెరిగి 3,316 రూపాయల వద్ద ముగిసింది.

## ట్విట్టర్ సిఇఒ కుర్చీలో పెంపుడు కుక్క

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి వార్తల్లో నిలిచారు. తన పెంపుడు కుక్క ఫ్లోకిని ట్విట్టర్ సిఇఒ కుర్చీలో కూర్చొబెట్టారు. దీనికి సిఇఒ అని రాసి ఉన్న షర్టుని తొడిగారు. ట్విట్టర్ కొత్త సిఇఒ ఇతనే అంటూ ఆ ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతేకాకుండా ఇదివరకు సిఇఒగా పనిచేసిన భారతీయుడు పరాగ్ అగర్వాల్ కంటే తన కుక్క ఫ్లోకినే మెరుగ్గా పనిచేస్తుందన్నారు. తద్వారా పరాగ్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. న్యాయ పోరాటం తర్వాత ట్విట్టర్‌ను హస్తగతం చేసుకునే మస్క్



అందులో పనిచేస్తున్న కీలక వ్యక్తులపై చర్యలు తీసుకున్నారు. ఈ డీల్ పూర్తయిన వెంటనే అగర్వాల్ ట్విట్టర్ లీగల్ హెడ్ విజయ గద్దె, సిఎఫ్ఒ సెగల్‌ను తొలగించారు. వారిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ తన చేతిలోకి రాగానే అనేక మార్పులు చేశారు.

## 11 కోట్లకు పెరిగిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఆరు నెలల గరిష్టానికి చేరాయి. ఈక్విటీ మార్కెట్లలో ఆకర్షణీయమైన రాబడి, కొత్త డీమ్యాట్ ఖాతా తెరిచేందుకు సులభ ప్రక్రియ, పెరగిన పొదుపు వంటి కారణాలతో ఈ యేడాది జనవరిలో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 11 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది ప్రాతిపదికన 31 శాతం వృద్ధి అని మోతీలాల్ ఓస్వాల్ నివేదిక తెలిపింది. గత నాలుగు నెలల కంటే జనవరిలో అత్యధిక డీమ్యాట్ ఖాతాలు జోడించబడ్డాయి. అయినప్పటికీ 2021-22లో నమోదైన సగటు పెరుగుదల 29 లక్షల కంటే ఇది తక్కువగానే ఉంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకారం, గతేడాది సెప్టెంబర్‌లో 20 లక్షలు, అక్టోబరు, నవంబర్‌లలో 18 లక్షల చొప్పున, డిసెంబర్‌లో 21 లక్షల కొత్తడీమ్యాట్



ఖాతాలు పెరిగాయి. గణాంకాల ప్రకారం 2022, జనవరి నాటికి మొత్తం 8.4 కోట్ల డీమ్యాట్ అకౌంట్లు ఉన్నాయి. ఆర్థిక విషయాల గురించి పెరిగిన అవగాహన, యువతలో ట్రేడింగ్ పట్ల పెరుగుతున్న ఆసక్తి కూడా డీమ్యాట్ ఖాతాలు పెరిగేందుకు కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతా నికి జెరోధా, ఏంజెల్ వన్, గ్రో, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ మొదటి ఐదు స్టాక్ మార్కెట్ బ్రోకర్ సంస్థలుగా ఉన్నాయి.

## న్యూఏజ్ స్టాక్స్‌పై ఫండ్స్‌లో ఆసక్తి

**ముంబై, ఫిబ్రవరి 15:** జొమాటో, పేటిఎం, నైకా నూతన తరం కంపెనీలు. ఇవన్నీ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ల అండతో వ్యాపారం నిర్వహించే సంస్థలు, తక్కువ ఖర్చుతో వ్యాపారాన్ని గణనీయంగా విస్తరించుకునే సామర్థ్యం కలిగినవి. మొబైల్ సాయంతో ఈ కంపెనీల సేవలను సులభంగా పొందవచ్చు. అందుకే జొమాటో, నైకా ఐపిఒలకు ఊహించనంత స్పందన వచ్చింది. ఆ తర్వాత అంతే వేగంగా ఇన్వెస్టర్లలో ఉత్సాహం ఆవిరైపోయింది. అమెరికా టెక్నాలజీ స్టాక్స్ భారీ పతనంతో మన దేశంలోనూ ఈ కంపెనీల షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు తెగ అమ్మేశారు. దీంతో గరిష్టస్థాయి నుంచి ఇవి 50-70శాతం మధ్య నష్టపోయాయి. ప్రస్తుతం రెండో ఎపిసోడ్ మొదలైందని చెప్పుకోవాలి. మొదట ఈ కంపెనీల పట్ల అసాధారణ ఆసక్తి ఉంటే, ఆ తర్వాత మార్కెట్లో దిద్దుబాటుతో అది ఆవిరైపోయింది. ఫలితంగా




సరైన వాల్యూషన్లకు ఈ కంపెనీల విలువలు దిగివచ్చాయి. దీంతో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు భవిష్యత్తు దృష్ట్యా ఈ కంపెనీలను ఆకర్షణీయంగా భావిస్తూ వాటాలు పెంచుకుంటున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. జనవరిలో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు నైకాలో 2.96 కోట్ల షేర్లు కొనుగోలు చేశాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా, మిరాయ్ కొనుగోలు చేసిన వాటిల్లో ఉన్నాయి. జొమాటోలో మ్యూచువల్ ఫండ్స్ 3.47 కోట్ల షేర్లను కొనుగోలు చేశాయి. పేటిఎం షేర్లను ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, మిరాయ్ అస్సెట్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, యుటిఐ, నిప్పన్ ఇండియా కొనుగోలు చేశాయి. దీర్ఘకాలంలో ఈ కంపెనీలు భారీగా వృద్ధి చెందగలవు. కనుక స్వల్పకాలంలో సవాళ్లు ఉన్నప్పటికీ ఇటీవల వీటి కొనుగోళ్ల పట్ల ఆసక్తి ఏర్పడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయ్ కుమార్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.